Regd. No. HSE/929/2014-2016
Published on 02-09-2014

Sthanika Palana

RNI No. APTEL/27888/2009
No. AP/HSE-03/WPP/2013-2014






తాజా సమాచారం కోసం www.apard.gov.in
మరియు YouTube facebook /amrapard
టోల్ ఫ్రీ నెం.: 1800 425 7070








సెప్టెంబర్, 2014


# స్థానిక పాలన

## గ్రామీణ వికాస మాసపత్రిక


సంపుటి: 6 సంచిక: 8 పేజీలు: 68 వెల: రూ. 20/-


అన్ని దానాలలో విద్యా దానం గొప్పది, తరగనిది
పంచుకుంటే పెరిగేది బుద్ధి, జ్ఞానమే !

## ఉపాధ్యాయ దినోత్సవం



68వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎ.ఎం.ఆర్. అపార్డు నందు కమీషనర్ రేమండ్ పీటర్, ఐ.ఏ.ఎస్., సందేశం.



ఎ.ఎం.ఆర్ అపార్డు కమీషనర్ & ప్రిన్సిపల్ సెక్రటరీ జె. రేమండ్ పీటర్, ఐ.ఏ.ఎస్., స్వాతంత్ర్య దినోత్సవం నాడు జెండా వందనం చేస్తున్న దృశ్యం



ఎ.ఎం.ఆర్ - అపార్డు సి.డి.ఎస్ నందు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా వందనం చేస్తున్న
అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య, ఇతరులు





తెలంగాణా పంచాయితీరాజ్ చట్టం-2014 పై జెడ్.పి. ఛైర్మన్లు, సి.ఇ.ఓ., ఎంపిటిసి, ఎంపిపి,
సర్పంచుల అభిప్రాయాలు సేకరిస్తున్న అపార్డు కమీషనర్ జె. రేమండ్ పీటర్, ఐ.ఏ.ఎస్. మరియు ఇతర అధికారులు



ఎంపిపి అధ్యక్షులు నుండి పంచాయితీ రాజ్ చట్టం మీద అభిప్రాయాలు వింటున్న
ప్రిన్సిపల్ సెక్రటరీ జె. రేమండ్ పీటర్, ఐ.ఏ.ఎస్. మరియు ఇతర అధికారులు



ఎ.ఎం.ఆర్ - అపార్డు డైరెక్టరు జి.డి. ప్రియదర్శినికి వీడ్కోలు సభలో మెమోంటును
అందచేస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ జె. రేమండ్ పీటర్, ఐ.ఏ.ఎస్. మరియు ఇతర అధికారులు

ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 8

సెప్టెంబర్, 2014

ఎడిటర్
**జె. రేమండ్ పీటర్** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**కె. యాదయ్య**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ..... 4
ఎ.ఎం.ఆర్ - అపార్డు నందు 68వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ..... 5
గోల్కొండ ఖిల్లాలో తెలంగాణ రాష్ట్ర పంద్రాగస్టు ఉత్సవాలు ..... 6
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్వాతంత్ర్య వేడుకలు కర్నూలులో జరిగాయి ..... 7
దళితులకు స్వాతంత్ర్య దినోత్సవంనాడు భూపంపిణీ ..... 8
మన సంస్కృతికి చిహ్నం మా గోల్కొండ కోట ..... 9
ఎ.ఎం.ఆర్ అపార్డు డైరెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు ..... 10
గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కార్యదర్శుల విధులు మరియు అధికారాలు ..... 11
షెడ్యూల్డు కులం, జాతుల పరిరక్షణ చర్యలు ..... 15
ఆంధ్రరాష్ట్రంలో 'మిషన్ మోడ్' అమలు ..... 18
21వ శతాబ్దంలో సాంఘిక సమస్యలు ..... 19
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ..... 21
సామాజిక తనిఖీ - మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం - జాతీయ వర్క్ షాప్ ప్రారంభం ..... 24
ఎ.ఎం.ఆర్ - అపార్డ్ నందు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం పై ఒక రోజు వర్క్‌షాప్ ..... 24
గ్రామ నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ విధులు మరియు బాధ్యతలు ..... 25
2013-14 సంవత్సరం వ్యవసాయరంగంలో కీలకాంశాలు ..... 26
పాల్కురికి సోమనాధుడు ..... 26
గ్రామీణ ప్రాంతాలలో ఒక్కో ఎన్యుమరేటర్ 25 కుటుంబాల వివరాలను సేకరించారు ..... 27
పల్లె ప్రగతికి పాడి పరిశ్రమ ..... 28
మన గ్రామం - మన పాఠశాల ..... 29
ఎ.ఎం.ఆర్. - అపార్డులో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ..... 31
జిల్లా రిసోర్స్ టీమ్ డిఆర్‌టిఎస్ వర్క్‌షాప్ ..... 31
జీవనోపాధులను పొందటానికి స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు ..... 32
సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి వార్డు సభ్యులు కృషి చేయాలి ..... 33
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ..... 34
జై 'నిర్మల భారత్ అభియాన్' ..... 36
వర్షపు నీరును ఆదా చేయండి - నీటి కొరతను తీర్చండి ..... 37
జీవవైవిధ్య సైన్స్ ఎక్స్‌ప్రెస్ రైలు మూడో విడత ప్రదర్శన ..... 38
త్రిపుర పంచాయతీ ఎన్నికల్లో వామపక్షాల విజయం ..... 38
మన జిల్లా - మన ప్రణాళిక ..... 39
భారత్ నిర్మాణ్ వాలంటీర్లతో గ్రామాల రూపు రేఖలు మారాలి ..... 40
త్రాగునీటి సరఫరా - పారిశుద్ధ్య నిర్వహణ ..... 42
మహిళలు - చట్టాలు ..... 47
శ్రీవరి సేద్యంతో సత్ఫలితాలు ..... 53
పంచాయతీ ఆస్తుల పరిరక్షణ ..... 54
మానవ వనరుల పురోగతికి మార్గదర్శకాలు ..... 57
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విజయవాడ తాత్కాలిక రాజధాని ..... 59
ఆర్థిక, సామాజిక ప్రగతిలో మీడియా పాత్ర ..... 60
తెలంగాణ ప్రభుత్వం చొరవతో తీసుకొన్న నూతన విధానాలు ..... 62
గ్రామీణాభివృద్ధి పథకాలు - అమలు యంత్రాంగం ..... 63
అపార్డులో పీసా (షెడ్యూల్డు ప్రాంతములకు పంచాయతీల విస్తరణ) చట్టంపై ఒకరోజు వర్క్‌షాప్ ..... 66

# బోధన వృత్తి ఉత్తమోత్తమైనది

నేటి సమాజంలో బోధనా వృత్తి ఉత్తమోత్తమైనది. మన వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు అన్ని ఈ విషయంను సమర్థిస్తున్నాయి. ధానం చేసిన తరగనిధి, దొంగలు దొంగలించలేనిది, అన్యాక్రాంతం కానిది ఒక్కటే తెలివి, జ్ఞానం, ఆ విజ్ఞానగని ఉపాధ్యాయుడు, మనకు ఉపాధ్యాయుడు అనగానే సింబాలిక్‌గా గుర్తుకు వచ్చేది, భారతరత్న డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ మన స్వాతంత్ర్యోద్యమం పెంచి, పోషించిన వ్యక్తి. ఈయన బోధనా వృత్తికి అవరోధాలు లేవని చాటి చెప్పిన  మహానీయుడు. ఆయన్ని చూడగానే మూర్తిమత్వం విజ్ఞాన ఘనిగా తలపిస్తుంది. అలాంటి వ్యక్తికి జన్మనిచ్చిన తల్లిదండ్రులు ధన్యులు. అందుకు తగిన విధంగా వ్యక్తిత్వాన్నిమలుచుకొన్న చరిత్రకారుడు మన రాధాకృష్ణన్. అతడు తెలుగువాడే అగుట మనజాతికి ఎంతో గర్వకారణం. తెలుగు జాతిలో ఎన్నో విభేదాలు తలెత్తిన మనందరం ఒక్కటే. మన భాష ఒక్కటే. యాస వేరైన తీరు ఒక్కటే. అలాంటి తెలుగు జాతి పంతుళ్ళు నన్నయ్య, తిక్కన్న, వీరభద్రుడు పోతన, పాల్కురికి సోమనాథుడు, గోనగన్నారెడ్డి నరసింహారెడ్డి లాంటి ఎందరో మహానుభావులు తెలుగు తల్లి ముద్దు బిడ్డలే.

తెలుగు జాతి గర్వించదగిన ఉపాధ్యాయులనెందరినో మన తెలుగు గడ్డ పెట్టి, పోషించి, పెంచింది. అలాంటి తెలుగు ఉపాధ్యాయులు కోకల్లలు. ఆధునిక సాహిత్య కవులు శ్రీశ్రీ, సి. నారాయణరెడ్డి, కట్టమంచి రామలింగారెడ్డిలు. మా తెలుగు తల్లికి మంగళ హారతులు రచయిత ఎస్. సుందరాచారి, ఉపాధ్యాయులుగా పేరు పొంది తెలుగు భాష, సాహిత్యం అభివృద్ధికి కృషి చేసిన ఎందరో మహాభావులు. అందరికి వందనాలు. బోధకులుగా బతుకు ప్రారంభించి పలు రంగాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఎందరో ఉన్నారు.

ఆధునిక కాలంలో ఎంతో మంది ఉపాధ్యాయులు బహుముఖ పరిజ్ఞానంతో విద్యార్థులను తీర్చిదిద్దడం, వారికి కావలసిన విజ్ఞానం, సాహిత్యం అందించేందుకు కృషి చేస్తూ ఎందరో విద్యార్థులను తీర్చుదిద్దుతున్నారు. అలాంటి ఉపాధ్యాయులలో లివింగ్ లెజెండరీలు ఎం.ఎస్. స్వామినాథన్, డాక్టర్ అబ్దుల్‌కలామ్, యు.ఆర్. రావు, సి.ఎన్. రావు లను పేర్కొనవచ్చును. దేశంలోనున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి కృషి చేసిన ప్రొఫెసర్ యశపాల్, ప్రొఫెసర్ మాథుర్, ప్రొఫెసర్ రామిరెడ్డి, ప్రొఫెసర్ అరోరాలు తమ తమ ఫీల్డులలో ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్ది మనకు అందించారు. అలాంటి శిష్యులు తమ సాంకేతికాభివృద్ధిలో పేరు గడించినవారు ఎందరో ఉన్నారు. ప్రొ. శ్యామ్ పిట్రోడా జాతీయ నాలెడ్జ్ కమీషన్ ఛైర్మన్ గాను, కమ్యూనికేషన్ రంగంలో 'చిప్' కల్చర్‌ను ప్రవేశపెట్టి భారతదేశంను ప్రపంచదేశాలకే అనుసందానం పెట్టారు. ఈ నేపథ్యంలో గురు-శిష్య సంబంధాలను ప్రపంచానికి సాటి చెప్పిన ఘనత భారతదేశానిదేనని చెప్పుటకు ఎంతో గర్వపడుతున్నాం.

నేటి ప్రఖ్యాత ఉపాధ్యాయులు వారి ప్రత్యేకతలను చాటుకొనేందుకు అవకాశాలను కలిగిస్తున్న విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం, శాస్త్ర సాంకేతిక సంస్థ (సి.ఎస్.ఐ.ఆర్.) విశ్వవిద్యాలయాలు మన జ్ఞాన సమాజంను పెంచేందుకు గురు-శిష్య పరంపరను పెంపొందించుతూ ఆయా విషయాంశాలలో నిష్ణాతులను తీర్చిదిద్దుతున్నారు. నేటి సమాచార, శాస్త్ర - సాంకేతిక రంగ పెరుగదలలో భారతదేశం ఎదిగేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు పాత్ర ఎంతో ప్రశంశనీయమైనవారు. మనదేశపు మౌలిక సంపదను మానవీయ సంపదగా మార్చుకొని సంపదతో పాటు పేరు ప్రఖ్యాతులు పొందడం ఎంతో ఘనమైనది. ఇదే స్థితి మనదేశం బోధన రంగంలో ముందంజ వేయాలని ఆశిస్తూ...

( జె. రేమండ్ పీటర్ )

# ఎ.ఎం.ఆర్ - అపార్డు నందు 68వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ప్రజా ప్రతినిధుల సామర్థ్య పెంపుకు శిక్షణ సామర్థ్యం పెంచాలి



**తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి అందరు తమవంతు బాధ్యతలను నెరవేర్చుతూ, అభివృద్ధి పథంలో ముందుకు సాగుటకు కృషి చేయాలని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రేమండ్‌పీటర్ ఐఎఎస్ అన్నారు. ఆయన 15.8.2014 రోజు ఎ.ఎం.ఆర్ అపార్డు నందు 68వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని ప్రసంగించారు.**

గ్రామీణాభివృద్ధికి పంచాయతీలు తమ ప్రణాళికలను సిద్ధం చేసుకొని ముందుకు సాగేందుకు "మన గ్రామం- మన ప్రణాళికలు" అనే భావనను ప్రజల్లోకి ముఖ్యంగా గ్రామీణప్రాంత ప్రజలకు అందించెందుకు ఎ.ఎం.ఆర్- అపార్డు ఎంతగానో కృషి చేసిందని అన్నారు. గ్రామ ప్రజలు తమ గ్రామాభివృద్ధికి కావలసిన ప్రణాళికలను సిద్ధం చేసుకొనేందుకు గ్రామ సభలలో ఉత్సాహంతో ముందుకొచ్చారని రేమాండ్‌పీటర్ అన్నారు ఈ కార్యక్రమంలో అపార్డు సిబ్బందితో పాటు టాటా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు సిబ్బంది కూడ పాల్గొని పాటలు, సంగీతంను వినిపించారు. అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య ఆధ్వర్వంలో కార్యక్రమాలన్ని జరిగాయి. అనంతరం సెంటర్ ఫర్ డవలప్‌మెంటు స్టడీస్ (సిడిఎస్) హిల్‌టాప్‌లో కూడ మొట్టమొదటి సారిగా తెలంగాణా రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవంను జరుపుకొన్నారు. ఇందు అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా 68వ స్వతంత్ర వేడుకలు స్వేచ్ఛ స్వాతంత్ర్యాల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు సిబ్బంది పాల్గొన్నారు. ■

తెలంగాణ విజయోత్సవం మొదటిసారిగా రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక గుర్తుగా మిగిలిపోతుంది. అలాంటి చారిత్రకతను తెచ్చి పెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వ నిర్ణయం ఎంతో ప్రశంసనీయమైనది. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును



# గోల్కొండ ఖిల్లాలో తెలంగాణ రాష్ట్ర పంద్రాగస్టు ఉత్సవాలు

ప్రశంసించవలసిందే. గోల్కొండ కోటపై పంద్రాగస్టున త్రివర్ణ పతాకంను ప్రతి ఏడాది తోఫ్ ఖానా సైనికవింగ్‌కు చెందిన కమాండెంట్ త్రివర్ణ పతాకంను ఎగురవేయడం ఒక ఎత్తైతే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జూన్2, 2014న ఏర్పడ్డ ప్రభుత్వంకు తెలంగాణ ముఖ్యమంత్రి మొట్టమొదటి సారిగా గోల్కొండ ఖిల్లాపై జాతీయ జెండాను ఎగురవేయడం గత 1000 సంవత్సరాల ఘన చరిత్రలో స్థానం దొరికినట్లే. ఈ ఘనత ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు దక్కడం ఆయన చేసిన 15 సం॥రాల ఉద్యమం పోరాటనికి గుర్తింపు అవుతుంది. హైదరాబాద్ సికింద్రాబాద్‌లతో కూడిన తెలంగాణా కోసం 2001 నుండి ఉద్యమంను నడిపిన నేపథ్యంలో తెలంగాణను గూర్చి ఆయనకు తెలిసినంతగా మరెవ్వరికి తెలియకపపోవచ్చును. తన సుదీర్ఘపోరాటంలో ప్రతి జిల్లా, మండలం, గ్రామం తిరిగిన నేపథ్యంలో ఏ ప్రాంతంలో ఏ వనరు లున్నాయనే సంగతి ముఖ్యమంత్రికే అవగాహన పెద్దగా ఉంది గనుక తన వ్యక్తి గతంగా అన్ని నిర్ణయాలు చర్చించి నిర్ణయించుతున్నారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజాస్వామ్య పాలన కొరకు నిర్మాణాత్మంగా పనులను చేపట్టి నెరవేర్చవలసిన ఆవశ్యకత ఉంది. నూతన తెలంగాణ రాష్ట్రం అన్ని హంగులతో అంతర్జాతీయ గుర్తింపుతో ఉంది కనుక రాష్ట్ర పాలనను ఎంతో చాకచాక్యంతో నడిపించవచ్చును.

గోల్కొండ ఖిల్లా సామ్రాజ్యవాదంకు - అణచివేతకు గుర్తింపు

- నిరంకుశ పాలనకు ప్రతీక
- మత అనైక్యతకు
- అలౌకిక వాదనకు ఆనవాయితీగా

చాలా కాలం నుండి కొనసాగుతుంది. జూన్2 2014 నుండి స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వంకు ప్రతీకగా ఎన్నికలు జరిగి ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం మొదటిసారిగా మువ్వన్నెల మూడు రంగుల జెండాను గోల్కొండ ఖిల్లాపై రెపరెపలాడెలా ఎగురవేయడం. దేశరాజధానిలో ప్రధాని నరేంద్రమోడీ లాల్‌ఖిల్లా మీద జెండా ఎగురవేయడం. 29వ రాష్ట్రం తెలంగాణలో జెండ ఎగురవేయడం ఒక సింబాలిక్‌గా అయ్యింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపప్రధానిగా ఐక్యఆంధ్ర రాష్ట్రం 1950 గుజరాతీయుడు, మోడీ ప్రధానిగా ఉండగా గోల్కొండలో తెలంగాణ జెండా కూడా రెపరెపలాడడం ఒక అపూర్వమైన చారిత్రక గట్టం. 29వ రాష్ట్రం సైబరాబాద్ పేరుతో హైటెక్ హంగులతో మొదటిసారిగా తన స్వాతంత్ర్య దినోత్సవంను జరుపుకోవడం ఎనలేని కీర్తిని తెలంగాణ ప్రజలకు తెచ్చింది. తెలంగాణ జాతిపితగా పేరొందిన ప్రొ. జయశంకర్ ఆశయం నేరవేరుటులో ఒక మహత్తరమైన సన్నివేశంగా అభివర్ణించవచ్చును. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక నినాదం "ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజలే ఎన్నుకొన్న తెలంగాణ" స్వప్నం నెరవేర్పును కె. చంద్రశేఖర్ రావు చేతుల మీద జరగడం ఎంతో హర్షించదగినది.

**-సి.ఎం.పి.**

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్వాతంత్ర్య వేడుకలు కర్నూలులో జరిగాయి



**మనకు రాజధాని ఇంకా ఏర్పడలేదు కనుక కర్నూలులో 68వ స్వాతంత్ర్య దినోత్సవంను జరుపుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అయినా వీలైనంత త్వరగా కోలుకొని ప్రపంచం అబ్బురపడే రాజధానిని నిర్మించుకుందాం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ముృవ్వన్నెల జెండా ఎగురవేసిన తర్వాత మాట్లాడుతూ రాష్ట్ర విభజన ఒక పద్ధతిగా జరుగకపోవడంతో కొత్త రాజధానిని వెతుక్కోవలసి వచ్చిందన్నారు. సమైక్య ఉద్యమంలో నమోదైన 106 కేసులను ప్రభుత్వం ఉపసంహారించుకొంటుదని ప్రకటించారు. దీని ద్వార 4,482 మందికి ఊరట కలుగుతుంది. తమది రైతు ప్రభుత్వమని అందుకే కుటుంబానికి లక్షన్నర రూపాయలు రుణాలు మాఫీ చేశానని తెలిపారు.**

**నవ్యాంధ్ర కొరకు ఏడు మిషన్లు :** 2029 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి 7 మిషన్‌లు రూపొందించామని సి.ఎం. చంద్రబాబు ప్రకటించారు. 1. ప్రాథమిక రంగం అభివృద్ధి (Primary Sector Devlopment Mission) 2.పారిశ్రామిక రంగ అభివృద్ధి (Industrial Devlopment Mission) 3. సేవారంగం అభివృద్ధి (Service Sector Devlopment Mission) 4.పట్టణాభివృద్ధి (Urban Devlopment Mission) 5. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల అభివృద్ధి (Skills) Employement Development Mission) 6. సామాజిక సాధికారకతాభివృద్ధి మిషన్ (Social Employement Mission) లపై తమ ప్రభుత్వ దృష్టి సారించుతుందన్నారు. త్వరలో ఈ మిషన్‌లు తమ వర్క్‌ను ప్రారంభిస్తాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే ఐదేళ్ళలో కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

గృహాలకు 24గంటలు విద్యుత్తునందిస్తామని, వ్యవసాయానికి 7 నుండి 9 గంటలు పాటు విద్యుత్ అందిస్తామన్నారు రాష్ట్రంలో ఒకప్పుడు 22 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి లోటుండేదని ప్రస్తుతం అలాంటిది లేదని చంద్రబాబు అన్నారు.

ప్రతి జిల్లాను హైదరాబాద్‌లా తీర్చు దిద్దుతామని అన్నారు. రాబోయే ఐదేళ్ళలో ఐదులక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళిక రూపొందించామన్నారు. అందులో కర్నూలు జిల్లాకు అధిక పరిశ్రమలు తీసుకువస్తామన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యసేవ ద్వార ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకంలో నున్న వ్యాధులే కాకుండ అదనంగా మరికొన్నింటిని చేరుస్తామన్నారు. ఎన్టీఆర్ ప్రజాపంపిణీ ద్వార నిత్యావసర వస్తువులు ధరలు అదుపు చేస్తామన్నారు. సాగునీటి వనరులు అభివృద్ధి పరుస్తామన్నారు. పట్టణ ప్రాంతాలలో మళ్ళీ రైతు బజార్లను ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో 15 నగరాల్లో మూడింటిని మెగా సిటీలుగాను, మిగిలిన 12 నగరాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధికి కావల్సిన వనరులన్నీ రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకొంటే రాష్ట్ర అభివృద్ధికి లోటుండదన్నారు.

**- సి.ఎం.పి. - ఐ & పి.ఆర్.**



# దళితులకు స్వాతంత్ర్య దినోత్సవంనాడు భూపంపిణీ

**స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ కళ కట్టిన వేళ దళితుల సొంత భూమి కల ఫలించింది. ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమిని ఇస్తామన్న మాటను ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు నిలబెట్టుకొన్నారు. ఎన్నికల మ్యానిపెస్టోను ప్రభుత్వ విధాన పత్రంలా భావించి అందులోని ప్రతి అంశాన్ని అమలుచేస్తామని హామీ మరోసారి అమల్లోకి తెచ్చారు. మొదటిగా 48మంది మహిళలకు పట్టాలు, 1650 ఎకరాలు (నల్గొండలో అధికంగా 620 ఎకరాలు) దళితులకు పంచడం జరిగింది.**

అధికారులు ఎంపిక చేసిన వివిధ జిల్లాలకు చెందిన 48 మంది మహిళలకు పట్టాలు (144ఎకరాల) ఇచ్చి ఆయన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలో మంత్రులు భూపంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాలో భూమి పంపిణీ జరిగింది. 1650 ఎకరాలు తొలిరోజున పంపిణీ చేశారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 232 మంది దళితులకు పట్టాలు అందించారు. వీరికి 620 ఎకరాలు భూమిని కేటాయించారు. కరీంనగర్ జిల్లాలో 122మందికి 307 ఎకరాలు భూమి దక్కింది. ఆదిలాబాద్‌లో 106మందికి 308 ఎకరాలు పంచగా మిగతా జిల్లాలో గుర్తించిన మేరకు పట్టాల పంపిణీ కొనసాగింది. వరంగల్ జిల్లాలో 4ఎకరాలు (ఇద్దరికి) నిజామాబాద్ జిల్లాలో 48 ఎకరాలు16 మందికి పాలమూరు 45ఎకరాలు (15మందికి) ఖమ్మంలో 12 ఎకరాలు నలుగురికి మెదక్‌లో 129 ఎకరాలు 43 మందికి రంగారెడ్డి జిల్లాలో 27 ఎకరాలు 9 మందికి కేటాయించారు.

| జిల్లా | మందికి | ఎకరాలుభూమి |
|---|---|---|
| వరంగల్ | 2 | 4 |
| కరీంనగర్ | 122 | 307 |
| ఆదిలాబాద్ | 106 | 308 |
| నిజామాబాద్ | 16 | 48 |
| ఖమ్మం | 4 | 12 |
| నల్గొండ | 232 | 62 |
| మహబూబ్‌నగర్ | 15 | 45 |
| మెదక్ | 43 | 129 |
| రంగారెడ్డి | 9 | 27 |
| మొత్తం | 549 | 1500 |

**ఐ & పి.ఆర్.**



# మన సంస్కృతికి చిహ్నం మా గోల్కొండ కోట

**గోల్కొండ కాకతీయుల కాలం నుండి సజీవ బంధంగా మన తెలంగాణ జీవితంలో భాగమయ్యింది. హైదరాబాద్ నగరంలో జరిగే బోనాలు పండుగ గోల్కొండ నుండే ప్రారంభం అవ్వడం ఆనవాయితీగా వస్తుంది. మొట్టమొదటిగా ఈ సాంప్రదాయం కాకతీయ కాలం నుండి ప్రారంభమైంది ఇందుకు లిఖిత పూర్వక ఆధారాలున్నాయి. వారి కాలంలోనే ఈ కోటపై గల మైసమ్మ అమ్మవారికి పూజాధికార్యాలు నిర్వహించెందుకు, వంశపారంపర్య హాక్కులను ఒక గొల్ల కుటుంబానికి దాఖలు పరుస్తు "సనదు"**

ఆనాటి ప్రభుత్వం ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సనదను పుష్ప గిరి పీఠాధిపతులు ఆమోదించారు. కాకతీయులు అనంతరం తెలంగాణలో అధికారం చేపట్టిన కుతుబ్‌షాహీలు, నిజాం రాజావంశస్థులు దాన్ని ఆమోందించి గౌరవించారు దీనితో 12వ శతాబ్ధం నుంచి అమ్మవారి జాతర గోల్కొండ ఖిల్లాపై సాగుతూ వస్తున్నది. ఈ "సనదు" ప్రతిది సేకరించింది. తెలంగాణా వైతాళికులు సురవరం ప్రతాప్‌రెడ్డి దాని పాఠాన్ని 1993లో గోల్కొండ పత్రికలో ప్రచురించారు. తన వ్యాసాల సంపుటిలో కూడ ఈ సనదు పూర్తి పాఠం ఉన్నది.

కాకతీయ మహాప్రభువు ప్రతాపరుద్రుడు ఈ సనదును తొలిసారి జారీ చేసింది "కొండన్న" అనే గొర్లుకాపరి. ఆయన పేరు మీదనే అది 800 ఏళ్ళగా చెలామణిలో ఉన్నది. గోల్కొండ సమీపంలోని నానక్‌రామ్‌గూడలో అతని వంశీయులు దగ్గర సురవరం ప్రతాప్‌రెడ్డి తన ఆసక్తి కొద్దీ ఆ సనదును సేకరించి ప్రచురించారు. ఇప్పటికీ ఆ కొండన్న వంశీయులే గోల్కొండ ఖిల్లా పైగల అమ్మవారి గుడి పూజారులు. నానక్‌రామ్ గూడ సహా గోల్కొండ కోట పరిసర ప్రాంతాలలోని పరిసర గ్రామాలలో వారి వంశీయులున్నారు. ఆసనద ప్రకారం ప్రధాన పూజను తప్పిస్తే మొత్తం 12 కులాలవారు అంటే మాదిగ, మాల, కుమ్మరి, చాకలి సహా అమ్మ వారి జాతర సేవలో హాక్కుదారులు. సనదు పొందుపరచిన అంశాలపై ఆరా తీయడానికి గోల్కొండకు వెళ్ళి ఆరా తీస్తే పురావస్తు శాఖ ఉద్యోగి నర్సింగరావును సంప్రదించగా నిజమేనని తేలింది. (నమస్తే తెలంగాణా 14/8/14) అమ్మవారి జాతరకు హక్కుదారులు 150 కుటుంబాలున్నాయి. 1970 వరకు అమ్మవారి పూజా సామాగ్రి ముస్లిం కుటుంబ అజమాయిషీలో ఉండేది.

అచ్చతెలుగులో నున్న సనదు భాష పాల్కురికి సోమనాథుని కార్యభాషను పోలి ఉంటుంది. గోల్కొండ చుట్టు ప్రక్కల గ్రామాల పేర్లు అక్కడి దేవాలయాలు, పూజారులు ప్రస్తావనలు కూడ ఉన్నాయి. ఎప్పుడైతే గోల్కొండ కోటపై 'త్రివర్ణ పతాకం" ఎగరవేసి 15 ఆగస్టు జరుకుపుకొనవలెనని తెలంగాణా ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రకటించారో ఆ రోజు నుండి గోల్కొండ కోట మన తెలంగాణకు స్వతంత్ర్య చిహ్నంగా ప్రసిద్ధికెక్కింది.

**-ఐ & పి.ఆర్. / సి.ఎం.పి**



# ఎ.ఎం.ఆర్ అపార్డు డైరెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు

**ఎ.ఎం.ఆర్- అపార్డ్ డైరెక్టర్ జి.డి ప్రియ దర్శిని ఐ.ఎ.ఎస్, కు ప్రమోషన్‌పై మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా ట్రాన్స్‌ఫర్ అయిన సందర్భంగా తేది. 22.8.2014 న అపార్డులో వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సభకు ఎఎంఆర్- అపార్డు కమీషనర్ ప్రిన్సిపల్ కార్యదర్శి రేమండ్‌పీటర్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ.ఎం.ఆర్-అపార్డు సైలెంట్ ఆర్గనైజేషన్‌గా ఎంతో సామర్థ్యంను కలిగి ఉందని, కలిసి కట్టుగా పనిచేసి ప్రభుత్వానికి కావలసిన పాలనా పరమైన అవసరాలను తీర్చగలదని, ఆ సంగతిని "మన ఊరు - మన ప్రణాళిక" లకు కావలసిన బ్యాక్ గ్రౌండ్ మెటీరియల్ రికార్డు కాలంలో అందించగలిగారని పీటర్ అన్నారు.**

ఎ.ఎం.ఆర్ అపార్డులో సిబ్బంది, పరస్పర సహకారంతో పనిచేస్తూ ప్రభుత్వానికి కావలసిన శిక్షణ సామర్థ్యం, ప్రణాళికలను రూపొందించగలరని ఆయన అన్నారు. తన విధులను తూచా తప్పకుండ చేయువారికి తనంతట పదవులు గౌరవం లభిస్తాయని పీటర్ అన్నారు. పలువురు వక్తలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రియ దర్శిని ఐ.ఎ.ఎస్ గారి సేవలను గత పదినెలల్లో చేసిన అధిక పనులను గూర్చి ఏ కరువు పెట్టారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య మాట్లాడుతూ జిడి ప్రియదర్శిని డైరెక్టర్ 10 నెలలో పలుకార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సంస్థ నిధులను దాదాపు 8.5 కోట్లు వరకు పెంచారని అన్నారు. సంస్థ అంతర్గత వ్యవహారాలన్నింటిని తీర్చిదిద్దారని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా నియమించబడడం సంతోషమని, ఆమె తన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్స్, హెచ్. కూర్మారావు, బి. వెంకటేశ్వరరావు, ఎ. నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిడి ప్రియదర్శిని ఐఎఎస్‌ను జె. రేమండ్ పీటర్ శాలువ కప్పి సన్మానించి, జ్ఞాపికను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అపార్డు ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**- సి. ఎం.పి.**

## గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కార్యదర్శుల విధులు మరియు అధికారాలు

### గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ అధికారాలు, విధులు

- సర్పంచ్ అందుబాటులో లేని అన్ని సందర్భాలలో ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ సమావేశాలకు అధ్యక్షతన వహించాలి.
- సర్పంచ్ పదవి ఏ కారణం చేతనైనా ఖాళీగా ఉన్నప్పుడు మరల సర్పంచ్ ఎంపిక జరిగే వరకు ఉప సర్పంచ్ సర్పంచ్‌కు ఉండే అధికారాలను, విధులను నిర్వహించాలి.
- సర్పంచ్ వ్రాత పూర్వకంగా ఉప సర్పంచ్ కొన్ని అధికారాలను, విధులను దాఖలు పరచినట్లయితే అట్టి అధికారాలను విధులను ఉప సర్పంచ్ కలిగి ఉంటారు.
- ఉప సర్పంచ్ కూడా వార్డు సభ్యుడు / సభ్యురాలే కనుక వార్డు సభ్యునికి ఉండే అన్ని అధికారాలు, విధులు ఉప సర్పంచ్ కలిగి ఉంటారు.
- ఉప సర్పంచ్‌గా పదవీ ప్రమాణం చేసిన 4 సంవత్సరాల తరువాత మాత్రమే ఉప సర్పంచ్ మార్పు కోరుతూ గ్రామపంచాయతీ సమావేశంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే వీలు ఉన్నది. అట్టి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిప్పుడు 2/3 వంతు మంది సభ్యులు అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేసినప్పుడు ఉపసర్పంచ్ పదవి కోల్పోవటం జరుగదు.

### గ్రామపంచాయతీ వార్డు సభ్యుల విధులు, అధికారాలు

గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, ప్రజలకు కావలసిన కల్పనలో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమైనది. వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సమావేశాలందు, వివిధ కార్యచరణ కమిటీలలో సభ్యులుగా తమ బాధ్యతలను నిర్వర్తించవలసి ఉంటుంది. ఆదర్శవంతంగా విధులు నిర్వర్తించిన సభ్యులు గ్రామపంచాయతికి చక్కని దిశను నిర్దేశించగలుగుతారు. గ్రామభివృద్ధికి తోడ్పాటును అందించగలుగుతారు.

- గ్రామ పంచాయతీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలి.
- సంబంధిత వార్డు మరియు గ్రామంలో సమస్యలు, ప్రజల అవసరాల గురించి పూర్తి అవగాహన కలిగియుండి వాటిని గ్రామ పంచాయతీ సమావేశాలు, గ్రామ సభ సమావేశాల దృష్టికి తీసుకువచ్చి చర్చించి తగిన నిర్ణయాలు తీసికొనుటకు చర్యలు గైకొనాలి.
- సమావేశాల ఎజెండాలోని అంశాలను చదివి/ తెలిసికొను పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరై చర్చలో తమ అభిప్రాయాలను తెలపాలి.
- సమావేశాలకు ఒకటి రెండు రోజుల ముందుగా తమ వార్డులో ప్రజలను సమావేశపరచి తమ వార్డు సమస్యలు, ఇతర అంశాలు, ప్రత్యేకంగా చర్చించ వలసిన విషయాల గురించి ప్రజల అభిప్రాయాలను తెలిసికోవాలి.
- సమావేశాలలో వార్డు, గ్రామం మొత్తానికి ప్రాతినిధ్యం వహించి చర్చలలో పాల్గొని నిర్ణయాలలో భాగస్వామ్యం వహించాలి.
- ఎజెండాలో లేని అంశాలను గురించి చర్చించరాదు. అజెండాలో ఏదైనా అంశాన్ని క్రొత్తగా చేర్చమని అడగరాదు.

పైన పేర్కొన్న విధులతోపాటు వార్డు సభ్యులు క్రింది అధికారాలు కలవు.

- ఏ సభ్యుడైనా గ్రామంలో జరిగే పనులలో నిర్లక్ష్యం, వ్యర్థం లేక స్థానిక ప్రాంత అవసరాలను కార్యనిర్వహణాధికారి దృష్టికి లిఖితపూర్వకంగా తేవచ్చును. లేదా సూచనను చేయవచ్చును. అట్టి సందర్భాలలో కార్యనిర్వహణాధికారి సభ్యుడు తన దృష్టికి తేబడిన విషయం గురించి తాను తీసుకున్న లేక తీసుకోబోతున్న చర్యల గురించి తదుపరి సమావేశంలో విశదీకరించవలసి ఉంటుంది.
- నియామకాలను అనుసరించి ప్రతి సభ్యునికి, గ్రామ పంచాయతీ పరిపాలనకు సంబంధించిన విషయాలపై తీర్మానాలు ప్రవేశపెట్టటానికి సర్పంచ్‌ను ప్రశ్నలు అడగటానికి హక్కు ఉంటుంది.
- కార్యనిర్వహణాధికారికి తగు నోటీసు ఇచ్చిన పిమ్మట గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించటానికి హక్కు ఉంది.
- పంచాయతీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించవచ్చు. పనుల నాణ్యత, సత్వర పూర్తికి సూచనలు, సలహాలు ఇవ్వడంలో చొరవ చూపవచ్చు.
- గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థన సమావేశాన్ని కోరవచ్చు.

- ప్రస్తుతం ఉన్న ఉప సర్పంచ్ ప్రవర్తన సరిగా లేదని భావించినా, గ్రామ ప్రయోజనాలకు భంగకరంగా ఉన్నట్లు భావించినా, ఉప సర్పంచ్ మార్పు కోరుతూ నిబంధనల మేరకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు. అయితే ఉప సర్పంచు పదవి స్వీకరించిన 4 సంవత్సరాల తరువాత మాత్రమే ఇది సాధ్యపడుతుంది.
- గ్రామ పంచాయతీ, ఆదాయ, వ్యయాలను మదింపు చేసి ఉన్నవనరులతో ఏయే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చనే కీలక నిర్ణయాలను బడ్జెట్ సమావేశాలలో తీసుకొంటారు. ఆ నిర్ణయాలు గ్రామభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. నిర్ణయాలు తీసికొనే ప్రజా ప్రతినిధులుగా వార్డు సభ్యులు కీలక పాత్ర వహిస్తారు.
- గ్రామాభివృద్ధికై ఏర్పాటు చేయబడిన కార్యాచరణ కమిటీలు, అభివృద్ధి కమిటీలలో సభ్యులుగా వార్డు సభ్యులు ఉంటారు. ఆయా కమిటీలందు సభ్యులుగా ముఖ్యమైన పాత్ర వహించాల్సి ఉంటుంది.(జి.వో. నెం. 289, తే. 01.08.1997 మరియు సెక్షను 40)

*ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు, జవాబుదారీతనం*

- వార్డు ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి.
- ప్రజల అవసరాలకు, అభీష్టాలకు అనుగుణంగా పనిచేయాలి.
- అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ వార్డు ప్రజలకు తెలియపరచి ప్రజలలో అవగాహన కల్పించి ఆయా పథకాలు, కార్యక్రమాల ద్వారా వారి వార్డులో అర్హతకలిగిన ప్రజలు లబ్ధి పొందేలా చూడాలి.
- వివిధ విషయాలపై ప్రజల అభిప్రాయాలను తెలిసికొని వారి అభిప్రాయాల మేరకు సమావేశాలలో చర్చించి తగిన నిర్ణయాలకు దోహదపడాలి.
- ప్రజలను చైతన్య పరచి గ్రామ సభలు తయారుచేసే అభివృద్ధి ప్రణాళికలలో ప్రజలు పాల్గొనేటట్లు చర్యలు తీసుకొవాలి.
- వార్డు, గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు పెరగడానికి, గ్రామాభివృద్ధికి ప్రజలతో కలిసి ఆలోచనలు చేసి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు సమావేశాలలో చర్చించి తగిన పథకాలను అమలు చేయించాలి.
- చౌక డిపోలలో సరఫరా చేసే సరుకుల నాణ్యత పరిశీలన చేసి గ్రామపంచాయతీ సమావేశాలలో చర్చ జరపాలి.
- వార్డు పారిశుధ్యం / పాఠశాల పారిశుధ్యం ఏర్పాటుకు చర్యలు
- అంటువ్యాధులు నివారణకు కృషి.
- వార్డులో విద్యుత్ దీపాల సౌకర్యం పర్యవేక్షణ
- మద్యపాన నిషేధం, కుటుంబ నియంత్రణలో సహకారం.

## గామ పంచాయతీ కార్యదర్శి విధులు మరియు అధికారాలు

గ్రామ పంచాయతీ పాలక వర్గమైన సర్పంచ్, వార్డు సభ్యుల విధుల నిర్వహణలో తోడ్పడడానికి, నిర్ణయాలు అమలు పరచడానికి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని ప్రభుత్వం ది. 1.1.2002 నుండి ఏర్పాటు చేసింది.

- గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీ పరిధిలో నివాసముండాలి.
- గ్రామ పంచాయతి ఆధీనంలో పనిచేయాలి.
- సెక్షన్ 31 ప్రకారం సర్పంచ్ ఆదేశంతో గ్రామ పంచాయతీ సమావేశాలను ఏర్పాటు చేయాలి.

  (ప్రతినెలా సమావేశం ఏర్పాటు చేయటానికి చర్యలు తీసికోవాలి. ఒక వేళ 90 రోజులలోగా సమావేశం జరగకపోతే తానే అజెండాను సభ్యులకు పంచి సమావేశం జరిగేట్లు చూడాలి).
- గ్రామపంచాయతీ/ కమిటీ సమావేశాలకు హాజరై చర్యలో పాల్గొనవచ్చు కాని ఓటు చేయడానికి /తీర్మానం ప్రవేశపెట్టడానికి అధికారం లేదు.
- గ్రామ పంచాయతీ తీర్మానాలు మరియు కమిటీల తీర్మానాలు అమలు పరచాలి.
- ప్రభుత్వ / పంచాయతీ ఆస్తులను, భూములను పరిరక్షించాలి.
- గ్రామపంచాయతీలో నూటికి నూరు శాతం పన్నులు, ఫీజులు వసూలు చేయాలి.
- గ్రామపంచాయతీనందు అవసరమైన రికార్డులు అన్నింటినీ తప్పని సరిగా నిర్వహించాలి.
- గ్రామ పంచాయతీనందు పనిచేసే ఉద్యోగులపై నియంత్రణ.
- జనన మరణాల నమోదు.
- వివాహాల నమోదు.
- నిధులు దుర్వినియోగం జరగకుండా చూచే బాధ్యత.
- చట్టంలో నిర్దేశించిన ఇతర బాధ్యతల నిర్వహణ.

## గ్రామ పంచాయతీ సభ్యుల ఎన్నిక తదుపరి అనర్హతలు

*సెక్షను 19 -ఎ :* అవినీతి చర్యకు లేదా ఎన్నిక నేరాలకు అనర్హత :

(ఈ చట్టంలోని 5వ భాగంలోని 2వ అధ్యాయం క్రింద సూచించబడిన

## గ్రామ పంచాయతీలో ఎవరేం చేస్తారు ?

| క్ర. సం. | గ్రామపంచాయతీ | సర్పంచ్ | వార్డు సభ్యులు | కార్యదర్శి |
|---|---|---|---|---|
| 1. | పరిపాలనా సంబంధిత అధికారాలు | పాలనా నియంత్రణాధికారం | సమావేశాలలో పాల్గొని ప్రశ్నించే /తీర్మానించే అధికారం. | తీర్మానాల చట్టబద్ధత పరిశీలన/ అమలు, రికార్డు భద్రత |
| 2. | వనరుల సమీకరణ | అవకాశాల పరిశీలన, తనిఖీ మరియు సమీక్ష | నూతన ఆదాయ అవకాశాల ప్రతిపాదన, ఆదాయ వ్యయాల పరిశీలన. | చట్టపరమైన చర్యలు (వేలలు, ఇంటి పన్ను మధింపు, ప్రకటనపన్నుమొ॥వి |
| 3. | గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ | కార్యకలాపాల ఆర్థిక పరిశీలన, చర్య,ఆడిట్ నివేదికల పరిశీలన, దుబారా నివారణ, అజమాయిషీ | కార్యకలాపాల ఆర్థిక పరిశీలన, చర్చ, ఆడిట్ నివేదికల పరిశీలన, దుబారా నివారణ తనిఖీ | నిబంధనల మేరకు ఖర్చు, రిజిష్టర్‌ల లో నమోదు చేయడం రిజిష్టర్‌లను పరిశీలన నిమిత్తం అందుబాటులో ఉంచడం. |
| 4. | త్రాగు నీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం,లైటింగ్ మొదలైన పౌర సదుపాయాల కల్పన | అజమాయిషీ, పర్యవేక్షణ తనిఖీ | సేవల నాణ్యత పరిశీలను,సూచనలు తీర్మానాలు | తీర్మానాల అమలు, నిబంధనల మేరకు ఖర్చులు, నమోదు. |
| 5. | బైలాలు, జాయింటు | సమీక్ష కమిటీల ఏర్పాటు | నిర్ణయించుట, పాల్గొనుట | బైలాల తయారీలో సభ్యులకు సహకారం, అమలు, సమీక్ష. |
| 6. | అభివృద్ధి కార్యక్రమాలు | గ్రామసభ ఎంపిక చేసిన లబ్ధి దారుల నివేదికపై పర్యవేక్షణ /సమీక్ష. | అభ్యంతరాలను చర్చించుట, సూచించుట, పరిష్కరించుట. | లబ్ధిదారుల అర్హతలను సభదృష్టికి తీసుకురావడం, అమలు, సమీక్ష. |

ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడినచో తన పదవిని కోల్పోవును).

ఉదా : లంచగొండితనం, ఎన్నికలలో ఒకరికి ఓటు వేయవల సినదిగా ప్రలోభపెట్టటం, ఓటు వేసినందుకు వేయకుండుటకు బహుమతులు యిచ్చుట లేక వాగ్దానం చేయుట మొదలైనవి.

***సెక్షను 19 - బి :*** ఎన్నికల ఖర్చుల లెక్కలను సకాలంలో ఎన్నికల కమీషన్ వారికి సమర్పించకున్నచో పదవిని కోల్పోవుదురు. అల్లా పదవిని కోల్పోయిన తదుపరి మూడు సంవత్సరాల వరకు ఈ చట్టం క్రింద జరిగే ఇతర ఎన్నికలలో పాల్గొనటానికి అర్హుడు కాదు.

***సెక్షను 19(3) :*** 1995 మే 30 తదుపరి ఎవరైనా ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ పిల్లలను కలిగియున్న విషయం వెలుగులోకి వచ్చినచో ఈ సెక్షన్ క్రింద అనర్హులగుదురు.

***సెక్షను - 20***

(ఎ) తప్పుడు కుల ధృవీకరణ పత్రములను దాఖలు చేయుట ద్వారా సభ్యుడుగా ఎంపిక అయినచో, (క్లాజు 'ఎఎ' సె॥20, సెక్షను 22 (1)).

(బి) సభ్యుడు పదవీ కాలం ప్రారంభమైన తేదీ నుండి 90 రోజులలో జరుపబడిన సాధారణ సమావేశములకు గాని, లేక

(సి) అతడు హాజరైనట్టి చివరి సమావేశపు తేదీ నుండి వరుసగా జరుపబడిన మూడు సాధారణ సమావేశములకు గానీ హాజరు కానిచో అనర్హత పొందుదురు. అయితే సభ్యురాలి విషయములో ఆమె గర్భవతియై యున్నచో కాలపరిమితి నాలుగు మాసములుగా పరిగణించవలయును.

ఈ విషయంలో క్రింది అంశములను పరిగణలోనికి తీసుకొనవలెను:

* అతనికి తప్పనిసరిగా చట్టంలో చెప్పబడిన విధముగా అజెండా నోటీసు అందజేయబడి ఉండాలి.
* మధ్యలో జరిగియున్న అభ్యర్ధన సమావేశాలను పరిగణలోనికి తీసుకొనరాదు.
* ఒక సాధారణ సమావేశానికి ఇంకొక సాధారణ సమావేశానికి మధ్య జరిగిన ఇతర సమావేశాలను (అత్యవసర సమావేశాలను) లెక్కకు తీసుకొనరాదు.

*సెక్షను-20*

* సర్పంచ్ గానీ లేక ఉప సర్పంచ్ గానీ, సందర్భానుసారంగా సర్పంచ్ స్థానంలో ఉన్నవారు. సెక్షను 6 (3) ప్రకారం గ్రామ సభ సమావేశాలను గత సమావేశపు తేదీ నుండి 180 రోజులలోగా ఏర్పాటు చేయనిచో తమ తమ పదవులకు కోల్పోవుదురు.

* ప్రభుత్వంచే నిర్ధేశించబడిన తేదీలు జనవరి-2, ఏప్రియల్ - 14, జూలై-1 మరియు అక్టోబరు 2 తేదీలలో గ్రామ సభలు ఏర్పాటు చేయవలసి యున్నది. అవసరాన్ని బట్టి గ్రామ సభ ఎన్నిసార్లయిన నిర్వహించవచ్చును.

* క్రొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయబడిన సందర్భంలో సెక్షను 6(5) అనుసరించి అది ఏర్పాటు చేయబడిన తేదీ నుండి 10 దినములలోగా నిర్వహించాలి. ఈ సెక్షను క్రింద అనర్హతను సంబంధిత డివిజనులు పంచాయతీ అధికారి వారు తెలియజేయ వలసి ఉంటుంది. (గ్రామ సభలు నిర్వహించటానికి జి.వో. యం.యస్.నెం. 367,ది. 28.8.1998 నందు నియమాలు ఇవ్వబడియున్నవి.)

*సెక్షను - 20-బి :*

సర్పంచ్ / ఉప సర్పంచ్ కాని సందర్భాన్ని బట్టి గ్రామపంచాయతీ ఆర్థిక సంవత్సరపు లెక్కలను తదుపరి సంవత్సరం మూడవ క్వార్టరు లోగా, అంటే మరుసటి సంవత్సరం డిసెంబరు 31 లోగా, ఆడిటు చేయించని పక్షంలో తమ పదవులు కోల్పోవుదురు.

*సభ్యులు తిరిగి పదవిని పొందుటకు సెక్షను 21*

* ఎవరేని వ్యక్తి సెక్షను 18, సెక్షను 19 మరియు సెక్షను 20 క్లాజు(ఎ) క్రింద తన పదవిని కోల్పోయిన సందర్భంలో చట్టంలో నిర్ధేశించిన విధముగా అప్పీలు చేయవచ్చును. అట్లు చేయబడిన అప్పీలు పై ప్రభుత్వ నిర్ణయం మేరకు తిరిగి మిగిలియున్న కాలానికి సభ్యత్వాన్ని పునరుద్ధరించటానికి అవకాశం కలదు.

* సెక్షను 20 క్లాజు (బి) (మూడు వరుస సమావేశములకు హాజరు కాకుండుట) క్రింద అనర్హత ఏర్పడినుప్పుడు కార్యదర్శి ఈ విషయమై జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక పంపవలసి యండును. జిల్లా పంచాయతీ అధికారి తగు విచారణ జరిపి అనర్హత నిర్ధారించుకొని ఉత్తర్వులు యివ్వవలసి ఉంటుంది. సదరు ఉత్తర్వులు ఆ సభ్యునికి అందిన 30 దినాలలోగా గ్రామ పంచాయతీకి తన సభ్యత్వాన్ని పునరుద్ధరించవలసినదిగా అర్జీ దాఖలు చేసికొన్నచో అతని సభ్యత్వం పునరుద్ధరించబడినట్లు భావించవలయును. కార్యదర్శి ఈ విషయమై తదుపరి సమావేశంలో ప్రకటించ వలసి ఉంటుంది. చట్టప్రకారం సర్పంచ్ కూడా గ్రామపంచాయతీ సభ్యుడిగా పరిగణించబడతాడు (సెక్షన్ 14 క్లాజు (7)).

*సభ్యుల అనర్హతను నిర్ణయించు అధికారి - సెక్షను 22 :*

* గ్రామపంచాయతీ సభ్యునిగా ఏ వ్యక్తి అయినా అర్హుడు కాదని సెక్షను 17,18,19 మరియు సెక్షను 20 క్రింద అర్హత కోల్పోయారని ఎవరైనా ఓటరుగాని లేక అధికారిగాని కార్యదర్శికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే అట్టి ఫిర్యాదును జిల్లా పంచాయతీ అధికారి ద్వారా అట్టి సభ్యునికి పంపవలసియున్నది. సదరు ఫిర్యాదు అట్టి సభ్యునికి అందజేయబడిన రెండు మాసాలలోగా ఫిర్యాదులోని ఆరోపణల గురించి వాస్తవికతపై సందేహాలు ఉన్నవారు సంబంధిత గ్రామ పరిధిలోగల జిల్లా కోర్టులో దావా వేయవచ్చును.

* కోర్టులో సదరు అభియోగం పరిష్కారమయ్యే వరకు అట్టి సభ్యులు తమ పదవిలో కొనసాగుదురు.

* సెక్షను 20 నందలి క్లాజు (బి) (మూడు సాధారణ సమావేశాలకు హాజరు కాకుండుట) ననుసరించి ఎవరైనా తన పదవిని కోల్పోయినచో, తదుపరి తనను పదవిలో కొనసాగిస్తూ, ఉత్తర్వులు పొందియున్నచో, అట్టి ఉత్తర్వులు వెలువడిన తేదీ నుండి అతను సదరు పదవిలో ఉన్నట్లు భావించవలయును.

*సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు సభ్యుల రాజీనామా- సెక్షను 23:*

* సర్పంచ్ తన పదవికి రాజీనామాను గ్రామ పంచాయతీకి కానీ లేక జిల్లా పంచాయతీ అధికారికి కానీ సమర్పించవలసియుండును. అట్లు సమర్పించబడిన రాజీనామాను జిల్లా పంచాయతీ అధికారి నిర్ధారించి ఆమోదిస్తూ ఉత్తర్వులు ఇవ్వవలసి ఉంటుంది. కానీ సదరు రాజీనామా స్వయముగా జిల్లా పంచాయతీ అధికారికి అందజేసినచో అది ముట్టిన తేదీ నుండి గాని లేక ఇతర పద్ధతిలో పంపితే అది ఆమోదించిన తేదీ నుండి మరియు పంచాయతీచే ఆమోదించబడిన సమావేశపు తేదీ నుండి గానీ అమలులోనికి వస్తాయి.

* ఉప సర్పంచ్ తాను ఉప సర్పంచ్ పదవికిగాని, సభ్యుని పదవికిగానీ తన రాజీనామాను సంబంధిత మండల అభివృద్ధి అధికారికి సమర్పించ వలయును. అట్లు సమర్పించబడిన రాజీనామాను మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి నిర్ధారించుకొని ఉత్తర్వులు ఇవ్వవలసి ఉంటుంది.

* ఒక వ్యక్తి తన పదవికి రాజీనామా సమర్పించి ఆమోదించబడియున్నచో, అతడు తన పదవీకాలంలో చేయబడిన తప్పులను కమీషనరు రికార్డు చేయవచ్చును. కానీ రాజీనామా ఆమోదం పొందిన ఒక సంవత్సరకాలం తదుపరి రికార్డు చేయటానికి వీలు లేదు.

◆

### జోగిని/ దేవదాసి వ్యవస్థ నిషేధ చట్టం 1988

మన రాష్ట్రంలో దేవదాసి మరియు జోగిని పేరిట స్త్రీలు హిందు దేవతలకు, ఆలయాలకు, మతపరమైన సంస్థలకు మరియు దేవత విగ్రహాలకు అంకితం చేయబడుచున్నారు. పూర్వకాలంలో ఇట్టి వ్యవస్థను అతి పవిత్రంగా భావించబడినా, కాలానుగుణంగా అది వక్రరూపం దాల్చి అట్టి దేవదాసీలు, జోగినీలు వెలివేయబడటమే కాకుండా వేశ్యా వృత్తిలోకి నెట్టబడుచున్నారు.

కాలక్రమేణ వీరు ఎటువంటి ఆదరణ లేక దరికి తీసుకొనువారు కరువై పలురోగాలకు గురికావడమే కాకుండా, ప్రాణాలు సైతం పోగొట్టుకొనుచున్నారు.

సభ్యసమాజం తలదించుకొనే ఇటువంటి సంఘవ్యతిరేక చర్యలకు సహకరించడమే కాకుండా, ఆపవలసిన బాధ్యత ప్రతి పౌరునికి ఉన్నది. ఒక తోటి స్త్రీని జోగినిగా మార్చటానికి గ్రామంలో జరుపబడు పూజలు, విందులు, ఊరేగింపులు మరియు మేళతాళాలను పూర్తిస్థాయిలో నిరోధించవలసిన బాధ్యత మనందరిపైన వున్నది. ఇది సాంఘీక దురాచారం.

సొమ్మును తీసుకుని ఇచ్చిన వ్యక్తి వద్దనే పని చేయడం. ఇలా అప్పుగా తీసుకున్న మొత్తం మరియు వడ్డీ అనుకున్న గడువులోగా తీరకపోయి నట్లైతే ఆ వ్యక్తిగాని తన కుటుంబసభ్యులుగానీ అప్పు ఇచ్చిన వ్యక్తి వద్దనే పని చేయడం. అప్పు ఇచ్చిన వ్యక్తికి సంబంధించిన పొలంలో గానీ, ఇంటి పనుల్లోగానీ, అతనికి సంబంధించిన ఏ ఇతర వ్యాపారంలోనైనా తప్పనిసరిగా తక్కువ వేతనానికి గానీ, లేక అసలు వేతనం లేకుండా గానీ చాకిరీ చేయడం.

కొన్ని సందర్భాలలో ఎవరైనా ఒక వ్యక్తి వెట్టిచాకిరీకి గురి అయితే అతని జీవిత కాలంలో అప్పు తీరని పక్షంలో అతని కుటుంబ సభ్యులుగానీ, అతనిపై ఆధారపడి ఉన్న వ్యక్తులుగానీ అప్పులు తీరేవరకు అప్పు ఇచ్చిన వ్యక్తికి వెట్టి చాకిరీ చేయవలసిందే.

#### వెట్టిచాకిరీకి గురికావడం మానవ హక్కులు కోల్పోవడం

వారసత్వంగా గానీ, సాంఘిక కట్టుబాట్ల వల్లగానీ వెట్టి చాకిరీ సుడిగుండంలో చిక్కుకున్న వ్యక్తులు అప్పు తీరేవరకు సామాన్య జీవనహక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కు కోల్పోతున్నారు.

# షెడ్యూల్డు కులం, జాతుల పరిరక్షణ చర్యలు

రాష్ట్రప్రభుత్వం 1988వ సంవత్సరంలో దేవదాసి/జోగిని వ్యవస్థ నిషేధ చట్టాన్ని రూపొందించారు. ఇట్టి చట్టం నెంబరు 10 ప్రకారం ఏ స్త్రీనైనా ఆమె తల్లిదండ్రులుగాని, బంధువులుగాని మరియు ఇతరులు గాని ఆమె ఇష్టానుసారంగా లేక బలవంతంగా ఏ కారణం చేతనైన జోగి నిగా మార్చటానికి ప్రయత్నిస్తే చట్టరీత్యా నేరం మరియు శిక్షార్హులు.

ఈ చట్టం ప్రకారం ఇట్టి చర్యలలో పాల్గొన్న తల్లిదండ్రులు / సంరక్షకులు/బంధువులు ఇతరులు ఎవరైనా గాని 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ॥ 5000 వరకు జరిమానాకు గురికావలసి వుంటుంది. దీనికి సంబంధించి రెవెన్యూ మరియు పోలీసు అధికారులకు పూర్తి అధికారాలు ఉన్నాయి.

కావున ఇట్టి అమానుష చర్యలు రూపుమాపటానికి ప్రతి గ్రామంలో యువతీ యువకులు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలు, గ్రామ ప్రజలు తమ వంతు పవిత్ర బాధ్యతగా భావించి ముందుగా సమీపంలోని పోలీసు స్టేషన్‌లో గానీ, రెవెన్యూ అధికారులకు గాని వెంటనే తెలియజేయాలి.

### వెట్టిచాకిరి నిర్మూలన చట్టం 1976

#### వెట్టిచాకిరి అంటే ఏమిటి?

వెట్టి చాకిరీ అనగా ఎవరైనా తన అవసరాల నిమిత్తం అప్పుగా కొంత

అంతేకాదు స్థిర, చరాస్థుల్ని అమ్ముకునే హక్కును కూడా కోల్పోతున్నారు. దీని బట్టి రుణగ్రస్థునికి, రుణదాతతో ఉన్న వెట్టిచాకిరి ఎంత గట్టిగా పెనవేసుకుందో అర్థం అవుతోంది.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 68 సంవత్సరాలు దాటినా ఇలాంటి సాంఘిక దోపిడీ, దురాచారాలు ఇంకా కొన్ని చోట్ల కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దురాచారాల్ని సమూలంగా తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల భాగస్వామం తప్పక ఉండాలి. మానవతా విలువల్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించే హక్కును పరి రక్షించేందుకు అందరూ కలిసి కృషిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

#### వెట్టిచాకిరి నిర్మూలనా చట్టం

వెట్టిచాకిరీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం 25, అక్టోబరు 1976లో చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం అమలు లోకి రావడంతో వెట్టి చాకిరీ విధానం పూర్తిగా రద్దయినట్టే. అంతే కాకుండా ఏ వ్యక్తి అయినా వెట్టిచాకిరీకి గురి అయి ఇంకా వెట్టిచాకిరి చేస్తున్నట్లైతే ఆ వ్యక్తి చట్టపరంగా తక్షణం విముక్తుడైనట్లే. అతనిపై ఎలాంటి ఆంక్షలు విధించడానికి వీలు లేదు.

ఈ చట్టం అమలులోకి వచ్చినది మొదలుకొని ఏ ఒక్క వ్యక్తి ఏదైనా

సొమ్ము అప్పుగా ఇవ్వడంగానీ, లేక వెట్టిచాకిరీ చేయించుకొనే నిమిత్తం మరో విధంగా తీసుకున్న మొత్తానికి ప్రతిఫలంగా బలవంతపు వెట్టి చాకిరీ చేయించుకోవడంగానీ నేరంగా పరిగణించడం జరుగుతుంది.

ఈ చట్టం అమలులోకి వచ్చింది మొదలుకొని గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలు, నిబంధనలు, సంప్రదాయక కట్టుబాట్లు, రాతకోతలు, అన్నీ రద్దు అయినట్లే. ఏ ఒక్క వ్యక్తిగానీ, లేక ఆ కుటుంబంలోని సభ్యులు గానీ వెట్టిచాకిరి చేయవలసిన అవసరం ఎంతమాత్రం లేదు.

వెట్టి చాకిరి నిర్మూలనా చట్టం ప్రకారం ఎవరైనా వెట్టిచాకిరి చేయించుకొనుటకు అప్పు ఇవ్వడమైనదని వెట్టి చాకిరీ బాధితుడు ఫిర్యాదు చేసినట్లైనా అట్టి రుణం వెట్టి చాకిరి కొరకు ఇచ్చినది కాదని నిరూపించుకోవలసిన రుణాన్ని తిరిగి పొందేందుకు ఏ కోర్టులోనైనా వేసినా దావాలు చెల్లవు.

**బలవంతంగా వెట్టిచాకిరి చేయించే వారికి శిక్షలు**

ఈ చట్టం అమలులోకి వచ్చింది మొదలు ఎవరైతే బలవంతంగా ఏ వ్యక్తిచేత నయినా వెట్టిచాకిరి చేయిస్తారో అట్టి వారికి, ఎవరైనా వెట్టి చాకిరి చేయించుకొనే ఉద్దేశ్యంతో పైకాన్ని అప్పుగా ఇచ్చినట్లైతే అట్టి వ్యక్తికి, సాంఘిక కట్టుబాట్ల వల్లగానీ గతంలో రుణదాత రుణగ్రస్థుడు కుదుర్చుకున్న ఒప్పందాల వల్లగానీ, ఏమైనప్పటికీ అతన్నిగానీ, అతని కుటుంబ సభ్యులను గానీ బలవంతంగా వెట్టిచాకిరి చేయించి నట్లైతే మూడు సంవత్సరాలు జైలుశిక్ష మరియు రెండు వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది.

**వెట్టిచాకిరి నుండి విముక్తులైన వారికి తక్షణ సహాయం**

- ★ వెట్టి చాకిరి నుండి విముక్తులైన వారికి తక్షణం ఆర్థిక సహాయంగా 1000 రూపాయలు, తర్వాత పునరావాసానికై 9000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.
- ★ ఎడ్లు, ఎడ్లబండ్లు ఇవ్వడం వ్యవసాయం చేయడానికి సాగుభూమి పంపకం.
- ★ ఇళ్ళుకట్టించి ఇవ్వడం, ఉపాధి పథకాలు వారికి అందేటట్లు చూడడం.
- ★ ప్రభుత్వం నిధుల నుండి ప్రత్యేక అంశప్రణాళిక కింద నిధులు అందేటట్టు చూడడం.
- ★ ప్రభుత్వం నిధులు ఇవ్వడం, సి.యం.ఇ.వై. మరియు గృహ నిర్మాణ పథకం మొదలైన వివిధ పథకాల క్రింద ఉన్న ఆర్థిక సహాయాన్ని వారికి అందించడం.
- ★ పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించడం.

వెట్టిచాకిరి నిర్మూలన చట్టం అమలుకు నియమితులైన అధికార్లు :

ఈ చట్టం ప్రకారం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరుగారికి లేక ఆయన ద్వారా నియమితులైన ఏదైనా అధికారికి గానీ పూర్తి అధికారాలు ఉన్నాయి. ఈ అధికార్లు వెట్టిచాకిరికి గురిఅయిన వ్యక్తుల్ని గుర్తించి, వారిని వెట్టి చాకిరి నుంచి విముక్తుల్ని చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

ఈ అధికార్లు తమ పరిధిలో ఎక్కడైనా ఏ వ్యక్తినైనా వెట్టిచాకిరి విధానాన్ని గానీ, బలవంతపు చాకిరి గాని దౌర్జన్యంగా అనుసరిస్తున్నట్లు గుర్తించినట్లైతే, అట్టి విధానాన్ని నిర్మూలించడానికి వారిపై కఠిన చర్యలు తీసుకొనేందుకు పూర్తి అధికారాలు కలిగి ఉంటారు.

**చట్టం అమలు పై నిఘా సంఘాలు**

చట్టాన్ని సక్రమంగా అమలుచేయడానికి రెవిన్యూ డివిజన్ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిఘా పర్యవేక్షణ సంఘాల్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘాలకు వరుసగా రెవిన్యూ డివిజనల్ అధికారి, జిల్లా కలెక్టరు మరియు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

**నిఘా సంఘాల విధులు**

- ★ జిల్లాలో ఏర్పాటైన నిఘా సంఘాలు ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయటానికి, ఆర్థిక మరియు సాంఘీక పరమైన సహాయాన్ని వెట్టిచాకిరి నుండి విముక్తి పొందిన వారికి అందజేయటానికి కలెక్టర్‌కు సలహాలు ఇవ్వటం.
- ★ వాణిజ్య మరియు సహకార బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని అందించటంలో సమన్వయకర్తలుగా వ్యవహరించటం.
- ★ ఈ చట్టప్రకారం గుర్తించిన నేరాలపై నిఘావేసి ఉంచుట.
- ★ వెట్టిచాకిరి బాధితులపై న్యాయస్థానంలో నమోదైన వ్యాజ్యాల విషయంలో తగిన న్యాయసహాయం అందచేయటం.

**వెట్టిచాకిరి బాధితుల్ని గుర్తించడం**

- ★ వెట్టి చాకిరి బాధితులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేలు, దారిద్ర్య రేఖకు దిగువనున్న వ్యక్తుల వివరాల సర్వేలు లేక కార్మిక శాఖ మరియు స్వచ్ఛంద సంస్థలు జరిపిన సర్వేలు ద్వారా తెలుసుకొనవచ్చును.
- ★ కొంత మంది అధికారులను ఒక బృందంగా ఏర్పాటుచేసి, వెట్టి చాకిరి అమలులో ఉన్నట్లుగా ఫిర్యాదు అందినా లేక అనుమానించిన ప్రాంతాలకు వెళ్ళి వారిని గుర్తించవచ్చును.

**షెడ్యూల్డు కులాలు, తెగల చట్టం (అత్యాచార నిరోధక చట్టం) 1989**

మనదేశంలో ఆర్థిక, సామాజికంగా, బలహీన వర్గాలైన కొన్ని కులాలు తెగలు ఉన్నాయి. కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకొని, వారికి తోడ్పడటం కోసం ప్రభుత్వం ఈ కులాలు, తెగలు వారి జాబితా ఒకటి తయారు చేసింది. ఈ జాబితాను షెడ్యూలు అంటారు. ఈ జాబితాలో పేర్కొన్న కులాలు, జాతులనే షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగలు అని అంటారు.

షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందనివారు షెడ్యూల్డుకులాల, తెగలవారి పట్ల అమానుషంగా ప్రవర్తించకుండా, దోపిడీ చేయ్యకుండా,

నిరోధించేందుకు వారికి ప్రత్యేక రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఒక చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టాన్నే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల చట్టం(అత్యాచార నిరోధక చట్టం) 1989 అంటారు.

షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన వారిపై కొన్ని రకాల అత్యాచారాలు జరిగినపుడు ఆ అత్యాచారాన్ని జరిపిన వారిని శిక్షించాలి, జరిమానా వెయ్యాలని చట్టం పేర్కొంది. ఈ అత్యాచార బాధితులకు జరిగిన అన్యాయానికి తగిన నష్ట పరిహారం లభిస్తుంది.

వాస్తవానికి మన దేశానికి 1947 లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, మహాత్మాగాంధీలాంటి మహానీయులు షెడ్యూల్డు కులాల సంక్షేమానికి ఎంతోగానో కృషి చేసినప్పటికీ, ఇంకా పెద్ద కులాల వారు షెడ్యూల్డు కులాలవారిని అంటరానివారిగానే చూస్తున్నారు. వారి పట్ల దుర్మార్గంగా ప్రవరిస్తున్నారు.

కావున భారత ప్రభుత్వము షెడ్యూల్డు కులాల సంక్షేమానికి ఎస్.సి./ఎస్.టి. ల చట్టం (అత్యాచార నిరోధక చట్టం) ఆక్ట్33/ 1989ను రూపొందించింది. బలవంతుల నుండి మరియు ఎస్.సి./ఎస్.టీలకు చెందని వ్యక్తుల నుంచి ఎస్.సి./ ఎస్.టీలకు ప్రత్యేక రక్షణ కల్పించే నిమిత్తం ఈ చట్టం రూపొందించబడినది.

ఒక నేరానికి మాములు చట్టంగా అనగా ఐ.పి.సి.లో ఉండే శిక్షకంటే పై ఎస్./ఎస్.టి.ల చట్టం 1989లో శిక్ష చాలా ఎక్కువగా ఉంటుంది.

ఈ దిగువ పేర్కొనిన చేష్టలను చట్టం, షెడ్యూల్డు కులాలు, తెగల వారిపట్ల అత్యాచారాలుగా పరిగణిస్తుంది.

★ వారిచేత తినడానికి యోగ్యం కానివి లేదా అసహ్యకరమైనవి తినిపించడం లేదా త్రాగించడం.

★ వారి ఇళ్ళ ఆవరణలో మలమూత్రాలను, జంతు కళేబరాలను, చెత్తా చెదారం వెయ్యడం.

★ వారి ఒంటిపై బట్టలు ఊడదియ్యడం, వారి శరీరాలపై, ముఖాలపై రంగు పూయడం, పబ్లిక్ ప్రదేశాలలో వారిని ఊరేగింపుగా త్రిప్పడం.

★ వారి పొలాలను బలవంతంగా ఆక్రమించుకొని సాగుచెయ్యడం.

★ వారికి చెందిన భూమిని అక్రమంగా తమ పేర బదిలీ చేయించుకోవడం లేదా వారిని తమ స్వంత నివేశన స్థలాల నుండి వెళ్ళగొట్టడం.

ఈ ఎస్.సి/ఎస్.టి.ల చట్టం 1989 కింద వచ్చునేరాలన్ని సెషన్స్ కోర్టులో అనగా స్పెషల్ జడ్జిచేత విచారించబడతాయి. మాములు చట్టంలో హత్యానేరం క్రింద అరెస్టు చేయబడిన వ్యక్తి కూడా ముందస్తు బెయిలు పొందవచ్చును.

కాని ఈ ప్రత్యేక చట్టం (పి.ఒ. ఏ.) కింద నేరస్తుడు ముందుస్తు బెయిలు పొందటానికి అనర్హుడు. నేరస్తుడిని కోర్టుకు సరెండర్ చేసిన తరువాతనే అతడు బెయిలు కొరకు వెళ్ళాలి.

అరెస్టు చేయబడిన నేరస్తుడు జైలులో కొంత కాలం గడపకుండా నేరుగా కోర్టు నుండి బెయిలు కోసం వెళ్ళడానికి ఈ చట్టంలో అవకాశంలేదు. ఈ చట్టంలో నేరస్తుడిగా భావించిన వ్యక్తికి చాలా కఠినమైన శిక్ష ఉంటుంది.

షెడ్యూల్డు కులాలు, తెగలకు సంబంధించిన వ్యక్తుల రిపోర్టు ఆధారంగా కేసు రిజిష్టరు చేసికొనటానికి ఎవరైనా పోలీసు ఆఫీసరు అంగీకరించనట్లయితే అతను కూడా ఈ చట్టం క్రింద శిక్షకు అర్హుడౌతాడు. కనుక బాధితులు తమపై అత్యాచారాలు జరిగినపుడు ఈ చట్టాన్ని ఉపయోగించుకోవాలి.

**అంటరానితనం అమానుషం**

ప్రతి మనిషి తోటి మనిషిని గౌరవించినపుడే దేశం అభివృద్ధి చెందుతుంది అనడంలో ఎట్టి సందేహం లేదు. ప్రభుత్వం దళితుల రక్షణ కొరకు 1955 పౌరహక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించినది. దీని ప్రకారం ఒక వ్యక్తి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని కుల వివక్షతను పాటించడం నేరం.

అస్పృశ్యత కారణంపై ఏ వ్యక్తిచేతనైనా పాకీపని, జంతు చర్మాలు వలుచుట మొదలైన పనులను బలవంతంగా చేయించడం నేరమౌతుంది.

ఒక వ్యక్తికి వస్తువులు విక్రయించడంలో వివక్షత చూపించడం, హోటళ్ళు, దుకాణాలు, వినోద స్థలాల్లో ప్రవేశాన్ని నిరోధించడం లేదా ప్రత్యేకంగా గ్లాసులు, పాత్రలు ఒక కులం వారికి కేటాయించడం, కొన్ని కులాల వారికి యితర సామాన్య జనులు ఉపయోగించే చెరువులు, బావులు, దహన వాటికలు, రోడ్లు, విహార స్థలాల్లో ప్రవేశాన్ని నిషేధించడం, నిరోధించడం, దేవాలయాలు, పాఠశాలలలు మొదలైన చోట్ల ప్రవేశించటానికి దళితులనే కారణంతో నిషేధించడం, లాండ్రీ, క్షౌరశాలల్లో దళితులపట్ల వివక్షత చూపడం వారిని అవమానపర్చడం అంటరానివారుగా చూపటం నేరమౌతుంది.

మౌఖికంగాగాని, వ్రాతపూర్వకంగాని, మాటల ద్వారాగాని, సైగల ద్వారాగాని అస్పృశ్యతను పాటించినా, లేక ప్రోత్సహించినా, చట్టరీత్యా శిక్షించదగ్గ నేరాలు.

మనమందరం అంటరానితనం అమానుషం అని గుర్తించి దళితుల పై ఎట్టి వివక్షత చూపకుండా కలిసిమెలసి సహజీవనం సాగించ వలసిన అవశ్యకత ఎంతైనా వుంది. అప్పుడే సమసమాజ స్థాపనకు మార్గం ఏర్పడుతుంది.

సాంఘీక సంక్షేమశాఖ ప్రభుత్వ ఉత్తర్వు నెం. 3 తేది:16-1-96 ప్రకారంగా తేది 3-3-95 నుంచి ప్రభుత్వం బాధితులకు పునరావాసం మరియు తగు ఆర్థిక సహాయం నేరాన్ని బట్టి మంజూరు చేస్తారు.

ఈ చట్టాలు సమర్థవంతంగా అమలు చేయటం ద్వారా వీరి అభివృద్ధిని ముందుకు నడిపించవచ్చు.

*-సిఎంపి*

# ఆంధ్రరాష్ట్రంలో 'మిషన్ మోడ్' అమలు

**రాష్ట్ర సదస్సుకు తొలిసారి వేదికగా విజయవాడలో 13 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సదస్సును నిర్వహించారు. జూన్ 8వ తేదీన కృష్ణాతీరంలో చంద్రబాబు, ఆయన మంత్రి మండలి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తిరిగి సరిగ్గా, రెండు నెలల్లో ఆగస్టు 7వ తేదీన విజయవాడలో తన ప్రభుత్వ ఐదేళ్ల పాలనా ప్రాధాన్యతలతో ఆయన ప్రజల ముందుకు వచ్చినట్లయింది. కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు తన ప్రారంభోపన్యాసంలో ప్రభుత్వ పాలనపై దాదాపు గంటపాటు అధికారులకు ఉద్దేశ్యాలను స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి కె.ఇ. కృష్ణమూర్తి, చీఫ్‌సెక్రటరీ ఐ.వి. కృష్ణారావు, 13 జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర మంత్రులు, అన్ని ప్రభుత్వ శాఖల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కమీషనర్లు, ముఖ్యమంత్రి సలహాదారులు పాల్గొన్నారు.**

ఎపి రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఏడు ప్రాధన్యతా రంగాలను గుర్తించి వాటిని గతంలో కంటే భిన్నంగా ఉద్యమ తరహాలో (మిషన్ మోడ్) అమలు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి ఎపి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ఏడు మిషన్లకూ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. వాటిలో మొదటిది... జిల్లా స్థాయిలో అమలుచేసే ప్రాథమిక రంగ మిషన్, ఉత్పాదకతను పెంచుకోవడం లక్ష్యంగా సాగే ఈ రంగంలో సూక్ష్మ సాగు, వాణిజ్య కేంద్రిత వ్యవసాయం, అత్యాధునిక సేద్య పద్ధతుల వినిమయం ఉంటాయి. దీనికి వ్యవసాయ మంత్రి ఛైర్మన్‌గా, పరిశ్రమలు ముఖ్యకార్యదర్శి మిషన్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. మూడోది మౌలిక వసతుల రంగం. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పౌరవసతుల కల్పన (లాజిస్టిక్స్). పారిశ్రామిక విధానంపై పునరాలోచన. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం విధానం అమలుకు చట్టబద్ధత, అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతుల కల్పన, కొత్తగా వాణిజ్యాన్ని ప్రారంభించడానికి అనువైన వాతావరణాన్ని కల్పించడం.. దీని ప్రధాన లక్ష్యం.. ఈ మిషన్‌కు రోడ్లు భవనాలశాఖ మంత్రి వైస్‌ఛైర్మన్‌గా, పరిశ్రమల మౌలిక వసతుల ప్రిన్సిపల్ సెక్రటరీ మిషన్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. నాలుగవది.. రాష్ట్రస్థాయిలో అమలుచేసే సేవారంగం మిషన్ ఉపాధిరంగ అవకాశాలను పెంచడం ద్వారా జి.ఎస్.డి.పి. గ్రేడు పెంచడం లక్ష్యం. ఇందుకోసం ఐటిఐఆర్, ఐటి రీజన్లు, ఐటిఇఎస్ రీజన్ల స్థాపన, మార్కెట్లు గిడ్డంగుల వసతి నిర్మాణం, రవాణా అనుబంధ సేవలు, హోటళ్లు, రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్‌రంగం, పర్యాటకరంగం, పర్యాటకరంగ వినిమయం ఉంటాయి. దీనికి డిప్యూటీ ఛైర్మన్‌గా స్టేట్ ప్లానింగ్ బోర్డు, వైస్ ఛైర్మన్‌గా స్పెషల్ చీఫ్ సెక్రటరీ టూరిజమ్ మిషన్ వ్యవహరిస్తారు. ఐదవది పట్టణాభివృద్ధిరంగం, పట్టణ ప్రాంత సవాళ్లను స్వీకరించడం, 3 మెగా సిటీల నిర్మాణం, 12 పట్టణాలకు నగరస్థాయి, రానున్న 20 ఏళ్లలో 664 మండలాలకు నగర స్థాయి కల్పించడం, వ్యర్థజలాల వినిమయానికి శుద్ధీకరణకు యాజమాన్య వ్యవస్థ, మౌలికవసతుల నిర్వహణ, మాస్టర్ ప్లానింగ్, ఆదాయం పెంపు, ఆపరేషన్ మెయింటెన్స్ ఉంటాయి. దీనికి - మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వైస్ ఛైర్మన్‌గాను, మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సెక్రటరీగాను వ్యవహరిస్తారు. ఆరవది నైపుణ్యవృద్ధి (స్కిల్ డవలప్‌మెంట్). ఇందులో పరిశ్రమలతో అనుసంధానం, ఉద్యోగ అన్వేషణలో ఉన్న వర్గాలకు అందుబాటు, విద్యా ప్రమాణాలు, సంస్థాగత అందుబాటు, సాఫ్ట్ స్కిల్స్ వృద్ధి, నైపుణ్యత లోపాల భర్తీ, ఉద్యోగ కల్పనకు తోడ్పాటు, నాలెడ్జ్ మేనేజ్‌మెంట్, దీనికి-మానవ వనరులశాఖ మంత్రి వైస్‌ఛైర్‌పర్సన్‌గాను, ప్రిన్సిపల్ సెక్రటరీ హెచ్‌ఆర్‌డి మిషన్ సెక్రటరీగాను ఉంటారు. ఏడవది సామాజిక సాధికారత మిషన్. ఇందులో స్పష్టమైన దీర్ఘకాలిక మెరుగుదలకోసం తీసుకు రావాల్సినరంగాలను గుర్తిస్తారు. ఆరోగ్యం, స్త్రీ,శిశు సంక్షేమం, విద్య, త్రాగునీరు, పారిశుద్ధ్యం, గ్రామీణ మౌలిక వసతుల కల్పన, గ్రామీణ ప్రాంతాల్లో సెర్ఫ్, పట్టణ ప్రాంతాల్లో మెప్మా పర్యవేక్షణలో ఉన్న స్వయం సహాయకం బృందాలు మార్కెట్ ఆధారిత వృద్ధిని గరిష్ట స్థాయిలో వినియోగించుకుంటూ వ్యక్తిగత జీవన ప్రమాణాలను ఆదాయ వనరులను పెంచుకోవడం. దీనికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వైస్‌ఛైర్‌పర్సన్‌గాను, ప్రిన్సిపల్ సెక్రటరీ హెల్త్‌మిషన్ సెక్రటరీగాను వ్యవహరిస్తారు. ఈ ఏడు మిషన్లకు సంబంధిత రంగాల నుంచి ఎంపిక చేసిన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నిపుణులను, ప్రముఖులను సభ్యులుగా తీసుకుంటారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో కూడిన బృందం ఈ మిషన్లకు సలహా మండలిగా పనిచేస్తారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొని ఏడు మిషన్లపై చర్చించారు.

**- సి.ఎం.పి.**

# 21వ శతాబ్దంలో సాంఘిక సమస్యలు

**21వ శతాబ్దంలో సాంఘిక పక్షవాదన - ఎదురయ్యే సమస్యలు, అవకాశాలు, 29వ జనవరి 1997లో వాలంటరీ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా న్యూఢిల్లీ. (Voluntaly Action Network India, New Delhi), నేషనల్ సెంటర్ ఫర్ అడ్వొకెసీ స్టడీస్ - పూనా, (National Centre for advocacy Studies - Pune) ఇండియా అడ్వొకెసీ ఇనిషియేటివ్ - న్యూఢిల్లీ (India Advocacy Initiative - New Delhi) నిర్వహించిన సమావేశంలో రచయిత ఉపన్యాస అంశం.**

ఈ పత్రంలో సాంఘిక వాదనకు అనుకూలమైన ప్రజాస్వామ్య ప్రక్రియకు సంబంధించిన అంశాలు చెప్పడం జరుగుతుంది. రాజ్యసభ సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన అనుభవం మూలంగా రాజ్యసభలో సభ్యులు తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాంఘికపరమైన వాదనను ఎలా కొనసాగిస్తారో చూసే అవకాశం నాకు లభించింది. సభలో టేబుల్ వద్ద కూర్చొని పార్లమెంటరీ ప్రక్రియద్వారా పంపిణీ న్యాయాన్ని సభ్యులు ఏ విధంగా పాటిస్తారో చూడటం జరిగింది. సాంఘిక న్యాయాన్ని గురించి మాట్లాడినప్పుడు ఏదైనా ఒక ప్రభుత్వేతర సంస్థ (NGO) ద్వారా గాని ఏదైనా ప్రజాశేయస్సు వ్యాజ్యం ద్వారా గాని (PIL) సంఘంలోని పలుకుబడిగల వ్యక్తులు చొరవ తీసుకొని సాంఘిక సమస్యల గురించి మాట్లాడినప్పుడు అందరికీ తెలుస్తుంది.

కాని సభలోని సభ్యులు సాంఘిక న్యాయం గురించి మాట్లాడినప్పుడు, సమతను, సమానత్వాన్ని కాపాడటానికి ప్రయత్నాలు చేసినప్పుడు అవి చాలా తక్కువ మందికి తెలుస్తాయి. నేను పార్లమెంటు సభ్యుల పాత్రను గురించి, అందులోని పార్లమెంటు లోపలి వారి పాత్ర గురించి చెప్పదలిచాను. పార్లమెంటరీ ప్రక్రియలవల్ల సభ్యులకు ప్రజాశేయస్సుకు సంబంధించిన, ప్రభుత్వం అత్యవసరంగా చర్యలు తీసుకోవలసిన అంశాల గురించి చర్చించడానికి తగిన అవకాశం దొరుకుతుంది. ప్రశ్నలు అడగడం ద్వారా - మౌఖిక, లిఖిత పూర్వక స్వల్పకాల నోటీస్ ప్రశ్నలు - ప్రజా శ్రేయస్సుకు సంబంధించిన విషయాలను కాల్ అటెన్షన్, (Calling Attention), స్వల్పకాలిక చర్యలు, (Short duration), ప్రత్యేక దృష్టికేంద్రీకరణ (Special Attention), మొదలైన వాటి ద్వారా లేవదీస్తూ సాంఘిక సమస్యల పట్ల సభ్యులు తమ శ్రద్ధను లేదా చింతను తెలియచేయవచ్చు.

కొన్ని సమయాలలో ఏదైనా విషయంపై సత్వరమైన, కచ్చితమైన చర్యలను కోరుతూ బిల్లులను లేదా తీర్మానాలను ప్రవేశపెట్టవచ్చు. సాంఘిక సంక్షేమం పట్ల సాంఘిక న్యాయం పట్ల సభ్యుల శ్రద్ధ, కార్యకలాపాలు వారు ప్రవేశపెట్టిన ప్రత్యేక దృష్టికేంద్రీకరణ తీర్మానాలను (Special Attention motion) బట్టి తెలుస్తుంది. అవి :షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలవారికి జరిగిన అన్యాయం పట్ల జరిగిన దురాగతాలకు సంబంధించినవి, బాల కార్మికుల పద్ధతి నిర్మూలనకు సంబంధిచినవి, మైనర్ బాలికలు లైంగిక పీడనానికి గురికాకుండా కాపాడే విషయాలు, మహిళలపై జరిగిన దురాగతాలను రాయడంలో వినియోగించే భాషలో మార్పు రావలసిన విషయాలు పార్లమెంటులోనూ, రాష్ట్ర శాసనసభలలోనూ మహిళా రిజర్వేషన్‌ల గురించి విద్యార్థులు జరిపిన ఆందోళన, ఢిల్లీలో వాయు కాలుష్యం, సత్వర కాలుష్యనియంత్రణ చర్యలు మొదలైనవాటికి సంబంధించి ప్రవేశపెట్టిన తీర్మానాలు, దృష్టి కేంద్రీకరణ ప్రక్రియ ద్వారా సభ్యులు ఎన్నో ముఖ్యమైన విషయాలను లేవనెత్తడం జరిగింది. గత సంవత్సరం ఒక సభ్యుడు దృష్టి కేంద్రీకరణ పిలుపు ద్వారా వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణకోసం, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకోసం శాసనం చేయవలసిన అవసరం గురించి కేంద్రకార్మిక శాఖమంత్రిని దృష్టి పెట్టవలసిందిగా అడగటం, అదే విధంగా సభ్యుల ప్రైవేట్ బిల్లును ప్రవేశపెడుతూ కొందరు సభ్యులు నిరుద్యోగ సమస్య నిర్మూలనకు, బాలల శ్రేయస్సుకు, బిక్షుక వృత్తి నిర్మూలనకు బిల్లులు ప్రవేశపెట్టడం దీనికి ఉదాహరణ.

సభ్యులు ప్రైవేట్‌గా ప్రవేశపెట్టిన బిల్లులో ముఖ్యమైనది వేశ్యలకు పుట్టిన పిల్లల బాగోగులను చూడటానికి సంబంధించినది, జైలులో ఉన్న మతిస్థిమితం లేని మహిళలకు సంబంధించినది.

సభ్యులు ప్రైవేట్‌గా ప్రవేశపెట్టిన మరొక బిల్లు వృద్ధులకు సంబంధించినది. సభ్యులు ప్రైవేట్‌గా ప్రవేశపెట్టిన మరికొన్ని బిల్లుల : ఆడ పిల్లల (సమాన శ్రద్ధ, నిర్బంధ విద్య, ఇతర సంక్షేమ చర్యలు), బిల్లు, బాల బానిసల (రద్దు, పునరావాసం), ఎయిడ్స్ బాధిత స్త్రీల మానవతా దృక్పథం వైద్య సహాయం బిల్లు షెడ్యూల్డ్ కులాలు, తెగలు (దౌర్జన్యాల నిరోధం) సవరణ బిల్లు, మహిళల బిల్లు (దేశ పాలనలో సమాన భాగస్వామ్యం) మాతృదేవికి తల్లిదండ్రుల గుర్తింపులో సమానహోదా బిల్లు, ఇంటి పనిమనిషి బిల్లు (సర్వీస్ కండిషన్‌లు,

మానవతా దృక్పథం ఇంకా ఇతర సంక్షేమ చర్యలు) బహిరంగ ప్రదేశాలలో మహిళలు, బాలికలపై అత్యాచారం జరపకుండా నిరోధించే బిల్లు మొదలైనవి. ఇంతవరకు 14 మంది ప్రైవేట్ సభ్యుల బిల్లుల మాత్రమే నియత శాసనాత్మక పుస్తకం (Statute Book) లో చేరాయి. చాలా మంది సభ్యుల ప్రైవేట్ బిల్లులు చట్టరూపం, దాల్చకపోవచ్చు కాని అవి ప్రజల సహకారం పొందడంలో విజయవంతం అయ్యాయి. ప్రైవేట్ సభ్యుల బిల్లులగానే సభ్యులు ప్రైవేట్‌గా ప్రవేశపెట్టిన తీర్మానాలు కూడా ఉన్నాయి. ఇంత వరకు పది సభ్యుల ప్రైవేట్ తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగింది. వీటిలో చివరిది మార్చి 1995లో ప్రవేశపెట్టింది. ఆ తీర్మానం ద్వారా సభ స్త్రీ పట్ల బలాత్కారం, ఉపద్రవం, బంధించడం, అపహరించడం, దౌర్జన్యం మొదలైనవాటి విషయంలో దేశంలో అన్ని ప్రదేశాలలో, ఇంకా పోలీస్ స్టేషన్‌లలో జరిగే వీటి గురించి తమ ఆందోళన తెలపడం జరిగింది.

పార్లమెంట్‌లో కమిటీల ద్వారా ఎంతో పని జరుగుతుంది. ఈ కమిటీలలో సభ్యులకు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేసే అవకాశం లభిస్తుంది. సంఘంలోని బలహీనవర్గాల సంక్షేమం సమకూరే విధానాలను సూచిస్తూ సిఫారసు చేసిన పార్లమెంటరీ కమిటీల నివేదికలెన్నో ఉన్నాయి. కొన్ని సమయాలలో ప్రభుత్వ కార్యక్రమాన్ని గురించి కమిటీలు అధ్యయనం చేస్తాయి. తగిన విమర్శలు కూడా చేస్తాయి. ఇవి కార్యక్రమాన్ని ప్రజానుకూలంగా మార్చే అవకాశం ఉంది. ఈ సందర్భంలో కార్మిక సంక్షేమంపై ఏర్పడిన పార్లమెంటరీ కమిటీ గురించి ప్రస్తావించినట్లయితే షెడ్యూల్డ్ కులాల వారి కోసం కమిటీ చేసిన ప్రత్యేక కార్యక్రమ ప్రణాళిక వారికి ఎంతో ఉపయోగకారిగా మారిన విషయం మనకు కనబడుతుంది. అదేవిధంగా గ్రామీణ ఉపాధికల్పన మంత్రిత్వశాఖ, పేదరిక నిర్మూలన, గ్రామీణ ఉపాధికల్పన మంత్రిత్వశాఖ చేపట్టిన జవహర్ రోజ్‌గార్ యోజన పథకం కింద షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి ఉపాధికల్పన, ఆర్థిక సహాయం అందించే విషయంలో కమిటీ చేసిన సిఫారస్సులు కూడా ఎన్నదగినవి.

ఇవన్నీ చూసినట్లయితే సభ్యులు నిజంగా ప్రజాసంక్షేమం గురించి ఎంతో శ్రద్ధ చూపిస్తున్నట్లు కనబడుతుంది. శాసనసభ్యులు చాలా పరిమిత కాలం పనిచేస్తాయి. జరిగిన సమావేశాల ద్వారా తననుకున్నది సాధించడం ఈ పరిమిత కాలంలో సభ్యులకు సాధ్యంకాదు. ఈ పరిమిత సమయాన్ని సభ్యులందరి మధ్య పంచవలసి ఉంటుంది. కాని సభలోనే కాక సభ బయట కూడా సభ్యులు తలచుకొన్నట్లయితే సంఘ సంక్షేమం గురించి శ్రద్ధ చూపించవచ్చు. పార్లమెంటు సభ్యులు తమ నియోజక వర్గంలోని పనుల గురించి శ్రద్ధ తీసుకొంటారు. కొన్ని సమయాలలో సభ్యుని నియోజక వర్గంలోని ప్రజలు ఎన్నో రకాలైన కోరికలు సభ్యుని ముందుంచవచ్చు. వాటిలో కొన్ని పరస్పర విరుద్ధమైనవి. కూడా కావచ్చు. అయినప్పటికి ఆయన తెలివిగా వీటిలో కొన్నింటిని ఎంచుకొని నెరవేర్చవచ్చు. వీటిలో కొన్ని వందల వంటి ఉపద్రవాలు కూడా కావచ్చు. ఇప్పుడు పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాదేశికాభివృద్ధి కార్యక్రమం (Members of Parliament Local Area Development Programme) అనేది అమలులోకి వచ్చింది. దీని ద్వారా ఒక సభ్యుడు అతని నియోజక వర్గంలో నివసించే ప్రజల అవసరాలను తీర్చే కార్యక్రమాలను నెరవేర్చవచ్చు. పార్లమెంటు సభ్యులు తమ నియోజకర్గం సభ్యులతో ప్రత్యక్ష సంబంధాలు నిర్వహించడమే కాక ప్రతి రోజు వారికి ఎన్నో ఉత్తరాలు కూడా వస్తూ ఉంటాయి. నాకు తెలిసినంతవరకు సభ్యులు తమ నియోజకవర్గంలోని ప్రజల అవసరాలను తీర్చడానికి ఉద్యుక్తులుగా ఉంటారు. సభ్యులు తిరిగి ఎక్కువ ఓట్లతో గెలుపొందాలనుకొంటారు. కాబట్టి తమ నియోజకవర్గంలోని పనులను చాలా సీరియస్‌గా తీసుకొంటారు. తరచుగా ప్రజల సంక్షేమాన్ని గురించి ఆలోచించి సభ్యులు వారు చేసిన దానికి ప్రజల నుంచి గౌరవాన్ని పొందుతారు. కాని కొన్నిసార్లు అన్ని పనులు చేయడం సాధ్యపడకపోవచ్చు.

భవిష్యత్తులో పార్లమెంట్ ఇంకా బలోపేతమై సాంఘిక న్యాయం సాధించడంలో ఒక ఏజంటుగా పనిచేస్తుందని ఆశిస్తున్నాను. ఇది ప్పటికే ప్రజాభిప్రాయం ప్రతిబింబించేదిగా ఉంది. అందువల్ల 21వ శతాబ్దంలో ప్రగతి సాధనలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి దీనినింకా బలోపేతం చేయవలసిన అవసరం ఉంది.

**పి.ఐ.బి.**

## అత్యంత ధనికుల దేశాల్లో భారత్‌కు 8వ స్థానం

అత్యంత ధనవంతులున్న దేశాల్లో ప్రపంచంలో భారత్ 8వ స్థానంలో ఉందని న్యూ వరల్డ్ వెల్త్ అనే సంస్థ తన నివేదికలో వెల్లడించింది. భారత్‌లో 14,800 మంది కుబేరులున్నట్లు తెలిసింది. ఈ నివేదిక ప్రకారం అమెరికా, చైనా, జర్మనీ దేశాలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. 2,700 మంది కుబేరులలో అత్యధిక ధనవంతులున్న తొలి 25 నగరాల్లో ముంబాయికి చోటు దక్కింది. 15,400 మంది ధనవంతులలో హాంకాంగ్ అగ్రస్థానంలో నిలిచింది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు

ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను రచించి అమలుపరుస్తున్నాయి. వీటిలో ముఖ్యమైన పథకాలను గురించి, పథకానికి అర్హతల గురించి, పథకం వలన సమకూరే ప్రయోజనం గురించి. పథక విషయంగా అమలు పరుస్తున్న యంత్రాంగం వంటి వివరాలను తెలుసుకుందాం

| పథకము పేరు | అర్హులు/అర్హతలు | లబ్ధి | అమలుచేయు యంత్రాంగం |
|---|---|---|---|
| 1. మహాత్మాగాంధీ- జాతీయ గ్రామీణ హామీ పథకం (యంజిఎస్ఆర్ఇజిఎస్) | జాబ్‌కార్డ్ కలిగి ఉన్న కుటుంబాలు, కుటుంబ సభ్యులు | నూరు రోజులపని కల్పించడం సమాన పనికి సమాన వేతనం కమ్యూనిటి ఆస్తుల అభివృది మౌళిక వసతుల కల్పన యస్.సి., యస్.టి, చిన్న సన్న కారు రైతుల భూముల అభివృద్ధి, పారిశుద్ధ్య సౌకర్యాల కల్పన మొదలగునవి. | ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామీణాభివృద్ధి శాఖ |
| 2. ఇందిరా ఆవాస్ యోజన | దారిద్ర్య రేఖకుదిగువన ఉండి పక్కా గృహం లేని కుటుంబాలు | రూ. 70,000/- ఆర్థిక సహాయం ఇళ్ళ స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాల మంజూరు మరుగుదొడ్ల సౌకర్యం | వర్క్ ఇన్‌స్పెక్టర్, ఏ.ఇ., గృహ నిర్మాణ శాఖ |
| 3. ప్రధానమంత్రి సడక్ యోజన (పియంజియస్‌వై) | లింకు రోడ్లు లేని గ్రామాలు | గ్రామాల మధ్య లింకు రోడ్ల నిర్మాణం రవాణా సౌకర్యాల మెరుగుదల | |
| 4. రాజీవ్ గాంధీ గ్రామీ విద్యుదీకరణ యోజన (ఆర్.జి.జి.ఇ.వై) | విద్యూదీకరణకు నోచుకోని గ్రామాలు, నిరుపేద యస్.సి., యస్.టి కుటుంబాలు | ట్రాన్స్‌ఫార్మర్లు, స్థంభాలు ఏర్పాటుచేసి విద్యుత్‌ను సరఫరా చేయడం. సబ్సీడీతో సింగిల్ బల్బు కనెక్షను, మీటర్ల సరఫరా | విద్యుత్ శాఖ |
| 5. జాతీయ సాంఘీక భద్రతా కార్యక్రమాలు -పెన్షన్‌లు(యస్.యస్. యస్.పి) | 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు, నిరాధారమైన వితంతువులు (18-60 సం.రా మధ్యగల), 40%పైబడి అంగవైకల్యం గల వికలాంగులు, వృద్ధ చేనేత కార్మికులు | వృద్ధులు, వితంతువులకు ప్రతినెలా 200రూ. వికలాంగులకు ప్రతినెలా 500 రూ. | |
| 6. సర్వశిక్షా అభియాన్ | 6-14 సం.రాల లోపు పిల్లలకు తప్పనిసరి ప్రాథమిక విద్య | ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికవసతుల కల్పన ఉచిత విద్య ఉచిత యూని ఫారాలు ఉచిత పాఠ్యపుస్తకాలు | |
| 7. జాతీయగ్రామీణ మిషన్ (యస్.ఆర్.హెచ్.యం.) | గ్రామీణ ప్రజలు | ఉచిత యునాని (ఇంగ్లీషు), ఆయుర్వేద వైద్యం ప్రసవ సమయంలో, ప్రసవానంతరం వైద్యసేవలు- వైద్య పరీక్షలు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ, ఇమ్యునైజేషన్, రవాణా సదుపాయం, ప్రసవం, జననీ సురక్షా యోజన క్రింద వెయ్యి రూ. పుట్టిన బిడ్డ సంరక్షణకు కిట్టు మొదలగునవి వ్యాధి నిరోధక టీకాలు | వైద్య ఆరోగ్య శాఖ |
| 8. సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమం | 0-6 సంవత్సరాలలోపు పిల్లలు 11-18 సంవత్సరాల మధ్య | గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, 6 నెలల నుండి 6సంవత్సరాల లోపు చిన్నారులకు | మహిళా శిశు సంక్షేమ శాఖ |

| | | | |
|---|---|---|---|
| (ఐ.సి.డి.యస్) | వయస్సు గల బాలికలు (కిశోర) గర్భిణీ స్త్రీలు బాలింతలు | అనుబంధ పోషకాహార పంపిణీ 3-6 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య కిశోర బాలికలకు అనుబంధ పోషకాహారం (సబల కార్యక్రమంలో) కిశోర బాలికలకు ఆరోగ్య, జీవన నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన విద్య చైల్డ్‌లైన్-1098టోల్‌ఫ్రీ నెం. (పిల్లల సంరక్షణ, హక్కుల పరిరక్షణకు) పిల్ల దత్తత, అనాధ లేదా నిరాధరణకు గురైన పిల్లల సంరక్షణ | |
| 9. జాతీయ గ్రామీణో పాధుల మిషన్ | నిరుద్యోగ గ్రామీణ యువతీ యువకులు | సామార్థ్యాల మెరుగుదలకు కావలసిన శిక్షణ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉపాధి అవకాశాలను తెలియజేయడం, ఉపాధి కల్పనకు తోడ్పడడం. | గ్రామీణాభివృద్ధి శాఖ |
| 10. అమ్మ హస్తం | తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్క కుటుంబం | కిలో కందిపప్పు, ఒకలీటరు పామాయిల్ కిలో గోధుమపిండి, కిలో గోధుమలు, అరకిలో చక్కెర, కిలో ఉప్పు, అరకిలో మిర్చి పొడరు, అరకిలోచింతపండు, వందగ్రాముల పసుపు ఈ పథకం ద్వారా అందజేస్తారు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పేదలకు ఆకలి దూరం చేయటం | రెవెన్యూ శాఖ |
| 11. అమృత హస్తం | గర్భిణీలు, బాలింత (102 ఐసిడియస్ ప్రాజెక్ట్ ప్రాంతాలలో మాత్రమే) | ఒక పూట పూర్తి భోజనం (రోజుకు 15 రూపాయల విలువ గల భోజనం) | స్వయం సహాయక సంఘాలు, గ్రామీణాభివృద్ధి శాఖ |
| 12. బంగారు తల్లి | మే ఒకటి 2013 తర్వాత పుట్టిన ఆడపిల్లలందరూ | పుట్టిన వెంటనే రూ. 2,500/- మొదటి, రెండవ పుట్టిన రోజులకు రూ. 1,000/- మూడు, నాల్గు, ఐదవ పుట్టినరోజులకు రూ. 1,500/-, 6-10 సంవత్సరాల మధ్య వయస్సు (అనగా 1-5 తరగతులకు వరకు) సంవత్సరానికి రూ.2,000/-, 9-10 తరగతులకు సంవత్సరానికి రూ. 3,000/-, ఇంటర్మీడియేట్ లో సంవత్సరానికి రూ.3,500/- డిగ్రీలో సంవత్సరానికి రూ. 4,000/- 21 సంవత్సరాలు నిండిన తర్వాత ఇంటర్ పూర్తయితే రూ. 50,000/-, డిగ్రీ పూర్తయితే రూ. లక్ష | మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘీక సంక్షేమ శాఖలు |
| 13. సబల (రాజీవ్‌గాంధీ కిశోర బాలికల సాధికారికత పథకం | 7 జిల్లాలోని (చిత్తూరు, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, అనంతపురం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ మరియు హైదరరాబాద్) 11 నుండి 18 సం.రాల మధ్య వయస్సు గల బాలికలు | ఆరోగ్యవిద్య జీవనోపాదుల శిక్షణ అనుబంధ పోషకాహారం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు పెరుగుదల నమోదు వారి సహకారంతో చేయటం | అంగన్‌వాడీ కార్యకర్త, మహిళా శిశు సంక్షేమ శాఖ వారు, వైద్య మరియు ఆరోగ్య శాఖ |
| 14. జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకం | త్రాగునీటి సౌకర్యం పూర్తిగా లేదా పాక్షికంగా పాక్షికంగా లేని గ్రామపంచాయతీలు, అందలి గ్రామాలు | ఒక్కో వ్యక్తికి రోజుకు 40 లీటర్ల సురక్షిత త్రాగునీటి సరఫరా, త్రాగునీటి వనరుల సుస్థిరత, త్రాగునీటి నాణ్యతా-పరీక్షలు కలుషిత నీరు ఉన్న గ్రామాలకు ఇతర | గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ (ఆర్.డబ్ల్యు. యస్.యస్.) |

| | | | |
|---|---|---|---|
| | | వనరులను గుర్తించి త్రాగునీటి సరఫరా మొదలగునవి. | |
| 15. మధ్యాహ్న భోజన పథకం | ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న బాలబాలికలు | మధ్యాహ్న భోజనం పాఠశాలల్లో ఉచితంగా అందించడం | స్వయం సహాయక సంఘాలు, స్కూలు హెడ్‌మాస్టరు ఉమ్మడిగా విద్యాశాఖ |
| 16. సాక్షరభారత్ | వయోజన నిరక్షరాస్యులు (18-50 సంవత్సరాలలోపు వయస్సు గల) | అక్షరాస్యత - నిరంతర విద్య నైపుణ్యాభివృద్ధి | గ్రామపంచాయతీ స్కూలు హెడ్‌మాస్టరు ఉమ్మడిగా విద్యాశాఖ |
| 17. రాజీవ్ గాంధీ పంచాయతీ స్వశక్తీకరణ అభియాన్ | స్థానిక సంస్థలు | పంచాయతీరాజ్ సంస్థల ప్రతినిధులకు సామర్థ్యాల పెంపుదల అధికారాల బదిలీ ప్రణాళికలను సమర్థవంతంగా తయారుచేసేలా చూడడం పంచాయతీల పరిపుష్టికి నిధులబదిలీ | పంచాయతీ రాజ్ శాఖ (కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు) |
| 18. రాష్ట్రీయ కృషి వికాస యోజన | చిన్న సన్న కారు రైతులు | మొత్తం 16 శాఖలకు సంబంధించిన వ్యవహారాలు ఈ పథకం క్రింద లబ్ది పొంద వచ్చు (వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్థక, పట్టు, పాడి, పౌల్ట్రీ మొదలగునవి) | వ్యవసాయ శాఖ ఇతర శాఖల అనుబంధంతో |
| 19. నిర్మల్ భారత్ అభియాన్ | వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ విషయంగా మరుగుదొడ్డి సౌకర్యం లేని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు మరియు క్రింది కేటగిరీలకు చెందిన దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న కుటుంబాలు<br>- ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలు<br>- చిన్న, సన్నకారు రైతులు<br>- భూమిలేని కూలీలు | వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం<br>రూ. 4,600/-ప్రోత్సాహకం<br>రూ.4,500/- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద వేతనం చెల్లింపు<br>రూ. 900/- లబ్దిదారుని వాటా వెరసి ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి అంచనా వ్యయం రూ. 10,000/- | గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ (ఆర్.డబ్ల్యు.యస్.యస్.) మరియు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం. |
| 19. నిర్మల్ భారత్ అభియాన్ | - మహిళగృహ యజమానిగా ఉన్న కుటుంబాలు<br>- అంగవైకల్యం గల వ్యక్తులు గల కుటుంబాలు మరియు ఇతరు<br>వ్యవస్థాగత మరుగుదొడ్ల నిర్మాణ విషయంగా అసలు మరుగుదొడ్లు లేని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు విద్యార్థుల సంఖ్యకు సరిపడా వసతులు లేని పాఠశాలలు పబ్లిక్ ప్రదేశాలైన, బస్టాండ్‌లు, సంతలు,నాలుగు కూడళ్ళ ప్రాంతాలు, మార్కెట్లలో మరుగుదొడ్లు అందుబాటులో లేనప్పుడు<br>ద్రవ, ఘన వ్యర్థ నిర్వహణ విషయంగా నూటికి నూరు శాతం బహిరంగ మలవిసర్జన నిర్మూలన జరిగిన గ్రామ పంచాయతీలు | వ్యవస్థాగత మరుగుదొడ్ల నిర్మాణం పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణం: యూనిట్ విలువ రూ. 35,000/- అంగన్‌వాడీ మరుగుదొడ్ల నిర్మాణం: యూనిట్ విలువ రూ. 8,000/-<br>కమ్యూనిటీ టాయిలెట్ల రూ. 2 లక్షల వరకు<br>పారిశుద్ధ్య వస్తు విక్రయ కేంద్రాలు<br>ద్రవ, ఘన వ్యర్థ నిర్వహణ<br>జనాభా ప్రాతిపదికన రూ. 7 లక్షల నుండి 20 లక్షల వరకు | |

# సామాజిక తనిఖీ - మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం - జాతీయ వర్క్ షాప్ ప్రారంభం

సామాజిక తనిఖీ పారదర్శకతతో నిర్వహించి ప్రజలకు మేలు చేకూర్చు లాగున చేయాలి. సామాజిక తనిఖీ ప్రజలే నిజ నిర్ధారణ చేస్తారు జవాబుదారీ తనంను మరింతగా పెంచాల్సిన అవసరం ఉంటుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి శ్రీ విజయానంద్ అన్నారు. ఆయన తేది. 23.8.2014 న ఎ.ఎం.ఆర్ - అపార్డులో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీపై ఐదురోజుల వర్క్‌షాప్‌లో మాట్లాడుతూ జవాబుదారీ తనంను అధికారులు పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జవాబుదారీతనం అనేక రకాలుగా పనిచేస్తుందని వ్యవస్థపరమైన జవాబుదారితనం, అడ్మినిస్ట్రేటివ్ జవాబుదారీతనం, ఆర్థిక పరమైన, న్యాయపరమైన, లెక్కలుపరంగా, శాసనపరమైన ప్రజాస్వామిక జవాబుదారీతనం, నైతిక, సాంఘిక వ్యక్తిగత జవాబుదారితనంతో పనిచేస్తూ విలువలను పెంచాలని, అవి సామాజిక తనిఖిలో భాగంగా పరిగణించి బాధ్యత యుతంగా పని చేయాలని సూచించారు. సామాజిక నిజాయితీ తత్వంను అవలంబిస్తూ చేసే పనిని చిత్త శుద్ధితో పని చేయించెలా చూడాలి అన్నారు. సామాజిక తనిఖిలో భిన్న దృక్పధాలు ఉండాలని అన్నారు.

సామాజిక తనిఖీ క్రమానుగతంగా అభివృద్ధి చెందినదని చెబుతూ నిర్ణయాలలో నిజాయితీగా తీసుకొని వాటి ప్రజాలందరికి సంక్షేమం కొరకు పనిచేయవలయునని ఆయన అన్నాను.

అకౌంట్‌బిలిటి పారదర్శకతంగాను, లక్ష్యంతో కూడినదై ప్రజల భాగస్వామ్యంతో జరుగువలెనని విజయానంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో శశిభూషణ్ ఐ.ఎ.ఎస్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

- సి.ఎం.పి.

# ఎ.ఎం.ఆర్ - అపార్డ్ నందు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం పై ఒక రోజు వర్క్‌షాప్



తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ చట్టం పై తేది. 22.8.2014 న వర్క్ షాప్‌ను ఎ.ఎం.ఆర్ - అపార్డు కమీషనర్ & ప్రిన్సిపల్ సెక్రటరీ పంచాయతీరాజ్ శాఖ జె. రేమండ్ పీటర్ ఐ.ఎ.ఎస్ ఈరోజు ప్రారంభించి ప్రసంగించారు. ఈ వర్క్‌షాప్ యొక్క ముఖ్యోద్దేశ్యం పంచాయతీరాజ్‌శాఖలోని సంస్థలను ఏ విధంగా బలపరచాలి, అందుకు రాజ్యాంగలోని స్థానిక ప్రభుత్వ విభాగాలను ఏ విధంగా పని చేయునట్లు చూడాలనే అంశాలను పిఆర్ఐ శాఖల ప్రజాప్రతినిధులు, గ్రామసర్పంచులు, మండల పరిషత్ అధ్యక్షులు, ఎం.పి.టిసిలు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, జిల్లా ముఖ్యకార్యనిర్వహణాధికారులు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు (డిపిఓ) పంచాయతీ సెక్రటరీలు, ఎం.పి, డి.ఓలు అభిప్రాయాలను సేకరించి రాబోయే తెలంగాణా పంచాయతీరాజ్ చట్టంనందు చేర్చేందుకు కావలసిన అభిప్రాయాలను, గ్రాస్‌రూట్ అప్రోచ్ ద్వార ప్రిన్సిపల్ కార్యదర్శి రేమండ్ పీటర్ ఎంతో శ్రద్ధతో ఫీడ్ బ్యాక్‌ను సేకరించారు.

ఇందులో మన ఊరు-మన ప్రణాళికను ప్రశంశించారు. ప్రజాప్రతినిధులు ఆ ఫీడ్ బ్యాక్‌ను క్రోడీకరించి అందుకావలసిన అంశాలను మరింత పదునును పిఆర్ఐ చట్టంకు కలిగించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ఒకరోజు వర్క్‌షాప్‌ను ఎ.ఎం.ఆర్ అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఇందులో పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీ కమీషనర్ రామారావు, 10 జిల్లాల నుండి పంచాయతీ సర్పంచ్‌లు, సెక్రటరీలు, యం.పి.టి.సి లు, యం.పి.పిలు, జడ్.పి.సి. లు, 4 జడ్‌పి ఛైర్మన్లు ఈ వర్క్స్ షాప్ నందు పాల్గొని, తమ తమ అభిప్రాయాలను అందించారు.

- సి.ఎం.పి.

# గ్రామ నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ విధులు మరియు బాధ్యతలు

- **గ్రామంలోని పారిశుద్ధ్యం మరియు మంచినీటి సరఫరా పథకములు యొక్క నిర్వహణ బాధ్యతలను సక్రమంగా, పరిశుభ్రంగా నిర్వహించుకునే విధంగా కమిటీ సభ్యులు ప్లాన్ చేసుకొనవలెను.**
- గ్రామపంచాయతీ పరిధిలో గల మంచి నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య పథకాలు అన్నింటిని పర్యవేక్షించవలెను.
- గ్రామపంచాయతీలో ప్రజలందరికి, పాఠశాలయందు, అంగన్‌వాడి కేంద్రాలలో మరియు ప్రజా ఆరోగ్య కేంద్రాలలో ఎల్లవేళల స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవాలి. వర్షపు నీటిని మరియు వర్షాకాలము నందు భూమి మీద పారు నీటిని భూమిలో ఇంకించే విధంగా భూగర్భ జలాల అభివృద్ధికి కృషి చేయాలి.
- మంచినీటి సరఫరాలపై నెలసరి రేటును నిర్ణయించి మంచినీటి బిల్లులు వసూలు చేయుటకు కమిటీ తీర్మానం చేయవలెను.
- కమిటీ పేరుమీద బ్యాంకులో ప్రత్యేక ఖాతాను (ఉమ్మడి ఖాతా) తెరచి మంచినీటి సరఫరా ద్వారా వచ్చిన నగదును ఆ ఖాతాలో జమ చేయవలెను.
- త్రాగునీటి సరఫరా మరియు వినియోగంలో పొదుపు పాటించవలెను.
- లావాదేవిలన్నియు పారదర్శకంగా వుండాలి.
- గ్రామంలోని ప్రతి కుటుంబం వారు తప్పని సరిగా మరుగుదొడ్లను నిర్మించుకొనే విధంగా మరియు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాలలో వున్న బాలబాలికలందరు విధిగా మరుగుదొడ్లను వాడుకొనే విధంగా ప్రోత్సహించవలెను. దీని వల్ల గ్రామంమంతయు పరిశుభ్రంగా వుండి, ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుంది.
- కమిటీ యొక్క ఖర్చులను మరియు బ్యాంకు ఖాతాను సక్రమంగా నిర్వహించి ఆ వివరములను గ్రామసభ ద్వారా గ్రామస్థులకు తెలియజేయవలెను.
- ప్రతి నెల 1, 11, 21 తేదీలలో మంచినీటి ట్యాంకును శుభ్రపరిచి పరిసరాల పరిశుభ్రతకు చర్య తీసుకొనవలయును.
- ప్రతి రోజు నీటి సరఫరా చేయు ముందు నీటిలో విధిగా తగు మోతాదులో క్లోరిన్ కలుపుటకు చర్యలు తీసుకొనవలెను.

**పారిశుద్ధ్య లోపానికి కారణాలు - పరిష్కార మార్గాలు**

| వ.నెం. | పారిశుద్ధ్య లోపానికి కారణాలు | పరిష్కార మార్గం |
|---|---|---|
| 1. | మురుగు కాలువల నిర్మాణం క్రమబద్ధంగా లేకపోవడం. ప్రతి ఇంటికి ఒక సోక్‌పిట్ ఉదా: గంగదేవిపల్లి | మురుగు కాల్వలు నాణ్యతతో కూడినవై యుండి ప్రతి కాలనీకి లింకు ఉండేలా మరియు ఊరి బయటకు మురుగనీరు చేరేలా నిర్మించాలి. |
| 2. | ఇంట్లో మురుగునీరు, పశువుల మలమూత్రాలు రోడ్డుపైకి వదలడం | ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా పరిష్కరించాలి. ఇంటిలో మురికి గుంటలను ఏర్పాటు చేయాల్సిందిగా కోరాలి. సహకరించకపోతే నోటీసు ఇచ్చి, చట్టబద్ధంగా జరిమానా విధించాలి. పం.రా. చట్టం అనుబంధం-3 |
| 3. | ఇంట్లో చెత్తని వీధిలో వేరేవాళ్ళ ఇంటి ముందు వేయడం, ఇంటి పరిసర ప్రాంతాలు, ఇంటిముందు వీధిభాగం పరిశుభ్ర పరుచుకోకపోవడం/వీధిలో వేసిన చెత్తని గ్రామపంచాయతీ తొలగించకపోవడం | ప్రజలకు అవగాహన కల్పించాలి. కమిటీలు వేయాలి. చెత్తను సేకరించడానికి బండి లేదా రిక్షా ఏర్పాటు చేయాలి. ప్రజలు కనీసం వ్యర్థపదార్థాలను కుప్పగా ఒకచోట వేస్తే వాలంటీర్ల ద్వారా గానీ, పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా గానీ వాటినీ తొలగించి ఊరిబయట నిర్ణీత ప్రదేశంలో వేయాలి. వీధులు తరుచుగా శుభ్రం చేయాలి. బ్లీచింగ్ వేయించాలి. |
| 4. | బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన | అవగాహన కల్పించాలి. వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలి. వాటిని వాడాలి. నూతన గృహ నిర్మాణ సందర్భంలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉంటేనే అనుమతి ఇవ్వాలి. (ఇళ్లప్లాను మంజూరు ప్రకారం) |
| 5. | బహిరంగ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు తుప్పలు పెరగడం. | గ్రామపంచాయతీ వీటిని తరుచూ తొలగించాలి. |
| 6. | మురుగు కాల్వలు, పెంటకుప్పలపై స్ప్రేయింగ్ చేయకపోవడం | తరుచూ స్ప్రేయింగ్, ఫాగింగ్ ద్వారా దోమలను నివారించాలి. కాలిన ఇంజన్ ఆయిల్, కిరోసిన్, వేప ఆకులతో పొగ చేయించాలి. |
| 7. | ఇతర కారణాలు | చర్చ ద్వారా పార్టిసిపెంట్స్ నుండి సమాధానాలు రాబట్టాలి. |

# 2013-14 సంవత్సరం వ్యవసాయరంగంలో కీలకాంశాలు

- 264.4మిలియన్ టన్నులకు చేరిన ఆహారధాన్యాల ఉత్పత్తి.
- నూనెగింజల ఉత్పత్తి 32.4 మిలియన్ టన్నులుగా నమోదు.
- పప్పుధాన్యాల ఉత్పత్తిలో 19.6మిలియన్ టన్నుల పెరుగుదల.
- వేరుశనగ ఉత్పత్తిలో 73.17 శాతం పెరుగుదల.
- మొత్తంమీద వ్యవసాయరంగంలో 4.7 శాతం వృద్ధి రేటు నమోదు.
- 126.2 మిలియన్ హెక్టార్ల మేరకు అదనపు భూమి సాగులోకి రావడంతో ఆహారధాన్యాలు పండించే భూ విస్తీర్ణంలో 4.47 శాతం పెరుగుదల నమోదు.
- నూనెగింజల సాగు మరో 28.2 మిలియన్ హెక్టార్ల మేరకు విస్తరించడం వల్ల 6.42 శాతం పెరుగుదల నమోదు.
- కేంద్రం వద్ద జూన్ 1 నాటికి 69.84 మిలియన్ టన్నుల మేరకు ఆహారధాన్యాల నిలువలు.
- గతంలో కంటే అందుబాటులో ఉన్న ఆహారధాన్యాల నిలువల్లో 15 శాతం పెరుగుదల.
- అందుబాటులో ఉన్న తలసరి ఆహారధాన్యాల 186.4 కిలోలుగా అంచనా.
- వ్యవసాయోత్పత్తుల ఎగుమతులలో 5.1 శాతం మేరకు వృద్ధి నమోదు.
- సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో 45 శాతం అభివృద్ధి నమోదు.
- స్థూల జాతీయోత్పత్తిలో పశుపోషణరంగం వాటా 4.1 శాతంగా అంచనా.
- 2012-13 ఆర్థిక సంవత్సరంలో 132.43 మిలియన్ టన్నులకు చేరుకున్న పాల ఉత్పత్తులు.
- ప్రపంచం మొత్తంమీద పాల ఉత్పత్తుల వృద్ధి రేటు సగటున 2.2 శాతం కాగా, భారత్‌లో పెరుగుదల రేటు 4.04 శాతంగా నమోదు.
- 2013-14 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయరంగానికి పరపతి మొత్తం 7లక్షల కోట్లు కేటాయింపు.
- స్థూల జాతీయోత్పత్తిలో 13.9 శాతం మేరకు తగ్గిన వ్యవసాయ అనుబంధ రంగాల వాటా 2001 నుంచి 2011 వరకు వ్యవసాయంపై ఆధారపడిన రైతుల సంఖ్య 127.3 మిలియన్ల నుంచి 118.7 మిలియన్లకు తగ్గింది.

◆

# పాల్కురికి సోమనాథుడు

**కాకతీయ సామ్రాజ్యాన్ని గణపతి చక్రవర్తి ఓరుగల్లు రాజధానిగా పాలిస్తున్న రోజులలో, అక్కడికి పన్నెండు క్రోసుల దూరంలో ఉన్న పాల్కురికి గ్రామంలో, క్రీ.శ. 1240 ప్రాంతంలో సోమనాథుడు విష్ణుదామిదేవుడు, శ్రియా దేవమ్మలకు జన్మించాడు. వీళ్లది సాంప్రదాయమైన బ్రాహ్మణ కుటుంబంగా చెప్పబడింది. ఇతనికి విశ్వనాథయ్య అనే గురువు కవిత్వంలో అభిరుచిని కలిగించాడు.**

సోమనాథునికి మల్లిఖార్జున పండితారాధ్యుని 'శివతత్వ సారం' బాగా నచ్చింది. దాని ప్రభావం వల్ల వీరశైవమతాన్ని స్వీకరించాడు. వీరశైవంలో జాతిభేదాలు, కానీ స్త్రీ పురుష వివాదాలు కాని లేవు. అంతా సమానమే.

కులగోత్రాలు, కలిమిలేములు పట్టింపులు లేవు, వర్ణభేదాలు లేవు. శివభక్తులు అయితే చాలు. ఆ మతం పట్ల సోమనాథుడు ఆకర్షితుడయ్యాడు. గురులింగార్యుని దగ్గర దీక్ష పుచ్చుకున్న సోమనాథునికి గోడగి త్రిపురాని అనే భక్తునితో పరిచయం కలిగింది. ఇద్దరూ పండితయ్యగారి శివతత్వాన్ని చదివారు. ఇద్దరూ ఆ మహిమలకు ముగ్ధులై ఆ మత ప్రచారం చేయదలిచారు.

సోమనాథుడు అనుభవసారమనే కృతిని గోడగి త్రిపురానికి అంకితమిచ్చారు. ఇది అతని తొలి రచన. ఆ తరువాత ఎన్నెన్నో అపూర్వమైన పదాలు దొరికే గ్రంథాలను రచించిన సోమనాథుడు, నిజంగా తెలుగు నిఘంటుకర్తలకు ఎంతో తోడ్పడ్డాడు. అంతేకాకుండా అతని రచనలు భాషాశాస్త్ర రచనకు కూడా తోడ్పడ్డాయి. సోమనాథుని బహుభాషా పాండిత్యానికి నిదర్శనమైన సంస్కృత, కర్ణాట, మరాఠా, జానతెలుగును కూర్చబడి అక్షరాంత గద్యమును, అక్షరకాంత పద్యమును, నమస్కార గద్యమును పంచరత్నములు, బసవపురాణం, బసవేశ్వరునిపై చెప్పిన స్తుతి ప్రబంధాలు, అంతేకాక సద్గురు రగడ కన్నడ భాషలో రాసారు.

సోమనాథుడు భాష్యమనే శృతిస్మృతి ప్రమాణ సంయుక్తంగా శివసారమును నిరూపించే ఇరువది అయిదు ప్రకరణాలు మహాగ్రంథాలు రచించారు. దీనిని మనోహరుడు తెలుగులో రచించారు. తెలుగులో ద్విదశ కావ్యం, బసవపురాణం, పండితారాధ్యకావ్యాలు, బసవపురాణం గంగానదిలో పండితారాధ్యులు సముద్రముతో పోల్చారు.

ఈ రెండు ముఖ్య కావ్యాలను సోమనాథుడు శ్రీశైలంలో ప్రారంభించారు. పూర్తి కూడా చేశారు. ఈయన మొదట్లో ఓరుగల్లులో ఉన్నాడు. ఆ తరువాత కన్నడ దేశానికి వెళ్లి అక్కడే జీవసమాధి పొందాడు కవి పాల్కురికి సోమనాథుడు.

◆



# గ్రామీణ ప్రాంతాలలో ఒక్కో ఎన్యుమరేటర్ 25 కుటుంబాల వివరాలను సేకరించారు

కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా అర్బన్, సబర్బన్ ప్రాంతాలలో అక్షరాస్యత అధిక శాతం ఉండటంతోపాటు నివాస గృహాలు అతి సమీపంలో ఉండటం వల్ల ఒక్కో ఎన్యుమరేటర్‌కు 30 కుటుంబాల వివరాలను సేకరించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఆగస్టు 19, 2014న కుటుంబ సమగ్ర సర్వే సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో కలెక్టరేటు నుంచి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఒక్కో ఎన్యుమరేటర్ 25 కుటుంబాల వివరాలను సేకరించాల్సి ఉంటుందని దీనికి వీరు సులభంగా గుర్తించే విధంగా పెయింటర్‌తో నివాస గృహాలకు అంకెలను వేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సర్వే పనులకు రూట్లు, సెక్టార్లుగా విభజించి వివరాల ను అదే విధంగా విధులకు హాజరయ్యే ఎన్యుమరేటర్లు, బస్సులు, శిక్షణ ఇచ్చేందుకుగాను అనువైన భవనాలు, డేటా ఎంట్రీ నిమిత్తం ఇంటర్‌నెట్ సౌకర్యాలతో కూడి కంప్యూటర్లతోపాటు ఆపరేటర్లు, శిక్షణ ఇచ్చేందుకు గాను మాస్టర్ ట్రైనర్ల వివరాలను కలెక్టర్ అధికారలను అడిగి తెలుసుకున్నారు.

ఈ నెల 7వ తేదీ ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎంపిడిఓలు, తహసీల్దారు, ప్రత్యేక అధికారులు, ప్రతి మండలంలో శిక్షణ ఇచ్చే సామర్థ్యం గల ఐదు మంది అధికారుల ను, జిల్లా అధికారులకు సర్వే కార్యక్రమం నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఈనెల 7వ తేదీలోపు ఎన్యుమరేటర్లను గుర్తించే ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. 9వ తేదీన జడ్‌పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలతో వివిధ ప్రజాప్రతినిధులకు, ఎన్యుమరేట్లకు 11, 12న, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 13వ తేదీన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

17వ తేదీలోపు సర్వే పనులకు సంబంధించిన సామాగ్రిని పంపిణీ చేస్తామన్నారు. 19వ తేదీన సర్వే పనులు పూర్తయిన తర్వాత అనంతరం ప్రతి మండల కేంద్రం నుంచి నివేదికలను జిల్లా కేంద్రానికి తెలియచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. 20వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీలోగా డేటా ఎంట్రీ పనులు పూర్తి చేసి సెప్టెంబర్ 6 లోపు స్కానింగ్, ఆన్‌లైన్‌లో పొందుపరచడం వంటి పనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్లు చంపాలాల్, ఎంవిరెడ్డి, డిఆర్ఓ సూర్యారావు, డిఆర్‌డిఎ పిడి వరప్రసాద్‌రెడ్డి, సిపిఓ బాలకృష్ణ, డ్వామా పిడి చంద్రకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతికి పాడి పరిశ్రమ

**మన ప్రజలు, మన గ్రామాలు, మన ప్రణాళికలు అభివృద్ధి దిశగా నడవాలంటే వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమలకు సమాన హోదా ఇవ్వాల్సిందే. నేడు గ్రామీణ రైతాంగం, ఔత్సాహికులు ఎంతో మంది పాడి పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు.**

పాడిపశువుల పోషణ, పాలపదార్థాల తయారీ నేడు ఆర్థిక సుస్థిరతకు బాటలు వేసే ఒక ప్రధాన వనరుగా కనిపిస్తోంది. అంతేకాక, పశువుల పేడ, మూత్రం కూడా వర్మి కాంపోస్ట్, ఇంటి వంటగ్యాస్, పొలాలకు సేంద్రీయ ఎరువుగా సమకూరుతున్నాయి.

సెలవులేని పరిశ్రమగా పాడి పరిశ్రమ, నాణ్యత బట్టి ధర కలిగి నిర్ణీత వ్యవధిలో ఆదాయం చేకూరుస్తున్నది.

పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా, పాలు, పదార్థాల వినియోగం విస్తరించింది.

ఆరోగ్య దృష్ట్యా ప్రజల అవసరాలు తీర్చే పాడి పరిశ్రమను నేడు ఎంతో మంది చేపడుతున్నారు. అంతేకాక, నాణ్యమైన పాల ఉత్పత్తులకు విదేశీ ఎగుమతుల పరంగా ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. నేడు, కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌వారు, విదేశాలకు పాలను కూడా ఎగుమతి చేస్తున్నారు.

ఏటా 20 మిలియన్ల భారతీయులు విదేశీయానం కొనసాగిస్తున్నారు. కావున, వీరి అవసరాలకు కూడా పాల ఉత్పత్తులను అవసరమే.

ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే పాలలో 16-18% పాలు మన దేశంలో ఉత్పత్తి అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా సుమారు 9 మిలియన్ల ప్రజలకు పాడి జీవనోపాధి కల్పిస్తోంది. అందుకే, నేడు, మన ప్రధాని శ్రీ నరేంద్రమోడీ కూడా 'గోకుల్‌గ్రామ్' పేర దేశీవాళీ పాడి ఆవుల సంతతిని కాపాడాల్సిన ఆవశ్యకత తెలుపుతూ ప్రత్యేకంగా నిధుల కేటాయించారు.

సుమారు రూ. 17 వేల కోట్లతో కేంద్రప్రభుత్వం నేషనల్ డెయిరీప్లాన్ పథకాన్ని అమలు చేస్తోంది. మన రాష్ట్రంలో (అవిభాజ్య) కూడా 'స్టేట్ మిల్క్ మిషన్' ను ఉన్నత లక్ష్యాలతో రూపొందించింది. నాబార్డు కూడా పాడి పరిశ్రమకు ఇతోధికంగా చేయూతనిస్తోంది.

ఉపాధి హామీ పథకంలో కూడా, పాతరగడ్డి తయారీ, పశువులు నీళ్ళు త్రాగే తొట్టెల నిర్మాణం లాంటి పనులకు ప్రాధాన్యతనిస్తోంది. వాటర్‌షెడ్ పథకాల్లోనూ పాడి పరంగా కార్యక్రమాలు చేపట్టే వీలుంది.

నేడు మండలానికో బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, పాలకు మార్కెట్ సౌకర్యం కల్పించబడింది. ప్రభుత్వ, ప్రైవేట్ డెయిరీలు ఈ దిశగా పోటీతో వ్యవహరిస్తున్నాయి. అలాగే పశువైద్యశిబిరాల నిర్వహణ, పశుగ్రాస సరఫరా, భీమా, పశసంవర్థక శాఖతో సంయుక్తంగా సేవలు అందించడంలో 'విజయ డయిరి' ముందంజలో ఉంది.

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో పంటల అవశేషాలు ఉప ఉత్పత్తులు, పశు దాణా తయారీకి, ఉపకరిస్తాయి.

పాడిరంగంలో పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణా ఎంతో అనుకూలంగా ఉంది. మార్కెట్ సౌకర్యం, పశుగ్రాసాలకు అనువైన భూమి, కావలిసినంత, సౌకర్యవంతమైన వాతావరణం, తెలంగాణాలో పాడి పరిశ్రమాభివృద్ధికి అనుకూల అంశాలు, గ్రేడెడ్ ముర్రా, గ్రేడెడ్ జెర్సీ రకాలతో, పలుజిల్లాల్లో పాడిపరిశ్రమను లాభాల బాటలో నడిపించవచ్చు. ఆదిలాబాదు జిల్లాలో లభించే పత్తితో పత్తిగింజలు ఇతర పశుగ్రాసాలతో మేపితే పాలలో వెన్నశాతం పెరుగుతుంది.

ఇలాంటి ప్రాంతీయ ప్రాధాన్య అంశాలు దృష్టిలో పెట్టుకుని, దూరదృష్టితో పాడిపరిశ్రమను పరిశ్రమ స్థాయిలో ప్రోత్సహించడం ఎంతో అవసరం. ఈ దిశగా బంగారు తెలంగాణా, పాడి పంటల తెలంగాణా కలలు సాకారం కావాల్సిన అవసరం ప్రస్తుత ప్రధాన ఏజెండా!!

**- మధుసూదనరావు**

# మన గ్రామం - మన పాఠశాల

**గ్రామాలలో పాఠశాల ఒక విజ్ఞాన దేవాలయం. ఆ పాఠశాల ఎందరికో జ్ఞానం పంచి గ్రామానికి పేరు, ప్రతిష్టలు తెచ్చాయి. అమ్మ తర్వాత మనకు తెలిసిన వ్యక్తి గురువు. ఆ గురువును గౌరవించుట మన సంప్రదాయం. అ సంప్రదాయంను ఏ కాలంలో నైన మరువరాదు. మన పూర్వ కాలంలో మౌఖిక తర్ఫీదు వంశ పారపర్యంగా వచ్చేది. అందువలన సంస్కృతం ప్రజలకు అందుబాటులోనకి రాలేదు. దాన్నితో ఏ గ్రూపుకు ఆ గ్రూపుకు తమ సొంత భాషలు పెరిగాయి. పూర్వకాలం నుండి ప్రాకృతం, పారసీ, దేవంగీరీ-హిందీ, సంస్కృతంలో సమాచారం పెరిగింది. ఆ భాష ప్రద ప్రయోగం గుప్తుల కాలం నుండి అమలులోకి వచ్చింది. చాణుక్యుడు కాలం నుండి కూడ గురువుకు ప్రాధాన్యత పెరిగింది. ప్రఖ్యాతి చెందిన గురువులలో మహాభారతం నందు ద్రోణాచార్యుడు, సంజయుడు, రామాయణం నందు వ్యాసమహార్షిలను పేర్కొనవచ్చును.**

ఆధునిక కాలంలో గురువులుగా పేరుగాంచిన ఆచార్య రవీంద్రనాధ్ ఠాగూర్, చిత్తరంజన్‌దాస్, వివేకానంద, రామకృష్ణ, మదన్‌మోహాన్ మాలవ్య, శారదదేవి, తదితరులు పేర్కొనవచ్చును.

మన తెనుగు దేశానికి వస్తే గిడుగురామమూర్తి పంతులు, గురజాడ అప్పారావు, వీరేశలింగం పంతులు, కట్ట మంచి రామలింగారెడ్డి, మాడపాటి హనుమంతురావు, దాశరథి, సి. నారాయణ రెడ్డి ఆచార్య రామిరెడ్డి, కొడవగంటి కుటుంబరావులు పేర్కొనవచ్చును. అంటే విద్యార్థులకు పాఠాలు చెప్పి వారిని, ప్రయెాజకులను చేసిన మహామహులు ఎందరో ఉన్నారు. అందరికి వందనాలు. పాఠశాలలతో పాటు ఎందరో గ్రంథాలయ ఉద్యమాన్ని కూడ నడిపిన మహానీయులైన టీచర్ల ఎందరో! ఏ భాషలో అధ్యయనం చేసిన ఆ భాష నందు పరుత్వం ఉంటే తద్వారా వారు చెప్పినా అంశాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అందులో జన్మ భూమి రతనాల వీణని చాటిన కాళోజీ, దాశరథి, ఆరుద్ర తదితరులు ఎందరో ఉన్నారు. కొడవగంటి కుటుంబరావు కొత్త కొత్త అంశాలను ఎన్నుకొని విముక్తికి కావలసిన సాహిత్య అభివృద్ధికి కృషి చేశారు. నిఖిలేశ్వర్, సత్యమూర్తి, రామయ్య పంతులు వీరందరు వారి వారి వ్యవహారాంశాలలో ప్రముఖులు. ఉపాధ్యాయులుగా ఉంటు ఆ పాఠశాలల గౌరవాన్ని పెంచారు. బోధన వృత్తిని కూడ ఉన్నతోన్నతమైనదిగా తీర్చిదిద్దారంటే అతిశయోక్తికాదు

మన గ్రామ పాఠశాలల నుండి కవులు, గాయకులుగా, సాహిత్యమూర్తులు ఎందరో ప్రజలలో ఐచ్ఛికంగా, అవగాహనను కల్పించి ఉత్తేజంను కల్పించి దేశభక్తి, స్వాతంత్ర్యం ఆకాంక్షనే రేకేత్తించి తమ ఊరు అభివృద్ధి పట్ల ఉత్సుకతను కల్పించిన వారెందరో వారందరికి దండాలు.



గ్రామంలో బడి చల్లగా ఉంటేనే ఊరు పరిమళాలను ఎదజల్లుతుంటుంది పైకి ఎదిగి పేరు ప్రఖ్యాతులు సంపాయించిన వారందరు ఏదో ఒక ఊరు, పాఠశాలకు చెందిన వారే. మనకు బడే దేవాలయం. ఆ దేవాలయంలో పాదులు అధ్యయనం చేసి ఆ ఊరుకు పేరు తేవడం జరిగింది. మన ఊరు-మన తెలంగాణాలో ఎన్నో సంస్థానాలలో సాహిత్యంతో పాటు వేద పాఠశాలలు ప్రజలలో విజ్ఞానం పట్ల అభిరుచిని పెంచాయి. ఉన్నతస్థాయిలో అవార్డులు, బహుమతులు అందుకొన్న భారత రత్నాలు, పద్మశ్రీలు, పద్మభూషణ్‌లు పొందిన వారందరు గ్రామ బడులలో చదివినవారే.

ప్రధాని పి.వి. నరసింహారావు గారన్నట్లు

దేశానికి ప్రధాని అయిన అమ్మకు కొడుకునే అనన్నారు. భారత రాష్ట్రపతి పదవినలంకరించిన నీలం సంజీవరెడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా, లోక్‌సభ స్పీకరుగా, రాష్ట్రపతి పదవిని చేపట్టారు. ఆ పదవికి ఎంతో హూందాతన్నాన్ని తెచ్చారు. అంటే మన గురువులను ఎన్నడు మరువరాదు. మనకు జ్ఞానం బోధించిన ఉపాధ్యాయుని మరువరాదు. మన దేశంలో ఎంతో మందికి పాఠశాలలో చదువుకొనే అవకాశం రాలేదు. పొందలేని వారు ఎందరో జ్ఞానవంతులు ఉన్నారు. చదువుకు తెలివి లింకు పెట్టరాదు బతుకు బాట మనకు మార్గం చూపుతుంది. చాలమందికి చదువులేకపోయిన జ్ఞాపకశక్తి ఉంటుంది.

అందుకే గ్రామాలలోని రైతులు నోటితో రెక్కలు కట్టి లావదేవీలు జరుపుతుంటారు. ఇవి అన్ని పుట్టుకతో వచ్చిన వంటారు. అదేవిధంగా పండిత పుత్ర 'పరమ శుంఠ' అని కూడ నానుడి ఉంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో చదువురాని 80% మంది ఉన్న కొనసాగుకుంటు వస్తుంది. గ్రామాలలోని రైతులు, పెద్దవారు ఒక్కసారి చూస్తే వాటిని మరచిపోరు ఎందుకంటే ఒక్కసారి చూస్తే వాటిని మరచిపోరు ఎందుకంటే ఊరిలో పలానా చోట పలానాది ఉందనిచెబుతారు. దేవాలయం హూండీల్లో ధనంను దాయుట విశీయులనుండి దాడులను దోపిడిని ఆపగలిగారు అయినా దోపిడి జరుగుతూనే ఉన్నాయి.



మన పాఠశాల- మన ఉపాధ్యాయుడును ప్రతి ఏడాది గణపతి నవరాత్రుల కాలంలో పుస్తకాలకు పూజలు చేస్తారు. చదువుని ప్రసాదించమని అడుగుతారు. బ్రహ్మ విష్ణు ఈశ్వరులు మన సృష్టికి కర్తలు. రక్షకులు అందుకే వారిని పూజించుతాం. అనే విధంగా మన బడి, మన పంతులు, మనగ్రామాన్ని ఎన్నడు మరువరాదు అమ్మా, నాన్నా, గురువులను గుర్తు చేసుకొనుట మన సంప్రదాయం. ఆ సంప్రదాయం ఏళ్ళ తరబడి కొనసాగుతుంది. మన పుస్తకం - మన చదువును "మహాభారత, రామాయణం, భాగవతాలు." ఉపనిషత్తులు, వేదాలు మన విజ్ఞాన గనులు." వాటిని మనం ఎల్లప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి. గురు-శిష్య సంబంధాలు అన్ని కూడ కాలాలు మారిన గతులు మారిన ఇంకా కొనసాగడం మన చదువుకున్న ప్రాధాన్యత అలాంటిది. విజ్ఞానం విస్తరించిన కొద్ది మన గ్రామం సంపద పెరుగుతుంది. గ్రామ సంపదను పెరిగితే ఊరందరికి లాభం. మన ఊరు బాగుపడితే మన జిల్లా బాగుపడుద్ది అదేవిధంగా రాష్ట్రం, దేశం తమ సంపదను పెంచుకోవడం జరుగుతుంది. అందుకే మనం అందరి క్షేమాన్ని కోరుకొంటాం. "సర్వేజన సుఖినో భవంతు" మన గ్రామ పాఠశాలలను ఉపాధ్యాయులు, బోధన సౌకర్యాలతో పాటు చదువుకొనేందుకు అనువుగా ప్రతిపాఠశాలలో త్రాగునీరు వసతి కల్పించాలి. పాఠశాలలో ఆడపిల్లలకు మరుగు దొడ్డి నిర్మాణం చేయాలి. పుస్తకాలు సరఫరా, పౌష్టికాహారంను కల్పించెందుకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం ద్వార పాఠశాల హాజరీని పెంచెందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. తెలంగాణ జిల్లాల్లో కూడ అక్షరాస్యత పెరగాలంటే పాఠశాలలను అభివృద్ధి చేయాలి - అందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిద్దాం.

**- సి.ఎం.పి.**

## పాఠకుల స్పందన

**ఆర్యా**

స్థానికపాలన మాసపత్రిక మా అభిమాన పత్రిక. ఇందులో ఎన్నో మాకు తెలియని విషయాలు తెలుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో పాడి పరిశ్రమ పౌల్ట్రీ గురించి తెలియజేయగలరని మనవి. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యంత్రాల గురించి, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు తెలుపగలరు. అపార్డు కమీషన్ వారికి, స్టాఫ్‌కు కృతజ్ఞతలు

22 ఆగస్టు 2014. **సత్యారెడ్డి**

ఫేస్‌బుక్ నోటిఫికేషన్

వైఎన్ఎకెఎ2Km@ఫేస్‌బుక్‌మెయిల్.COM

---

**ఎడిటర్ గార్కి**

స్థానిక పాలన మాసపత్రికలో ఎన్నో తెలియని విషయాలు తెలియజేస్తున్నందుకు కృతజ్ఞతల స్థానిక పాలన మార్కెట్‌లో ఉంచితే మరింత మందికి లభించే అవకాశాలుంటాయి కదా!

**భాషా,**

కడప, 9492118144



# ఎ.ఎం.ఆర్- అపార్డులో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర జయంతి

**మహానీయులను గుర్తు చేసుకోవడం ఏ రాష్ట్రంలోనైన ఆనవాయితీ, విముక్తి మార్గాన్ని చూపిన వారిని మాత్రం జాతున్నంత కాలం స్మరించుకోవడం జరుగుతుంది. ఆయన జయంతిని ఆగష్టు 6, 2014న అపార్డులో జరుపుకున్నారు.**

అలాంటి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొపెసర్ జయశంకర్ ఒకరు. ఆయన బ్రతికున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూడలేకపోయారు.

కాని ఆయన వేసిన ఆలోచనా పునాదులు నిస్వార్థం, మానవీయత, నిరాడంబరత, నిర్భీతి, పాలనాదక్షతతో కూడిన విలక్షణ వ్యక్తి. ఆయన నలుగురితో కలిసి మాట్లాడంతో ఉద్యమం ప్రస్థానంలో నాలుగు కోట్ల మందికి విస్తరించిన ముఖ్య భూమికను ఆయన రూపొందించిన సిద్ధాంతం పునాదియే. అందుకే ఆయన తెలంగాణ జాతిపితగా ప్రజలే నీరాజనాలు అర్పించుతున్నారు. ప్రొ. జయశంకర్ తెలంగాణా ఉద్యమానికి ప్రత్యేక రాష్ట్ర సాధనే పరిష్కార మార్గమని చెప్పుకుంటూ వచ్చారు.

ఉద్యమ భావజాల వ్యాప్తికి తన జీవితం అంతా కృషి చేశారు. ఆ సమయంలో సాంస్కృతిక ఔన్నత్యం ఆర్థిక స్వాలంబనకు, తెలంగాణ సమాజమంతా ఏకీకృతం కావాలని, తద్వార నవ్య తెలంగాణను రూపొందించుకోవాలని అన్నారు. ఆయన వ్రాసిన పుస్తకాలు తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్.

తెలంగాణా సిద్ధాంత కర్తలు కాళోజీ, దాశరథి, వి అళ్వారస్వామి సురవరం ప్రతాప్ రెడ్డి, షోయబుల్లాఖాన్, భాగ్యరెడ్డి వర్మ, సమ్మక్క, సారలమ్మ, కొమురం భీం, రాష్ట్ర అవతరణకు కృషి చేశారు.

ఆలోచన జయశంకర్ అయితే ఆచరణ కేసిఆర్‌కి ఆశయం గురువులైతే ఆయుధధారి శిష్యుడుగా మారి సాధించిన మహా ఉద్యమం ఫలితంగా సాధించిన తెలంగాణ రాష్ట్రం జూన్ 2, 2014న అవతరించింది. ◆

# జిల్లా రిసోర్స్ టీమ్ డిఆర్‌టిఎస్ వర్క్‌షాప్

ఎ.ఎం.ఆర్ అపార్డ్ రాజేందర్‌నగర్‌లో సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ కేంద్ర ఆధ్వర్యంలో ఆగస్టు 5 నుండి 7 వరకు మెటీరియల్ మోడ్యూల్స్ డెవలప్‌మెంట్‌పై వర్క్సషాపును ప్రారంభించారు.

సిఎన్ఆర్ఎమ్ హెడ్ హెచ్. కూర్మారావులు ఈ డిఆర్‌టిఎస్‌ల వర్క్సషాప్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమంలో తీసుకొనవలసిన నాణ్యత అంశాలు, చెల్లింపులు ఆడిట్ నిర్వహణ తదితర అంశాలపై మాడ్యూల్సును రూపొందించేందుకు మార్గ దర్శకాలను సూచించారు.

హరిత హారిణి పథకం ఉద్దేశించి లక్ష్యాలను గూర్చి వివరించారు. 2014-15కు కావలసిన అంశాలను గూర్చి డిఆర్‌టిఎస్‌కి కావల సిన ఇన్‌పుట్స్‌ను అందించారు. కోర్సు డైరెక్టర్‌గా సి.ఎల్.గాంధీ వ్యవహరించారు. ◆




విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలోని సారిపల్లి గ్రామంలో భారత్ నిర్మాణ్ వాలంటీర్లు, స్లేట్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 30 మంది మహిళలు స్వయం ఉపాధి శిక్షణ పొందారు. ఈ గ్రామంలోని భారత్ నిర్మాణ్ వలంటీర్లు అపార్డులోను, విస్తరణ శిక్షణ కేంద్రం సామర్లకోటలోను పొందిన శిక్షణ స్ఫూర్తితో జిల్లా శిక్షణ కేంద్రం, విజయనగరం అందించిన ప్రోత్సాహంతో అనేక సేవాకార్యక్రమాలు నిర్వర్తిస్తున్నారు.

గ్రామంలో పరిసరాల పరిశుభ్రతలో భాగంగా దోమల నివారణకు దోమల నివారణ మందును పిచికారి చేస్తున్నారు. ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి అంధత్వం నివారణకు కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆ గ్రామానికి చెందిన భారత్ నిర్మాణ్

# జీవనోపాధులను పొందటానికి స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు

వలంటీర్లు, స్లేట్ స్వచ్ఛంద సంస్థ జిల్లా శిక్షణా విభాగం సహకారంతో విజయనగరంలోని భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం వారిని సంప్రదించి వారి సహకారంతో 30 మంది మహిళలు 15 రోజుల పాటు స్వయం ఉపాధి శిక్షణ పొంది గృహావసరాలకు కావలసిన సర్ఫ్, ఫినాయిలు, నీలి మందు, వాషింగ్ పౌడరు, షాంపూ తదితర వస్తువులను తయారు చేయడంలో నైపుణ్యం పొందారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ వస్తువుల తయారీలో ప్రావీణ్యం పొందడంతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలను కూడా ఔపోసన పట్టారు. భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం శిక్షకురాలు శ్రీమతి అన్నపూర్ణ ఆయా వస్తువు తయారీకి ఉపయోగించే ముడి సరుకు లభించే స్థలాలతో పాటు, మార్కెటింగు సౌకర్యం, ఆయా వస్తువులు తయారుచేసే విధానాలను తెలియజేశారు.



వీటితో పాటు మరో ఫ్యాకల్టీ సభ్యుడు వర్మ వ్యక్తిత్వ వికాసం, భావ ప్రసార నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణను ఉచితంగా ఇవ్వడంతోపాటు శిక్షణ సమయంలో ప్రతి రోజు భోజన సౌకర్యం కూడా కల్పించారు. ఈ విధంగా శిక్షణ పొందిన వారందరికి భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ధృవీకరణ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టరు శ్రీ.వి.శివశంకర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపారంతో నైతిక విలువలను పాటించి, వినియోగదారుడు మెచ్చే ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. తమ సంస్థ ద్వారా పొందిన శిక్షణతో సొంతంగా యూనిట్లు ప్రారంభించుకొని నాణ్యమైన వస్తువులను తయారు చేయాలన్నారు. దీనికి అవసరమైన సహకారం తాము అందిస్తామన్నారు.

ఇందిర క్రాంతి పథం ఎ.పి.ఎం. శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు బృందాలుగా ఏర్పడి సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభిస్తే స్త్రీ శక్తి పథకం ద్వారా బ్యాంకు లింకేజి ద్వారా ఆర్థిక సాయం అందించడంతో పాటు కృషి మార్ట్ ద్వారా ఆయా ఉత్పత్తులకు మార్కెటింగు సౌకర్యం కల్పించడంలో తోడ్పాటును అందిస్తామన్నారు.

ఈకార్యక్రమంలో సారిపల్లి సర్పంచి ఆర్.విభీషణరావు, ఎం.పి.టి.సి సభ్యురాలు టి.ఎల్లమ్మ, మాజీ సర్పంచి బి.ఆదినారాయణ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.బాబూరావు, రామకృష్ణ మఠం ప్రతినిధి బి.నర్సింగరావు, స్లేట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎం.కుమార్, నోడల్ బి.ఎన్.వి ఎస్.వేణు ఫ్యాకల్టీ సభ్యులు శ్రీమతి అన్నపూర్ణ, వర్మ, జిల్లా శిక్షణ మేనేజరు అవనాపు దేముడు పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

*- డిటిఎం*




# సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి వార్డు సభ్యులు కృషి చేయాలి

**విజయనగరం జిల్లాలో వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. జిల్లాలో 8736 మంది వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ పాలక వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరందరూ నాలుగో సార్వత్రిక ఎన్నికలలో వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారు. సమైక్యాంధ్ర, తుఫానులు, ఎన్నికల కోడ్ కారణంగా శిక్షణా కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమయినప్పటికీ పంచాయతీరాజ్ సంస్థల ప్రజా ప్రతినిధులందరూ నూతనంగా ఎన్నికయ్యి కొలువుదీరిన సమయంలో ఈ శిక్షణా కార్యక్రమాలు చేపట్టడంతో వారంతా భాగస్వాములయ్యే అవకాశం లభించింది.**

పలువురు మండల పరిషత్తు అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గాల సభ్యులు ఆయా మండలాల్లో జరిగే శిక్షణా కార్యక్రమాలకు హాజరయ్యి వార్డు సభ్యులకు మార్గ నిర్దేశం చేశారు. విజయనగరం జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి కూడా విజయనగరం జిల్లా మక్కువ మండల పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మార్గనిర్దేశం చేశారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి వార్డు సభ్యులు కృషి చేయాలని విజయనగరం జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు. పంచాయతీరాజ్ చట్టాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని ఆమె చెప్పారు. మక్కువ మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చట్టాలపై ప్రజాప్రతినిధులు సమగ్రమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతారన్నారు. ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి సేవలు అందించేది వార్డు సభ్యులేనని ఆమె పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలుగుతారని ఆమె పేర్కొన్నారు.

కింది స్థాయి ప్రజా ప్రతినిధులైన వార్డు సభ్యులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ప్రజలకు చేరువ కావాలన్నారు. విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర అంశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టుకొని వినియోగించేలా విశేషమైన కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి భంజ్‌దేవ్, ఎం.పి.పి. పి.ఉమ, ఎం.పి.డి.ఒ కె.విజయలక్ష్మి, రీసోర్సుపర్సన్లు తిరుపతిరావు, కమల తదితరులు పాల్గొన్నారు.

*- అవనాపు దేముడు*
*జిల్లా శిక్షణా మేనేజరు, విజయనగరం*

## కర్నూలు జిల్లాలో...





ముడమాల గ్రామంలో భారత్ నిర్మాణ వాలంటీరు వెంకటరాముడు నెలకొల్పిన విత్తనాలు, పురుగుమందుల దుకాణాన్ని ప్రారంభిస్తున్న కర్నూలు ఎడిఎ శ్రీ రాజశేఖర్ మరియు అపార్డ్ సలహాదారు శ్రీ జి. జయపాల్‌రెడ్డి

ఆదోనిలో అవగాహనా సదస్సుకు హాజరైన బిఎన్‌విలు



# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల

## విజయనగరం జిల్లాలో...





నెల్లిమర్ల మండలం, సారిపల్లి గ్రామంలో స్టేట్‌బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిఎన్‌విలు

నెల్లిమర్ల మండలం, సారిపల్లి గ్రామంలో అపార్డ్ కీ-క్యాప్ లాబ్ టు ల్యాండ్ కార్యక్రమానికి హాజరైన బిఎన్‌విలు





విశాఖపట్నం జిల్లా, పాయకారావు పేట మండలం,
మాసాహౌజ్‌పేట లో వైద్య శిబిరం నిర్వహిస్తున్న బిఎన్‌విలు



విద్యార్థికి సహాయం అందిస్తున్న గ్రామ బిఎన్‌విలు

ఆదిలాబాద్ జిల్లా కామగిరి గ్రామంలో
ఇంటింటి సర్వేపై అవగాహన
కల్పిస్తున్న బి.ఎన్.వి.లు



# అపూర్వ విజయాలు

## విజయనగరం జిల్లాలో...





నెల్లిమర్ల మండలం, సారిపల్లి గ్రామంలో
అపార్డ్ కీ-క్యాప్ లాబ్ టు ల్యాండ్ కార్యక్రమానికి హాజరైన బిఎన్‌విలు



# జై 'నిర్మల భారత్ అభియాన్'

నిర్మల భారత్ అభియాన్
నిన్ను పిలిస్తోంది చూడు
నిర్మల మగు గ్రామాలను
నిర్మాణము చేయమని
నింగిమనది, నేలమనది
గాలి మనది, నీరు మనది
పరిసరాల వనరులన్ని
మనవి, మనవి, మనవంటూ
పరిసరాల పరిశుభ్రత
ప్రతిపౌరుని బాధ్యతగా
ప్రతిన బూని కాపాడగ
నడుం కట్టి నడవమని
ఊరి బయట మలం వద్దు
ఊరి మధ్య మురుగు వద్దు
మొత్తల ముందర చెత్తను
కుప్పలుగా పోయవద్దు
మలం విషం, విషం మలం
విషానికే విషం మలం
ఆరు బయట విసర్జనలు
అంతం చేయును బ్రతుకులను
భరత భూమి స్వర్ణభూవి



బహిర్భూమి కాదంటూ
నినదించుచు చాటమని
నిన్ను పిలుస్తోంది చూడు
స్త్రీ మూర్తులు దేవతలని
ప్రణమిల్లు ధరణి మనది
మరుగుదొడ్లు నిర్మించి



మర్యాదగ చూడుమరి
శుభ్రమైన నీరు త్రాగు
పరిశుభ్రత పాటించు
ఇల్లు, గల్లి, ఊరువాడ
ఏదైనా మనదే మరి
నిర్మల భారత్ అభియాన్
నినాదంగ మారాలి
పరిశుభ్రత పాటించు
విధానమై నిలువాలి
జై నిర్మల భరతావని
జయమగు 'భారత అభియాన్'
జయము, జయము, జయము, జయము
జై నిర్మల భారత అభియాన్
నిర్మల భారత అభియాన్
నిన్ను పిలిస్తోంది చూడు॥

– జనార్ధన రావు హజారి, (కన్సల్టెంటు)
జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య శాఖ
9866683349



# వర్షపు నీరును ఆదా చేయండి నీటి కొరతను తీర్చండి

మనిషికి నీరు అత్యవసరం. ఎక్కడ నీటి వసతి ఉంటే అక్కడ ఆవాసాలు ఏర్పరచుకొంటారు. ప్రకృతి ప్రసాదించి న వర్షపు నీరు ఎంతో శ్రేష్ఠమైనది. వర్షాకాలంలో ఎంతో నీరును నిల్వ చేసుకొనే శక్తి లేక వదలుకోవడం జరుగుతుంది. మనిషికి అదనపు నీటిని నిల్వ చేయుగల పరిజ్ఞానం ఉన్న శ్రద్ధ చూపకపోవడం లేదు. అందుకు సరైన దూరదృష్టి లేక ఎన్నో లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి వదిలివేయడం జరుగుతుంది. అంటే మానవ పరిజ్ఞానం సంవత్సరానికి సరిపడా నీటిని జాగ్రత్త చేసుకోలేనిది. దానితో కొరత కాలంలో జగడాలు, యుద్దాలు, కోర్టు కేసులు, ట్రిబ్యునళ్లే అంటూ వృధా చేయడం జరుగుతుంది.

ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో కృష్ణ, తుంగభద్ర, గోదావరి నదులు పొంగి ప్రవహించుతున్నాయి. ఆ నీటిని నిల్వ చేయుటకు ఆనకట్టలు, రిజర్వు వాయర్లు లేవు. దానితో కట్టలు త్రెంచుకొని దిగువకు నీటిని వదిలి వేయడం జరుగుతుంది. మనిషి కేవలం ఆ వస్తువు కొరత సమయంలో ఆలోచించుతాడు కాని, పుష్కలంగా నీరు దొరికనపుడు దానిని గూర్చి ఆలోచించడం కద్దు!

నేడు పట్టణ నాగరికత అధికంగా పెరిగిపోతుంది. దానితో ప్రజలకు నీటి కొరత ఏర్పడుతుంది. ఆ నీటి కొరతను తీర్చేందుకు భూగర్భ జలాలను పైకి తీసికురావడంతో భూమిపై వత్తిడి పెరిగి నీరు అడుగుకుపోతుంది. భూమిపై వత్తిడి పెరగడంతో భూకంపాలకు దారితీస్తుంది. అంటే మనిషి మేధస్సు అందకుండ సమస్యలు పెరుగుతున్నాయి.

మనిషి అవసరమైన నీటికొరతను తీర్చేందుకు ప్రయత్నించిన కొరత కొరతగానే ప్రత్యక్షమౌతుంది. ఇందుకు నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించుకుంటే ప్రత్యామ్నాయ మార్గం లేదా జలవనరులను పునరావృతం చేసి నిల్వ ఉంచుకొనటానికి ప్రయత్నించాలి. అప్పుడే మనిషికి నీరు తగినంత లభిస్తుంది.

ఈ నేపథ్యంలో వర్షాకాలంలో అధికంగా లభ్యమయ్యే నీటిని నిల్వ చేసుకొని మనిషి వాడుకొనవలసిన అవసరం ఎంతో ఉంది. నీరు వృదా కాకుండా నిల్వ ఉంచి జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేసుకొనే మార్గాలను అన్వేషించాలి. ఇందుకు మన తెలుగు వారు మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డాక్టర్ కె.ఎల్. రావులు ఈ విషయంలో ఎనలేని కృషి చేశారు.

డాక్టర్ కె.ఎల్.రావు 1960వ దశాబ్దలోనే నదుల అనుసంధానం చేయాలని సూచించారు. గంగా- గోదావరుల కలయిక వలన మధ్య భారతం, దక్షిణ భారతంలో నీటి కొరతను తీర్చేందుకు దోహదపడుతుందని సూచించారు. ఆ సూచన నేటికి అమలు చేయ తగిన విధానం ఏమి చేసిన మానవాళికి తగిన నీరు లభించునట్లు అటు ప్రభుత్వం, ఇటు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థ కృషి చేయవలసిన అవసరం ఉంది.

*- సిఎంపి*

# జీవవైవిధ్య సైన్స్ ఎక్స్‌ప్రెస్ రైలు మూడో విడత ప్రదర్శన

**కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ జీవవైవిధ్య సైన్స్ ఎక్స్‌ప్రెస్ రైలు మూడోవిడత ప్రదర్శన యాత్రను న్యూఢిల్లీలో జూలై 28, 2014న ప్రారంభించారు.**

భారత జీవవైవిధ్యంపై అవగాహన కల్పించేందుకు ఈ రైలు ప్రదర్శనను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మంత్రిత్వ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, రైల్వే శాఖ చేపట్టాయి.





2012లో హైదరాబాద్‌లో జరిగిన జీవవైవిధ్య సదస్సు బ్రాండ్ అంబాసిడర్‌గా ఈ రైలు నడుస్తోంది. 194 రోజుల పాటు 20 రాష్ట్రాల్లో ప్రయాణించి 2015 ఫిబ్రవరి 4న గాంధీనగర్‌కు చేరుకుంటుంది. 56 చోట్ల ఆగుతుంది. దాదాపు 30 లక్షల మంది విద్యార్థులు సందర్శిస్తారని అంచనా. ప్రపంచంలో అత్యధికులు సందర్శించిన రైలు ఇదే భారత్ ప్రపంచ భూభాగంలో 2.5 శాతం ప్రపంచ జనాభాలో 17 శాతం, ప్రపంచ జీవవైవిధ్యంలో 8 శాతం కలిగి ఉంది.

*- పిఐబి*

# త్రిపుర పంచాయతీ ఎన్నికలు -ఫలితాలు

**జూలై 15, 2014న జరిగిన మూడంచెల పంచాయతీ (గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితీలు, జిల్లా పరిషత్‌లు) ఎన్నికల్లో త్రిపురలోని గ్రామీణ ప్రజలు తమ పూర్తి విశ్వాసాన్ని వామ పక్షంపై వుంచారు. జూలై 18,214న పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. వామపక్ష సంఘటన దాదాపు 95 శాతం గ్రామ పంచాయతీలు, 35 పంచాయతీ సమితిలు, 8 జిల్లా పరిషత్‌లను కైవశం చేసుకొంది. 591 గ్రామ పంచాయతీల్లో 563 పంచాయతీలో వామపక్షానికి అధిపత్యం లభించింది.**

కాగా, కాంగ్రెస్ 18, బిజెపి 5, తృణమూల్ కాంగ్రెస్ 3, ఇతరులు రెండు పంచాయతీలను గెలుచుకున్నాయి. మొత్తం 35 పంచాయతీ సమితిల్లో 419 స్థానాలు వుండగా వాటిలో 412 స్థానాలు వామపక్షం గెలుచుకుంది. మిగతా ఏడింటిని కాంగ్రెస్ దక్కించుకుంది. అలాగే 8 జిల్లా పరిషత్‌లోని 116 స్థానాల్లో 115 స్థానాల్లో వామపక్షాలకే అధిక్యత లభించగా, మిగిలిన ఒక స్థానం కాంగ్రెస్ దక్కించుకుంది.

పోటీ చేసిన వాటిల్లో 80 శాతం గ్రామ పంచాయతీలను, పంచాయతీ సమితిలన్నిటినీ లెఫ్ట్ ఫ్రంట్ గెలుచుకుంది. అత్యుత్తమ ఫలితాల ను సాధించిన సిపిఐ ఒక మైలు రాయిని సృష్టిస్తూ విజయ ఢంకా మోగించింది. 70 గ్రామ పంచాయతీల్లో పోటీ చేసిన సిపిఐ 50 పంచాయతీలను గెలుచుకుంది, మొత్తం ఏడు పంచాయతీ సమితిల్లో పోటి చేసి అన్నింటినీ కైవశం చేసుకుంది. పంచాయతీ ఎన్నికల్లో చారిత్రక విజయం లభించినందుకు త్రిపుర ప్రజలకు వామపక్ష కమిటీ, సిపిఐ త్రిపుర రాష్ట్ర కౌన్సిల్ కృతజ్ఞత తెలిపాయి.

*- పిఐబి*


# మన జిల్లా - మన ప్రణాళిక

**'మన జిల్లా - మన ప్రణాళిక' ను రూపొందించేందుకు ప్రజాప్రతినిధులను సాదరంగా ఆహ్వానించిన జిల్లా అధికార యంత్రాంగం అవమానకర రీతిలో వ్యవహారించింది.**

ముందుగానే ప్రణాళికలను సిద్ధం చేసి ప్రజాప్రతినిధులను పక్కదారి పట్టించింది. ఇప్పటికే గ్రామ, మండల ప్రణాళికలను రూపొందించిన జిల్లా అధికార యంత్రాంగం జిల్లా ప్రణాళికలను ఖరారు చేసేందుకు ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీపీలను ఇతర ప్రజాప్రతినిధులను సమావేశానికి పిలిచి ఐదు గంటలపాటు వారి అభిప్రాయాలను తీసుకుని ప్రతిపాదనలను గాలికి వదిలివేసింది.

ప్రజాప్రతినిధుల అభిప్రాయాలతో ప్రణాళికలను రూపొందించాల్సిన అధికారులు కనీసం వారికి సమాచారం కూడా ఇవ్వకుండా ప్రణాళికలను రూపొందించి మొక్కుబడిగా సమావేశానికి ఆహ్వానించి అమమానపరిచింది.

జిల్లాలోని 33 మండలాల్లో 40 పనులతో జిల్లా ప్రణాళికను గుట్టుగా రూపొందించింది. ఇందుకుగాను రూ. 39.97 కోట్లు ఖర్చుఅవుతుందని లెక్కగట్టింది.



ఈక్రమంలోనే ప్రణాళికకు సంబంధించిన పూర్తివివరాల ను ప్రజాప్రతినిధులకు అందజేసి విమర్శలను ఎదుర్కొంది. జిల్లా ప్రణాళికను ముందుగానే తయారు చేశారన్న విషయం తెలుసుకోని కొందరు ప్రజాప్రతినిధులు తమ మండలాల్లో అనేక సమస్యలు ప్రజల ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని, జిల్లా ప్రణాళికలో పెట్టాలని, సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేయాలని కోరగా, వేదికపై ఉన్న అధికార, ప్రజాప్రతినిధులు మిన్నకుండటం విశేషం.

ఈ విషయంపై కందుకూరు, మంచాల జడ్పీటీసీలు జంగారెడ్డి, మహిపాల్‌లు అధికారులతీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. తమకు తెలియకుండా, తమ అభిప్రాయాలను తెలుసుకోకుండా ఎలా ప్రణాళిక రూపొందిచారని వాదించారు.

తమకు సమాచారం ఇవ్వకుండా ప్రతి పాదనలు చేస్తే తాము ఎందుకని ప్రశ్నించడంతో నీళ్లు నమలడం అధికారుల వంతైంది. జిల్లా కలెక్టర్ ఎన్. శ్రీధర్, మంత్రి మహేందర్‌రెడ్డిలు జోక్యం చేసుకుని నచ్చ జెప్పేందుకు ప్రయత్నించినా జడ్పీటీసీలు ఏమాత్రం పట్టించుకోలేదు.

దీంతో తమ అభిప్రాయాలు చెప్పాలని ప్రణాళికతో పొందు పరుస్తామని హామీ ఇవ్వడంతో జిల్లా జడ్పీటీసీలు, ఎంపీపీలు తమ మండలాల్లోని సమస్యలను తెలియజేసి, పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.

అయితే, ముందస్తుగా తయారుచేసిన ప్రణాళికపై మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీఛైర్‌పర్సన్ సునీతారెడ్డి, కలెక్టర్ ఎన్.శ్రీధర్‌లు పెదవి విప్పకపోవడం విశేషం.

అయితే, రూ.40కోట్లతో జిల్లా ప్రణాళికను రూపొందించామని కలెక్టర్ వివరించడం గమనార్హం.

ఇద్దరు ప్రజాప్రతినిధులు, ఇద్దరు అధికారులు మాత్రమే జిల్లా ప్రణాళికను తయారుచేశారు ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు విమర్శిస్తున్నారు.




# భారత్ నిర్మాణ్ వాలంటీర్లతో గ్రామాల రూపు రేఖలు మారాలి

**జిల్లాలోని భారత్ నిర్మాణ్ వాలంటీర్ గ్రామాలలో రాబోవు 6 నెలల కాలంలో స్పష్టమైన మార్పు కనిపించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ సి.హెచ్. విజయమోహన్ ఐ.ఎ.ఎస్. అన్నారు.**

కర్నూలు జిల్లాలోని 196 గ్రామాలలో 3846 మంది భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా నమోదు చేసుకొని వారి వారి గ్రామాలలో వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమని, ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా 'గ్రామ బాగోగుల కోసం మేము' అనే నినాదంతో ముందుకు పోవడం నిజంగా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల వాలంటీర్లతో ముఖాముఖీగా చర్చించాలనే ఉద్దేశ్యంతో డివిజన్ స్థాయిలో 21.08.2014 మరియు 22.08.2014 తేదీలలో 'వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులు, భారత్ నిర్మాణ్ వాలంటీర్ల పాత్ర' పై సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.

ఇందులో కలెక్టరు వివిధ గ్రామాల వాలంటీర్లతో మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, అయితే ఈ పథకాల ఫలితాలు అనుకున్న వారికి అనుకున్నరీతిలో చేరడం లేదని, ఇన్ని పథకాలు అమలవుతున్నా గ్రామీణ ప్రాంతాలలో అనుకున్న మార్పురాలేదని ఈ బృహత్తర కార్యాన్ని నెరవేర్చడానికి అధికార యంత్రాంగంతో పాటు భారత్ నిర్మాణ్ వాలంటీర్లు కదిలి రావాలని పిలుపునిచ్చారు.




ప్రస్తుతం వాలంటీర్లు అక్కడక్కడ చిన్నపాటి కార్యక్రమాలు చేపడుతున్నారని, అయితే అటువంటి కార్యక్రమాల వలన పెద్దగా గుర్తింపు కాని సమాజంలో మార్పు కనపడదని వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను ఉద్యమంలా, విస్తృతంగా గ్రామానికి తీసుకువెళ్ళాలని, గ్రామంలో ప్రతివారు గుర్తుండేలా కార్యక్రమాలు చేపట్టాలని, ఇందులో జిల్లాలోని అన్ని స్థాయిలలోని అధికారులు సహకరిస్తారని హామీ ఇచ్చారు.

ఇందులో భాగంగా రాబోయే ఆరు (6) మాసాలలో అతిముఖ్యమైన రెండు కార్యక్రమాలను విస్తృత స్థాయిలో అమలు చేయాలని కలెక్టరు సూచించారు. అందులో మొదటగా ప్రతి గ్రామంలో కనీసం 10 వేల మొక్కలు నాటి సంరక్షించి, పెంచి పెద్దచేయాలని తద్వారా వాతావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చని, ఉష్ణోగ్రతను తగ్గించవచ్చని, గాలిలో కార్బన్‌డయాక్సైడ్‌ను తగ్గించి ఆక్సిజన్ శాతాన్ని పెంచవచ్చని తెలిపారు.

చెట్లపెంపకం వలన అనేక లాభాలు వున్నాయని, ఇందుకుగాను అందుబాటులో వున్న, అనుకూలమైన వివిధ ప్రభుత్వ పథకాలైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వాటర్‌షెడ్, ఇందిరమ్మ పచ్చతోరణం మరియు ఉద్యాన పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. పథకం అమలులో లబ్ధిదారుల ఎంపిక, మరుగుదొడ్ల నిర్మాణం మరియు సకాలంలో బిల్లుల చెల్లింపులకు అధికారులకు సహకరించవలసిందిగా వాలంటీర్లను కోరారు.

వివిధ ప్రభుత్వ పథకాల అమలులో అవకతవకలు జరగకుండా, దళారుల ప్రమేయం లేకండా చూసే బాధ్యత కూడా భారత్ నిర్మాణ్ వాలంటీర్లు తీసుకోవాలని,పాత మరుగుదొడ్లను కొత్తవిగా చూపే వారిని గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వాలని మరియు ప్రభుత్వ పథకాల అమలులో కాపలాదారులలాగా వ్యవహరించాలని కోరారు.



గ్రామాలలో పలువురు ఇప్పటికి నిరక్షరాశ్యులుగా వున్నారని. అవగాహనలేమి పెద్ద సమస్యగా మారిందని, వివిధ ప్రభుత్వ గుర్తింపు కార్డుల జారీలో నిరక్షరాశ్యులకు సహకరించవలసిందిగా కలెక్టర్ కోరారు.

వర్షం అక్కడో చినుకు ఇక్కడో చినుకు పడతే దాని ప్రభావం ఏమి వుండదు. అదే బాగా కురిస్తే వాగులు, వంకలు పొర్లుతాయి, చెట్లు చిగురిస్తాయి, పంటపొలాలు కళకళలాడుతాయి, చెరువులు, జలాశయాలు నిండుతాయి. త్రాగునీరు, సాగునీరు అందుబాటులోకి వస్తుంది. అలాగే భారత్ నిర్మాణ్ వాలంటీర్లు చిన్న చిన్న పనులే కాకుండా శాశ్వతమైన మరియు స్పష్టమైన మార్పు కన్పించే కార్యక్రమాలు చేపడితే నాలుగు కాలాలపాటు వీరి సేవలు గ్రామస్థులు గుర్తించుకుంటారని తెలిపారు.

అపార్డు సలహాదారుడు జి. జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ, భారత్ నిర్మాణ్ వాలంటీర్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జనవరి 2011 వ సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా చీదేడు గ్రామంలో ప్రయోగాత్మకంగా చేపట్టడం జరిగిందని, తదుపరి ఈ కార్యక్రమం రాష్ట్రంలోని వివిధ గ్రామాలలో చేపట్టడం జరుగుతూ వుందని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో 519 మండలాలలో 1550 గ్రామాలలో 27,300 మంది వాలంటీర్లుగా నమోదు చేసుకొని వారివారి గ్రామాలలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారివారి గ్రామాలలో నిర్వహించే వివిధ గ్రామ సభలలో పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రజలను చైతన్య పరుస్తున్నారని, వివిధ ప్రభుత్వ పథకాల అమలులో పలువురు అధికారులు వాలంటీర్ల సేవలు వినియోగించుకుంటున్నారని తెలిపారు.

వివిధ స్థాయిలలో వాలంటీర్లకు ప్రభుత్వ పథకాల పట్ల మూడు (3) రోజుల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాలంటీర్ల సేవలు ప్రతి ప్రభుత్వ అధికారి వినియోగించుకునే విధంగా గ్రామ, మండల మరియు జిల్లా స్థాయి అధికారులకు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

అన్ని స్థాయిలలో అధికారులు అవసరమైనపుడు భారత్ నిర్మాణ్ వాలంటీర్ల సేవలు వినియోగించుకొని ఆయా శాఖల కార్యక్రమాలు పారదర్శకంగా, సక్రమంగా మరియు సమర్ధవంతంగా అమలు చేసుకోవాలని కోరారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ హరినాధరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం వివిధ నర్సరీలలో పది లక్షల మొక్కలు అందుబాటులో వున్నాయని అవసరమైన వారు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (యం.పి.డి.ఓ) ద్వారా తమకు అందుబాటులో గల నర్సరీ నుండి మొక్కలు పొందవచ్చునని, మొక్కలు నాటిన పిదప ప్రభుత్వ నిబంధనల మేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్), ఇందిరమ్మ పచ్చతోరణం, వాటర్‌షెడ్ (ఐ.డబ్ల్యూ.యం.పి) లాంటి కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, మొక్కలు నాటే కార్యక్రమంలో ఏమైనా ఇబ్బందులు వుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

కార్యక్రమం అనంతరం మరునాడే తేది. 23.08.2014 న వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ వివిధ మండలస్థాయి అధికారులకు తగు సూచనలు, సలహాలు మరియు ఆదేశాలు జారీ చేయడం అత్యంత హర్షనీయం.

పై కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ శ్రీ.జయరామిరెడ్డి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ హరినాధరెడ్డి, అపార్డ్ సలహాదారుడు శ్రీ జి. జయపాల్ రెడ్డి జిల్లా శిక్షణా మేనేజర్లు గిడ్డేశ్వరుడు మరియు నిర్మల్‌దాస్ ఇతర అధికారులు వివిధ గ్రామాల భారత్ నిర్మాణ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కార్యక్రమ ప్రారంభానికి ముందు అపార్డు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ వారు రూపొందించిన వివిధ లఘు చిత్రాల ప్రదర్శన జరిగింది.

*- జి. జయపాల్‌రెడ్డి, సలహాదారు, సి.ఎన్.ఆర్.ఎమ్.*

# త్రాగునీటి సరఫరా- పారిశుద్ధ్య నిర్వహణ



**మానవులకు వచ్చే రోగాలు నూటికి 80% కలుషితమైన నీటిని త్రాగడం వల్లనూ, అపరిశుభ్రత (వాతావరణం) పరిసరాల వల్ల వస్తున్నాయి. ఎక్కువ మంది చిన్న పిల్లలు జబ్బులతో మరణించడానికి కారణం జబ్బులను కలుగజేసే సూక్ష్మక్రిములు నీటి ద్వారా శరీరంలోనికి ప్రవేశించడమే అతిసార, టైఫాయిడ్, రక్త విరేచనాలు, కాలేయపు వ్యాధులు (కామెర్లు), కలరా, చంటిపిల్లల వాతం, నారికురుపు, నలికపాములు మొదలగునవి కలుషిత నీటి వలన కలిగే వ్యాధులు.**

ఈ నీటి కాలుష్యం రెండు రకాలు,

1. సూక్ష్మజీవుల వలన కలుషితం కావడం.

2. రసాయనాల వలన కలుషితం కావడం.

ఈ రెండూ ప్రమాదమే, ఎందుకంటే, ప్రపంచ వ్యాప్తంగా ఒక్క సంవత్సరంలో 13 మిలియన్ల మంది ప్రజలు నీటి కాలుష్యం వలన మరణిస్తున్నారు. అంటే సమస్య తీవ్రత అర్థం అవుతుంది.

### త్రాగునీటి లభ్యత

సాధారణంగా మనం త్రాగేనీటి కోసం ముఖ్యంగా మూడు వనరులపై ఆధారపడుతున్నాం. అవి,

**1. భూ ఉపరితలంపైన ఉన్న నీటి వనరులు:** ఉదా: నదులు, కాలువలు, చెరువులు, కుంటలు మొదలగునవి. ఈ నీటి వనరులు సూక్ష్మక్రిములతో కూడి ఉండే అవకాశం ఎక్కువ. ఇట్టినీరును త్రాగాలంటే బాక్టీరియా, వైరస్‌లను తొలగించే ప్రక్రియలను పాటించాలి. అప్పుడే ఈ నీరు సురక్షితం.

**2. భూగర్భజలం:** ఈ నీటి వనరు 95% సూక్ష్మజీవుల రహితమైనది. ఈ పరంగా త్రాగడానికి శ్రేయస్కరం అనే చెప్పాలి. భూగర్భ జలాలలో రసాయనాల కలుషితం ఉండే అవకాశం ఎక్కువ. భూమిలో ఉండే ఖనిజాల వల్ల ఇది జరుగుతుంది. కనుక మోతాదుకు మించిన

రసాయనాలను తొలగించే పద్ధతులను పాటించడం ద్వారా భూగర్భజలాలను త్రాగునీరుగా వినియోగించడం శ్రేయస్కరం.

**3. వర్షపు నీరు:** ప్రారంభంలో వాతావరణంలోని దుమ్ము, ధూళి, బాక్టీరియా, వైరస్ వంటివి వర్షపు నీరుతో కలిసి ప్రమాదం ఉంది. తదుపరి వచ్చే వర్షపు నీటిని త్రాగడానికి వినియోగించవచ్చు.

అందుబాటులో ఉన్న ఏ జలవనరునైన అభిలాషనీయమైన రీతిలో వినియోగిస్తూ సురక్షిత నీటిని ప్రజలకు సరఫరా చేయటం గ్రామ పంచాయతీల ప్రధాన బాధ్యత.

### మంచి నీటి చెరువు విషయాలలో తీసుకొనవలసిన జాగ్రత్తలు

గ్రామంలోని వారందరికి సుమారు 45 రోజులకు సరిపడ నీరు చెరువుయందు నిల్వ ఉంచుకొనే ఏర్పాటు చేస్తే, వేసవిలో మంచినీటి కాలువలు మూసివేసిన సమయంలో మంచినీటి ఇబ్బంది కలుగదు.

- కాలువల నుండి నీటి బోదెల ద్వారా చెరువులోనికి నీరు పట్టేటప్పుడు ఎటువంటి కాలుష్యాలు చెరువులోనికి చేరకుండా జాగ్రత్త పడాలి. అందుకుగాను నీటి బోదెలను శుభ్రం చేయుట, చెరువు ఇన్‌లెట్, అవుట్‌లెట్‌లు సక్రమంగా పనిచేసే విధంగా ఉంచడం వగైరా చూసుకోవాలి.
- మంచినీటి చెరువులు కాలువ నీటితో నింపటానికి ముందు పాత నీటిని తోడివేసి రెండు రోజులు చెరువును ఎండనిచ్చి చెరువు అడుగు భాగం అంతా బ్లీచింగ్ పౌడర్ చల్లిన తర్వాత నీరు పెట్టాలి.
- చెరువులలో మంచి నీరు తెచ్చుకునే రేవుల వద్ద బ్లీచింగ్ పౌడర్ సంచులలో వేసి కట్టాలి.
- కాలువలలో నీరు సమృద్ధిగా లేని సమయాలలో చెరువలలో ఉన్న నీటిని పొదుపుగా అతి జాగ్రత్తగా వాడుకోవాలి.
- చెరువులలో నాచు వగైరా వ్యాప్తి చెందకుండా పెరుగుదల ప్రారంభినప్పుడే అవి తొలగించవలెను.
- చెరువు గట్లు ఎత్తుగా ఉంచి చుట్టుప్రక్కల ఉండే మురుగు నీరు చెరువులోనికి రాకుండా చూడాలి. చెరవు గట్ల మీద ఆకురాల్చే చెట్లు పెంచకూడదు.
- చెరువులలో బట్టలు ఉతకడం, స్నానం చేయుటం వగైర జరగకుండా, మనుషులు గాని, పశువులుగాని దిగకుండా, చెరువుగట్లపై మల మూత్రాల విసర్జన జరగకుండా చూడాలి.
- చెరువు నీరు యధాతథం (రా వాటర్)గా మంచినీటికి వాడవలసి వచ్చినప్పుడు కాచి, చల్లార్చి, వడపోసి త్రాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి చాటింపు ద్వారా తెలిచజేయాలి. వైద్య ఆరోగ్య శాఖ వారి ద్వారా పంపిణీ చేసే క్లోరిన్ బిళ్ళలు బిందెకు ఒక్కటి చొప్పున వేసి అరగంట అయిన తర్వాత వాడుకొనే విధంగా ప్రజలకు తెలియజేయాలి.
- చెరువు చుట్టూ కంచె(ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలి.

### మంచి నీటి బావుల విషయంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు

- మంచినీటి వాడకపు బావులలో బ్లీచింగ్ పౌడర్ తగు మోతాదులో కలపాలి.
- బావుల చుట్టూ ప్లాట్‌ఫారంలో, మురుగు పోయే ఏర్పాట్లు చూడాలి.
- బావుల చుట్టూ ప్రక్కల పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా శుభ్రంగా ఉండునట్లు చూడాలి.
- బావుల దగ్గరలో పెంటకుప్పలు లేకుండా చూడాలి.
- బావుల వద్ద స్నానం చేయటం, బట్టలు ఉతకటం వగైరా లేకుండా చూడాలి.

### చేతి పంపుల నిర్వహణ విషయంలో తీసుకొనవలసని జాగ్రత్తలు

- చేతిపంపులు ఎక్కడైనా పాడైతే, వెంటనే మరమ్మత్తులు చేయించవలెను. అట్టి మరమ్మత్తులు చేపట్టుటకుగానూ పంపు విడిభాగాలు (స్పేర్ పార్టులు) గ్రామ పంచాయతీలలో కొంత స్టాకు ఎప్పుడూ ఉండు విధంగా చూడాలి.
- చేతి పంపులకు ప్లాట్‌ఫారమ్‌లు, మురుగు పోయే ఏర్పాట్లు(లీడ్ డ్రైయిన్స్) లేనిచోట్ల వెంటనే ఏర్పాటు చేయాలి.
- చేతి పంపుల పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా, చెత్తచెదరాలు వేయకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి.
- చేతి పంపుల వద్ద స్నానం చేయటం, బట్టలు ఉతకటం వగైరా చేయకుండా చూడాలి.

### రక్షిత మంచినీటి పథకాల నిర్వహణలో కొన్ని సూచనలు

**మంచి నీటి స్కీముల నిర్వహణ:**

- ప్రతిరోజు ఉదయం, సాయంకాలం ప్రతి ట్యాంకు (ఓ.హెచ్.ఎస్.ఆర్) లోడుకు సరిపడే బ్లీచింగ్ ద్రావణం కలిపి అరగంట అయిన తర్వాత సరఫరా చేయాలి.
- ప్రతి నెలకు ఒకసారి ఓ.హెచ్.ఎస్.ఆర్ ను శుభ్రం చేయాలి.
- ఓవర్‌హెడ్ ట్యాంక్ పైన, సంప్‌వెల్, వాల్వ్‌పిట్సు పైన, మేన్‌హోల్‌పైన కవర్స్‌తో ఎల్లప్పుడూ మూసి ఉంచాలి.
- వాల్వ్‌పిట్సులో నీరు, చెత్త చెదారం ఉండకుండా, లీకేజీలు లేకుండా చూడాలి.
- బోరులోని నీటి మట్టం ఏ మేరకైన తగ్గుతుంటే, అవసరమైన

ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

- రక్షిత మంచినీటి పథకం ఆవరణ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.
- రక్షిత మంచినీటి పథకం నిర్వహణ చేస్తున్న వివరాలు లాగ్‌బుక్‌లో పొందుపరచాలి.
- రక్షిత మంచినీటి పథకం ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి.

**పైపు లైను నిర్వహణ:**

- పైపులైను లీకేజిలు ఎక్కడైన కనిపించిన వెంటనే (24గంటలలో) అరికట్టాలి. అందుకుగాను అవసరమైన విడిభాగాలను పంచాయితీలో స్టాకు ఉంచుకోవాలి.
- వీలైనంత వరకు పైపులైను వెళ్ళే ప్రక్క మురుగుబోదెలు లేకుండా చూడాలి.
- ప్రతి నెలా వాల్వులు ఉపయోగించి పైపులైనులు శుభ్రపరచాలి.

**కుళాయిల నిర్వహణ:**

- అన్ని కుళాయిలకు ప్లాటుఫారంలు ఉండాలి. మురుగనీరు పోవుటకు తగు ఏర్పాటు (డ్రైయిన్) చేయాలి.
- పబ్లిక్ కుళాయిలు, ప్రైవేట్ కుళాయిలు భూమికి దిగువన గుంతలలో లేకుండా తప్పనిసరిగా భూమికి రెండు అడుగులపైన ఉండేటట్లు చూడాలి.
- ప్రైవేటు కుళాయి కనెక్షన్లు, సంబంధిత గ్రామీణ నీటి సరఫరా విభాగపు ఇంజనీరు వారి అనుమతి లేకుండా ఇవ్వరాదు.
- అక్రమ ప్రైవేట్ కుళాయి కనెక్షన్లు, మోటారు బిగించి అక్రమంగా నీటిని వాడుకోనే వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.
- పబ్లిక్ కుళాయిలకు కార్కులు బిగించి, మంచి నీరు వృధా కాకుండా చూడాలి.

**మోటార్ల నిర్వహణ:**

- మోటారు నిర్వహణ అతి ముఖ్యం మోటారు మరమ్మత్తు వచ్చినప్పుడు అది బాగుచేయుటకు కొంత వ్యవధి పడుతుంది. అలాంటి సందర్భాలలో అదనపు మోటారు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి.
- మోటార్లు పని చేయునప్పుడు వాటి శబ్దాలు వినాలి. అసాధరణమైన శబ్దాలు ఉన్న యెడల జాగ్రత్త పడాలి.
- సాధారణంగా పీక్ అవర్ (ఒకేసారి విద్యుత్ వాడకం జరిగే సమయం)లో ఓల్టేజి సరిపడక మోటార్లు పాడవుతాయి. అందుచేత సంబంధిత ఎలక్ట్రిక్ ఇంజనీరు వారి సలహా ప్రకారం వాడే సమయాన్ని నిర్ణయించుకోవాలి.
- ఎలక్ట్రిక్ వైరింగ్ ఇతర కనెక్షన్లు సరిగా లేకపోవడం వలన రిపేరు వచ్చి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలి.
- మోటారు ఏమైన వేడెక్కిందా? లేదా? గమనిస్తూ ఉండాలి.

**ఫిల్టర్ నిర్వహణ - ముఖ్య అవసరాలు:**

- ఫిల్టర్‌లో ఎప్పుడు కనీసం ఒక మీటరు ఎత్తు నీరు ఉండేటట్లు చూడాలి.
- ఫిల్టర్ ఎప్పుడూ ఎండబెట్టకూడదు.
- ఫిల్టర్‌లో ఎప్పుడూ కనీసం రెండు అడుగుల మందం గల ఇసుక ఉండాలి.
- ఫిల్టర్ నందు గల నీటిపై తేలియాడే వస్తువులు, తెట్టి వగైరా తీసివేయాలి.
- చెరువులోని నీరు ఎక్కువ మట్టి శాతంతో కలిసియునప్పుడు ఫిల్టర్‌లోకి నీరు పంపే పనిచేయకూడదు. ఇలా చేసినచో ఫిల్టర్‌లు తొందరగా పాడవుతాయి. నీరు ఎక్కువగా బురదగా ఉన్నప్పుడు చెరువులోని ఇంటేక్‌వెల్‌లో పట్టికను గొనెసంచిలో కట్టి వ్రేలాడదీయాలి.
- ఫిల్టర్‌లో వడపోత తగ్గినప్పుడు పై ఇసుక పొర అంగుళంలోపు తొలగించాల్సి ఉంటుంది. అప్పుడు ఫిల్టర్‌లో పూర్తినీరు బయటకు పోనివ్వరాదు. ఇసుకపొరపై నుండి 6 అంగుళాల లోతు వరకు మాత్రమే నీటిని బయటకు వదిలి ఇసుక పొర తొలగించిన వెంటనే నీటిని ఫిల్టర్‌లో నిలపాలి. ఈ విషయంలో ఎట్టి శ్రద్ధ చేయకూడదు. ఇసుకపై పొర తీయటం, నీటితో నింపటం వగైరా పనులన్ని ఒకే దినంలో జరిగిపోవాలి.
- ఫిల్టర్ మరమ్మత్తులో ఉన్నప్పుడు సరాసరి చెరువు నీరు సరఫరా చేసినట్లయితే టాం టాం ద్వారా కాచి వడపోసి నీరు త్రాగుమని ప్రజలకు తెలియచేయాలి.

## క్లోరినేషన్ చేయు విధానం

జీవ సంబంధిత కాలుష్యాన్ని నివారించడానికి క్లోరినేషన్ చక్కని మార్గం. క్లోరినేషన్ అనేది ప్రతిరోజు/ప్రతి ఫిల్లింగ్‌కు చేయవలసిన అంశం. అయితే క్లోరినేషన్ ఎలా చేయాలి. ఎంత పరిమాణంలో వాడాలి అను అంశాల గురించి స్పష్టత అవసరం. దీనికి బ్లీచింగ్ పౌడర్‌ను కానీ లేదా ఇతర రసాయనాలను కానీ ఉపయోగించవచ్చు. అన్ని విషయాలను వివరంగా తెలుసుకుందాం.

**బ్లీచింగ్ పౌడర్ కలుపవలసిన మోతాదు:**

| ట్యాంకు పరిమాణం (లీటర్లలో) | మోతాదు (గ్రాములలో) |
|---|---|
| 10,000 లీటర్లు | 30 గ్రాములు |
| 20,000 లీటర్లు | 60 గ్రాములు |
| 30,000 లీటర్లు | 120 గ్రాములు |
| 40,000 లీటర్లు | 180 గ్రాములు |
| 60,000 లీటర్లు | 270 గ్రాములు |
| 90,000 లీటర్లు | 360 గ్రాములు |
| 1,20,000 లీటర్లు | 450 గ్రాములు |
| 2,00,000 లీటర్లు | 600 గ్రాములు |

**బ్లీచింగ్ పౌడర్ కలుపువిధానం:**

పైన చూపిన మోతాదులలో ప్రతి ట్యాంకు లోడుకు బ్లీచింగ్ ద్రావణం కలిపి, 30 నిమిషాలు ఆగిన తర్వాత మాత్రమే నీటిని బయటకు వదలాలి.

బ్లీచింగ్ పౌడర్ స్టాకు పాతబడే కొలదీ దాని పవర్ తగ్గుతుంది. అందుకుగాను కొద్దిగా మోతాదు పెంచవలసి ఉంటుంది. ఎంత మేరకు పెంచవలెనంటే, క్లోరోస్కోప్‌తో గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న కుళాయి నుండి వచ్చునీటిని పరీక్ష చేసిన యెడల, అది 0.2 పి.పి.యమ్. రీడింగ్‌కు సరిపడా రావాలి. ఆ రీడింగ్ రాని యెడల అది వచ్చే వరకు బ్లీచింగ్ పౌడర్ మోతాదు పెంచాలి.

**బ్లీచింగ్ ద్రావణం తయారుచేసే విధానం:**

అవసరమైనంత మేరకు బ్లీచింగ్ పౌడర్ తీసుకొని బకెట్‌లో సరిపడా నీటితో బాగా కలిపి, చిక్కటి ద్రావణంగా తయారు చేయవలెను. ఆ తరువాత మరికొంత నీరు కలిపి పలుచటి ద్రావణంగా చేసి తేర్చాలి. అడుగుభాగాన పిప్పిని వదిలి మిగిలిన ద్రావణాన్ని వేరొక బకెట్‌లోనికి మార్చి, దానిని మాత్రమే ట్యాంకులో కలపాలి.

## బ్లీచింగ్ పౌడర్ కొనేటప్పుడు గమనించవలసిన విషయాలు

నాణ్యమైన (ఐ.యస్.ఐ)దిగా ఉండాలి. తాజాగా(ఘాటుగా) ఉంచాలి. మరియు తయారైన తేదీన గమనించి కొనాలి.

**బ్లీచింగ్ పౌడర్ నిలువ ఉంచడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు:**

తేమలేని ప్రదేశంలో ఉంచాలి. నిల్వ ఉంచే ప్రదేశం చల్లగా ఉండాలి. ప్రదేశంనకు డైరక్టుగా సూర్యరశ్మి తగలకూడదు. బ్లీచింగ్ పౌడర్ నుంచి వచ్చే వాయువులు పోవటానికి అనువుగా కిటికీలు, వెంటిలేటర్లు ఉండాలి, బ్లీచింగ్ బస్తా మూతి ఎప్పుడు బిగించి ఉంచవలెను. వీలైనంత వరకు పింగాణీ జాడీలో కాని, ప్లాస్టిక్ డ్రమ్ములలో గాని భద్రపరచడం మంచిది.

పై సూచనలు అన్నింటిని జాగ్రత్తగా పాటించి, మంచి నీటి విషయంలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత పంచాయితీ వారిదే.

**త్రాగునీటి కాలుష్యానికి త్రాగునీటి సరఫరా సరిగా లేకపోవడానికి కారణాలు పరిష్కార మార్గాలు**

| వ. నె. | త్రాగునీటి కాలుష్యానికి కారణాలు | పరిష్కారం |
|---|---|---|
| 1 | బోర్‌వెల్ చుట్టూ మురుగునీరు చేరడం | మురుగు కాలువల నిర్వహణ సరైన పద్ధతిలో చేయడం. సోక్‌పిట్ త్రవ్వి మురుగు నీటిని మళ్ళించాలి. లేదా మొక్కలకు మళ్ళించాలి. |
| 2 | బోర్‌వెల్ వద్దనే బట్టలు ఉతకడం, గిన్నెలు కడగడం, పశువులను కడగటం వాటి ద్వారా | అవగాహన కల్పించడం ద్వారా పరిష్కరించాలి.అపరాధరుసుము విధించాలి. (పంచాయతీరాజ్ చట్టం అనుబంధం-3 |
| 3 | ట్యాంకులో క్లోరినేషన్ సరిగా చేయకపోవడం పై మూతలు పెట్టకపోవడం | 15రో॥లకు ఒకసారి ఓవర్‌హెడ్ ట్యాంకు క్లీన్ చేయాలి. క్లోరినేషన్ తగిన మోతాదులో తరచూ వేయించాలి. ట్యాంక్ గోడపై శుభ్రపరిచే తేదీని వెయ్యాలి. మరియు లాగ్ బుక్ వ్రాయాలి. |
| 4. | పైపులైను సప్లైలో లీకేజీల వలన పైపు లైనులలో మురుగనీరు చేరడం | ప్లాట్‌ఫార్మ్ తప్పనిసరిగా నిర్మించాలి. |
| 5. | కుళాయి పంపులలో మురుగనీరు చేరటం (గుంత నల్లాలు) | అవగాహన కల్పించడం ద్వారా కుళాయి పంపు పైకి వుండేలా చూడాలి. కుళాయి ఆన్, ఆఫ్ పెట్టుకొనేలా చూడాలి. |
| 6. | పైపు లైన్లున్న మార్గంలో పేడ దిబ్బలు చేయడం | అవగాహన కల్పించడం ద్వారా వారిచేతనే తొలగింపచేయాలి. |
| 7. | ఇతర కారణాలు | - |

### రక్షిత మంచి నీరు అంటే

- వ్యాధి కారక సూక్ష్మ జీవులు లేనిది
- స్వచ్ఛమైనది (రంగు, మడ్డిలేనిది)
- ఉప్పగా ఉండనిది
- అసంబంధమైన రుచి మరియు వాసన లేనిది
- మానవులు ఆరోగ్యానికి హాని కలిగించే అంశాలు లేనిది

- నీటి సరఫరా పథకాల శుద్ధి యంత్రాలను పైపులను క్షయనీయకరణ గావించే లేదా ఆ నీటిలో ఉతకబడిన దుస్తులపై మరకలు ఏర్పరిచే రసాయనాలు లేనిది.

రక్షిత నీరు వినియోగదారుని ఆరోగ్యానికి ఏ విధమైన హాని చేయరాదు. అంతే కాకుండా సూక్ష్మజీవ సంబంధిత, రసాయన సంబంధిత కాలుష్యాలకు అతీతంగా గృహ వినియోగానికి వీలుగా వాసన లేకుండా, స్వచ్ఛంగా ఉండాలి. అందుకే సాధారణంగా గ్రామాలలో నీటిని శుద్ధి చేయడానికి రెండు పద్ధతులను వినియోగిస్తున్నారు. ఒకటి భౌతిక చర్యలు, రెండు రసాయనిక చర్యలు

## గ్రామ స్థాయిలో నీటి నాణ్యతా పరీక్షలు - నీటి నాణ్యత కిట్

జీవ సంబంధిత కాలుష్యం, రసాయనాల కాలుష్యం వలన నీరు కలుషితం అవుతుంది. అట్టి నీటిని తీసుకుంటే ఆరోగ్యం దెబ్బతింటుంది అనే విషయం ముందుగానే తెలుసుకున్నాం. అయితే కాలుష్యం ఉందనే విషయం ఎలా తెలుస్తుంది? దాని పరీక్షలు ఎక్కడ చేసుకోవాలి అనే సందేహం మనకు కలుగక మానదు.

మన రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీకి నీటి నాణ్యతను పరీక్షించే ఫీల్డ్ కిట్ నొకదానిని ప్రభుత్వం సప్లై చేసింది. గ్రామంలో గల అన్ని మంచి నీటి వనరుల నమూనాలను సేకరించి, వాటిలో ఏఏ పారామీటర్స్ ఏఏ మోతాదులో ఉండాలో, అలా కాకుండా నిర్ధిష్ట మోతాదుకు మించి ఉన్నా లేక మెతాదు కంటే తక్కువగా పారామీటర్స్ ఉంటే ప్రజల ఆరోగ్యం ఏ విధంగా ప్రభావితం అవుతుంది అనే విషయాలు ఈ నీటి నాణ్యత పరీక్ష వల్ల తెలుస్తుంది. ఈ నీటి నాణ్యత టెస్టింగ్ ఫీల్డ్ కిట్‌ను ఎలా వాడాలో ప్రతి గ్రామపంచాయితీ సిబ్బందికి శిక్షణ నివ్వడం జరిగింది. ఇట్టి పరీక్షలు ఋతుపవనాల తదుపరి అంటే సంవత్సరానికి రెండు సార్లు నీటి నాణ్యతను పరీక్షించవలసి యుంటుంది.

**ఫీల్డ్ కిట్ వాడకంలో మరియు రక్షణలో చేపట్టవలసిన ముందు జాగ్రత్త చర్యలు:**

- నీటి పరీక్షల కోసం ఫీల్డ్ కిట్‌లో ఉంచబడిన ద్రావణాలు అన్నీ రసాయనాలు, అవి మండే స్వభావం కలవి మరియు అంటుకొనేవి. ఈ ద్రావణాలు (రీఏజెంట్లు) శరీరంపైన, చర్మంపైన ఎట్టి పరిస్థితులలోనూ పడకూడదు. పొరపాటున పడితే, చుక్కలను టిష్యు పేపర్‌తో లేదా గుడ్డతో తుడిచివేయాలి. సాధారణ నీటితో శుభ్రంగా కడుక్కోవాలి.
- ఎట్టి పరిస్థితులలోనూ ఫీల్డ్‌కిట్‌లోని రసాయనాలు లేదా ద్రావణాలు పీల్చడం లేదా త్రాగడం చేయకూడదు. ఈ ఫీల్డ్‌కిట్‌ను ఇందులోని రసాయనాలను ఎల్లప్పుడూ పిల్లలకు దూరంగా ఉంచాలి.
- ఈ రసాయనాలు, ద్రావనాలు ఏవిధమైన దుర్వినియోగ వాడకమైన నిషేధం, హానికరం.
- ఫీల్డ్‌కిట్‌ని వాడినప్పుడు, రసాయనాలు వృధాగా చింది, నేల మీద లేదా బాక్సులోపల పడకుండా చూడాలి. బాక్సులోపల వృధాగా చుక్కలు పడితే టిష్యు పేపర్ లేదా గుడ్డతో తుడిచివేయాలి. నేల మీద పడితే నీటితో కడిగివేయాలి.
- ఫీల్డ్‌కిట్‌ని వాడినప్పుడు, దానిని చిన్న పిల్లలకు, మానసిక బుద్ధిమాంద్యులకు దూరంగా సురక్షిత ప్రదేశంలో ఉంచాలి.
- గ్రామ పంచాయితీల్లో ప్రెసిడెంట్ కస్టోడియన్‌గా ఉంటారు. పాఠశాలల్లో, స్కూలు హెడ్ మాస్టర్ లేదా సైన్స్ టీచర్‌ను ఫీల్డు కిట్‌కి కస్టోడియన్‌గా ఉంచవచ్చు.
- శాంపిల్ సేకరణకి లేదా పరీక్షకు బయటకు వెళ్ళినప్పుడు, ప్రతి ఒక్క శాంపుల్స్ సేకరించిన ప్రదేశంలోనే ఖచ్చితంగా పరీక్షించనవపసరం లేదు. కొన్ని శాంపుల్స్ రకాలను సేకరించిన తరువాత వాటి నన్నింటిని ఒక సాధారణ ప్రదేశంలో పరీక్షించవచ్చు. దీని వలన వరుసగా ప్యాకింగ్ చేయడం, అన్ ప్యాకింగ్ చేయడం మరియు శుభ్రపరిచే ప్రక్రియల వలన కాలం వృధా కాకుండా కాపాడుకోవచ్చు. ఏదేమైనా శాంప్లింగ్ ప్రదేశాన్ని వదిలి వెళ్ళిపోయేలోగా ప్రతి శాంపుల్ కంటైనర్‌ను తప్పనిసరిగా కోడిపై చేయాలి.
- శాంప్లింగ్ సేకరణ తర్వాత వనరుల వివరాలు పూర్తిగా సేకరించి వాటిని నోట్‌బుక్‌లో తప్పనిసరిగా రాయాలి. ఈ నీటి వనరుల వివరాలు నోట్‌బుక్‌లో నమోదు చేసేటప్పుడు ప్రతి శాంపుల్ యొక్క సంబంధిత కోడ్ నెంబర్ కూడా తప్పనిసరిగా నోట్‌బుక్‌లో నమోదు చేయాలి.
- కొన్ని రకాల నీటి శాంపుల్స్‌ను ఒకేసారి పరీక్షించేటప్పుడు సమయం వృధా కాకుండా అన్ని నీటి శాంపుల్స్ మీద ఒక పరీక్షను వరుసగా ఒకేసారి జరపాలి. ఆ తర్వాత వేరే పరీక్షకు వెళ్ళాలి. దీని వలన అనేకమార్లు శుభ్రం చేసి కడుగవలసిన అవసరం తప్పుతుంది.
- కిట్వవేర్(పరికరాలు)ను డిస్టిల్డ్ నీటితో కడిగి శుభ్రం చేయాలి.
- పరీక్షలు పూర్తయిన తర్వాత ఐటమ్స్ అంటే సిరంజిలు, కొలత జాడి, పిల్లర్ మరియు కొనికల్ ఫ్లాస్కు మొదలగునవి తప్పనిసరిగా డిస్టిల్డ్ నీటితో లేదా మినరల్/ బాటిల్ నీటితోనే చక్కగా శుభ్రం చేయాలి. వీటిలో మిగిలిన నీటిని బయట పారబోయాలి లేదా బాగా తుడిచి ఎండబెట్టి ఆ తర్వాత ప్యాకింగ్ చేయాలి.
- పరీక్షలు నిర్వహించిన తర్వాత ద్రావణాలు కలిగి వున్న సీసాలను వాటి మూతలను బయటి మూతలను గాలి తగలకుండా ఎటువంటి లీకేజీలకు తావివ్వకుండా స్క్రూలను గట్టిగా బిగించాలి. వీటి వలన రీఏజెంట్లు ఎక్కువ కాలం సీసాలలో భద్రంగా ఉంటాయి. సీసాపైన పడిన ఎటువంటి లీకేజీలకైనా వెంటనే ఓ టిష్యు పేపర్‌తో సీసాను మూసేసే ముందే శుభ్రంగా తుడిచివేయాలి.

**సి.డి.పి.ఎ.**

# మహిళలు - చట్టాలు

మహిళల హక్కులు మరియు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన

**నివారణలు (చట్టాలు)**

- రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా స్త్రీ పురుషులకు సమానహక్కులు, అవకాశాలు రాజ్యాంగం కల్పిస్తుంది.
- దేశంలో పౌరుల పట్ల వివక్ష ముఖ్యంగా లింగ వివక్ష నిషేధింప బడింది.
- స్త్రీల గౌరవాన్ని కించపరిచే పని ఏదీ చేయకూడదనేది ప్రతి పౌరుడి ప్రాథమిక విధిగా గుర్తించబడింది.
- స్త్రీలకు అనుకూలంగా విచక్షణ పాటించవచ్చు అని ఒక ప్రత్యేక నిబంధన ద్వారా రాజ్యాంగం వీలు కల్పించింది.
- ప్రభుత్వ నియామకాలలో అందరి పౌరులకు సమాన అవకాశాలు కల్పించబడినవి.
- స్త్రీల పట్ల అన్ని విధాల వివక్ష నిర్మూలనకు అంతర్జాతీయంగా ఒప్పందం సెప్టెంబర్ 3, 1981లో అమలులోకి వచ్చినది.
- లింగ ఆధారంగా కనపరిచే వ్యత్యాసాన్ని, వేసె వెలిని, విధించే ఆంక్షలను స్త్రీల పట్ల వివక్ష పై ఒప్పందం ద్వారా నిషేధించబడినవి.
- తరువాత కాలంలో పౌష్టికాహారం, స్వతంత్ర్యంగా జీవించే స్త్రీలు, నిస్సహాయ స్త్రీలు, సమాజం అంచుల్లోకి నెట్టివేయబడిన వర్గాలు, స్త్రీలపై హింస మొదలైన అంశాలు కూడా పై ఒప్పందంలో చేర్చబడినవి.

### ముఖ్య కార్యక్రమాలు

మహిళలు శిశువుల అభివృద్ధి సంక్షేమాన్ని చూడడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రారంభించబడింది. సమగ్ర శిశు అభివృద్ధి సేవల కార్యక్రమాలు (ఐ.సి.డి. ఎస్.) అనాథ మహిళలు మరియు పిల్లల కొరకు వివిధ రకాలైన సేవలు అందించే సంస్థలు వివిధ పథకాలు (బాలికా శిశు సంరక్షణ పథకం, కిశోర బాలికల పథకం, సబల, ఐ.జి.యం. యస్.వై., ఐ.సి.పి.యస్.) వివిధ చట్టాల అమలు (గృహ హింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, మహిళలు మరియు పిల్లల అక్రమ రవాణా నిరోధక చట్టం, జె.జె. చట్టం, నిర్భయ చట్టం).

### చట్టాలు

1. లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 (పి.సి.పి. ఎన్.డి.టి.)
2. బాల్య వివాహ నిరోధక చట్టం 2006
3. ఆంధ్రప్రదేశ్ నిర్బంధ వివాహ నమోదు చట్టం 2002
4. వరకట్న నిషేధ చట్టం 1961
5. గృహహింస రక్షణ చట్టం 2005
6. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం 2013 (విశాఖ జడ్జిమెంటు, జాతీయ మార్గదర్శకాలు - 1997)
7. యస్.సి., యస్.టి. అత్యాచార నిరోధక చట్టం 1989
8. జాతీయ మహిళా కమీషన్ 1996
9. భారత శిక్షస్మృతి 498-ఏ
10. అక్రమ రవాణా నిరోధక చట్టం 1958(పి.ఐ.డి.ఏ)
11. హిందూ వివాహ చట్టం 1955
12. క్రైస్తవ వివాహ చట్టం 1872
13. ర్యాగింగ్ నిషేధ చట్టం
14. ఆస్తి హక్కు చట్టం 1986
15. ఆంధ్రప్రదేశ్ దేవదాసిల నిషేధ చట్టం 1988
16. స్త్రీల అసభ్య చిత్రీకరణ నిషేధ చట్టం 1986
17. సమాన వేతన చట్టం 1976
18. ప్రసూతి చట్టం 1961
19. పౌర హక్కుల రక్షణ చట్టం 1995
20. జాతీయ ఉచిత న్యాయ సహాయ సేవా సంస్థ -2001
21. కుటుంబ న్యాయ స్థానాల చట్టం 1984
22. మహిళా న్యాయస్థానాలు 2004
23. బాల కార్మికులు నిషేధము మరియు క్రమబద్ధీకరణ చట్టం 1986
24. నిర్భయ చట్టం - మహిళలపై అత్యాచార నిరోధక చట్టం - 2014

**1) లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 (పి.సి.పి. ఎన్.డి.టి.)**

ఈ చట్టం ప్రకారం స్త్రీల పట్ల వివక్షత నివారించుటకు, లింగ ఎంపిక మరియు గర్భస్రావం ద్వారా స్త్రీ భ్రూణ హత్యలను నిషేధించబడింది. తల్లికి /బిడ్డకి ఆరోగ్యానికి ఏదైనా హాని కలిగే పరిస్థితుల్లో, జన్యుసంబంధిత వ్యాధులకి మాత్రమే తల్లి అంగీకారంతోనే గర్భస్రావం చేయించుకునే అవకాశం కలదు. స్కాన్ సెంటర్లు/డాక్టర్లు వీటి వినియోగంపై ప్రభుత్వ అజమాయిషీ/నియంత్రణ జిల్లా కలెక్టరు/ మేజిస్ట్రేట్‌కి కల్పించబడినది. అక్రమంగా /అనైతికంగా స్కాన్‌చేసి లింగనిర్ధారణ మరియు వెల్లడి చేయటం చట్టరీత్యా నేరంగా పరిగణించి కఠినమైన శిక్షలు విధించబడును. బాల్య వివాహం నిర్వహించుటకు వేధిక ఇచ్చిన యజమానికి, జరిపించిన వారికి హాజరయినవారు అందరు శిక్షార్హులే.

**2. బాల్యవివాహ నిరోధక చట్టం - 2006**

బాల్యవివాహాలు ఈ చట్టం ప్రకారం పూర్తిగా నిషేధించబడినవి. చట్టప్రకారం, మగపిల్లలకి 21 సం॥ పూర్తయ్యే వరకు, ఆడపిల్లలకు 18 సం॥లు పూర్తయ్యే వరకు జరిగే ఏ వివాహం అయినా బాల్య వివాహమే. 21 సం॥లు దాటిన యువకుడు, చిన్న వయసులోని ఆడపిల్లలను పెళ్ళి చేసుకుంటే, అతనికి 2సం॥ జైలు శిక్ష లేదా రూ. 1,00,000/- జరిమానా లేదా రెండూ విధించబడవచ్చు. బాల్య వివాహాన్ని ఎవరైనా ప్రోత్సహించినా కుదిర్చిన, చేయించినా తల్లిదండ్రులైనా, సంరక్షకులైనా చట్టరీత్యా శిక్షార్హులే. జిల్లా ప్రధాన న్యాయాధికారి ఈ చట్ట పరిధిలో కేసులను విచారించవచ్చు. బాల్య వివాహాన్ని ఎవరైనా జరిపిస్తున్నారని సమాచారం అందితే, వెంటనే ఆ వివాహాన్ని నిరోధిస్తూ నిషేధాజ్ఞ జారీచేసే అధికారం న్యాయాధికారికి ఉంటుంది ఏదైనా సందర్భంలో ఎవరి దృష్టికి రాకుండా బాల్య వివాహం జరిగినచో అట్టి వివాహాన్ని ఈ చట్టంలో రద్దు చేసుకోవచ్చు. బాల్య వివాహ నిరోధక అధికార్లను నియమించి, వారి ద్వారా బాల్యవివాహాలు ఎక్కడైనా జరుగుతుంటే వాటిని విచారించి, దోషులను వారి ద్వారా ఈ చట్టం క్రింద శిక్షంచబడును. ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతుంది/ జరుగబోతుంది అన్న విషయాన్ని బాలల సహాయ హెల్ప్‌లైన్‌కి తక్షణమే తెలియజేసి బాల్య వివాహాన్ని నిరోధించవచ్చు.

**3) ఆంధ్రప్రదేశ్ నిర్బంధ వివాహ నమోదు చట్టం 2002 :**

ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ప్రతి వివాహం కూడా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది. ఈ చట్టం క్రింద వివాహ నమోదు అధికార్లను రాష్ట్ర వ్యాప్తంగా నియమించటమైనది. గ్రామపంచాయతీ/ రెవెన్యూ అధికార్లు గ్రామస్థాయిలో వివాహ నమోదు అధికార్లు. మహిళల యొక్క వివాహం నమోదు చేసుకోవటం వలన చట్టబద్ధత కల్పించబడుతుంది. ప్రతి వివాహం నవోదు చేయుటం వలన నవోదు అధికార్లు బాల్యవివాహాలను నిరోధించవచ్చును.

**4) వరకట్న నిషేధ చట్టం 1961 :**

కట్నం ఇవ్వడాన్ని, తీసుకోవడాన్ని నిషేధించింది. చట్టం ప్రకారం కట్నం ఇవ్వడం, తీసుకోవడం లేదా కట్నం తీసుకోవడంలో దోహదపడడం కూడా శిక్షార్హంగా పరిగణిస్తూ, 5సం॥ తగ్గకుండా జైలు శిక్ష, 15 వేల దాకా జరిమానా విధించడానికి ఆస్కారం ఉంది. సెక్షన్ 4 క్రింద ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ, కట్నం అడిగితే శిక్షాకాలం 6 నెలల నుంచి 2సం॥ వరకు దానితో పాటు 10వేల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు. సెక్షన్ 5 ప్రకారం కట్నం ఇచ్చి పుచ్చుకోవడానికి ఏవైనా ఒప్పందాలు చేసుకుంటే అవి చెల్లవు. సెక్షన్ 7 ప్రకారం నేరం జరిగిన 1 సం॥లోపుగా గుర్తించిన చర్య తీసుకోవచ్చును. పోలీసులుగానీ, బాధితులు, లేక బాధితుల తరపున వారి తల్లిదండ్రులు లేక బంధువులు లేక గుర్తింపబడిన సంక్షేమ సంస్థలు చేసిన ఫిర్యాదును జిల్లా న్యాయాధికారి సెక్షన్8(ఎ) ప్రకారం పైన చెప్పిన 3,4 క్రింద విచారణ జరుగుతున్నట్లైతే కేసు నిరూపించే బాధ్యత నిందితుని పైనే వుంటుంది. సెక్షన్ 8 బి ప్రకారం వరకట్న నిషేధ చట్టం అమలుకై ప్రభుత్వం అధికారులును నియమించాలి. వరకట్న హత్యకు గురైన స్త్రీ వ్రాసిన ఉత్తరాలు కాని తల్లిదండ్రులతో కాని, బంధువులతో, సంఘంతో కాని తనను వరకట్న వేధింపులకు గురిచేసేవారిని చెప్పుకున్న మాటలు సాక్ష్యాలుగా ఉపయోగపడతాయి. అందుకని ఫిర్యాదు ఇచ్చేటప్పుడే ఈ విషయాలను దృష్టిలో పెట్టుకోవాలి.

**5) గృహ హింస రక్షణ చట్టం 2006 :**

**సమభాగం - సహజీవనం**

గృహ హింస అనగా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, లైంగికంగా హింసించడం ఈ చట్టప్రకారం బాధితురాలు ప్రతివాది మధ్య సంబంధం భార్యాభర్తల సంబంధమే కానవసరం లేదు. పుట్టుక ద్వారా, పెళ్ళి ద్వారా, దత్తత ద్వారా కలిసి ఉంటున్న వారైనా ఒకే ఇంటిలో ప్రస్తుతం కాని గతంలో కాని కలిసి నివసిస్తున్న స్త్రీ పురుషులు ఈ చట్ట పరిధిలోకి వస్తారు. బాధితురాలి సమాచారం ఆమె కాని ఆమె తరపున ఎవరైనా హింస జరుగుతుంది లేక జరగబోతుంది అని కాని రక్షణ అధికారికి ఇవ్వవచ్చు. ఈ చట్టం అమలు పరిచే యంత్రాంగం రక్షణ అధికారి, న్యాయ సేవల అధికారి, సేవలు అందించే సంస్థలు ఆశ్రయం అందించే సంస్థలు మరియు పోలీసు అధికారులు.

బాధితురాలికి తప్పనిసరిగా చట్టపరమైన సహాయం గురించి ఉచిత న్యాయసేవలు, ఆర్థిక సహాయం గురించి, ఇతర సేవల గురించి సమాచారాలు బాధితురాలికి తెలియజేయడం రక్షణ అధికారి ప్రధాన బాధ్యత. రక్షణ అధికారి జరిపిన హింసను "గృహ ఘటన నివేదిక" రూపంలో మెజిస్ట్రేట్ కోర్టుకు అందించాలి. మెజిస్ట్రేట్ దరఖాస్తు అందిన 3 రోజులలో మొదటి వాదన వినాలి. 60 రోజులలో తుది తీర్పు వినిపించాలి. గృహ హింస గురించి ప్రాథమికంగా నమ్మిన తరువాత మెజిస్ట్రేటు రక్షణ ఆదేశాలు జారీచేయాలి, బాధితురాలు, కావాలి అనుకుంటే ప్రస్తుతం నివసిస్తున్న ఇంట్లోనే ఉండే హక్కును పర్యవేక్షిస్తారు. మెజిస్ట్రేటు ప్రతివాదికి ఆదేశాలు జారీ చేయవచ్చు మొత్తంగా గాని నెల నెలా ఖర్చులకు గాని చెల్లించడానికి కాలపరిమితిని కూడా ఆదేశించవచ్చును. రక్షణ నిలయాలలో తాత్కాలికంగా నివాసం ఇచ్చి బాధితురాలితో సంబంధాలు కొనసాగించకుండా ఉత్తర్వులు ఇవ్వవచ్చు, ఆర్థిక లావాదేవీలు నిలుపుదల చేసే ఉత్తర్వులు ఇవ్వవచ్చును. ఈ సంస్థలు బాధితురాలికి పిల్లలకు ఆశ్రయం, వైద్య సదుపాయం, కౌన్సిలింగ్ సేవలు అందజేస్తాయి. కౌన్సిలర్ల ఎంపిక వాదప్రతివాదుల ఇద్దరి అంగీకారంతో జరుగుతుంది. కోర్టు ఇచ్చిన రక్షణ ఉత్తర్వులను ఉల్లంఘించినట్లయితే సెక్షన్ 31 క్రింద, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 498 క్రింద పోలీసు వారు తగిన చర్య తీసుకుంటారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ నోడల్ శాఖగా ఈ చట్టం అమలును చేస్తుంది.

**6) పనిచేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు నిషేధ చట్టం (2013) నివారణ, నిషేధ చర్యలు, నష్టపరిహారం)**

**విశాఖ తీరుపులో - సుప్రీం కోర్టు మార్గదర్శకాలు :**

స్త్రీ పనిచేసే ప్రదేశంలో లైంగిక వేధింపు అనగా స్త్రీ పనిచేసే దగ్గర ఆమె భద్రతకి, ఆరోగ్యానికి, ఆత్మ గౌరవానికి భంగం కలిగే ఏ చర్య అయినా, ఆర్గనైజేడ్/ అన్ ఆర్గనైజ్డ్/ ప్రభుత్వ / ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న క్లైంట్స్, కస్టమర్స్ మరియు ఇళ్ళల్లో పనిచేసే కార్మికులు వారి వయస్సు, ఉద్యోగ స్థాయితో సంబంధం లేకుండా పనిచేసే మహిళలందరికి వర్తించును. ఉద్యోగం కల్పించినవారు - ఉద్యోగులు మధ్య సంబంధం అన్ని ప్రదేశాలలో ఉద్యోగులు- పర్మినెంట్/టెంపరరీ/ రోజువారీ వేతనం పొందే వారు/ వాలంటీర్స్. నష్టపరిహారం, చర్యలు తీసుకొనుటకు పదిమంది సభ్యులు అంతకన్నా ఎక్కువ సభ్యులు ఉన్నచో ఆ సంస్థలలో నలుగురు సభ్యులతో స్థానిక కమిటీలని ఏర్పాటుచేసి చర్యలు తీసుకోవాలి. స్థానిక కమిటీ గృహాలలో పనిచేసే కార్మికుల నుండి ఫిర్యాదులు తీసుకోవచ్చు. సమస్య వచ్చిన 3 నెలల లోపు కమిటీకి రిపోర్టు చేయవలెను. 90 రోజులలో పరిష్కారం చూపవలెను.

**7. నిర్భయ చట్టం - 2013 :**

ఈ చట్టంను 2013 లో కేంద్ర ప్రభుత్వం కొత్త ఢిల్లీలో ఒక కంపెనీలో పనిచేస్తున్న బాలికపై సామూహికం అత్యాచారం జరపడం పై నిరసనలు లేచాయి. అత్యాచారంకు పాల్పడిన నలుగురిలో ఒకరు మైనర్‌బాలుడు. వారు నేరంకు పాల్పడినట్లు అయితే శిక్షార్హుడు అనంతరం జస్టిస్ వర్మ కమిటీని వేయడం. వర్మ కమిటీ మహిళలపై లైంగిక అత్యాచారంకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సూచించింది. జనవరి 23, 2013. వర్మ కమిటీ సిఫారుసులననుసరించి పార్లమెంటు నిర్భయ చట్టం 2013ను పాస్ చేసింది. మహిళల హక్కులను గౌరవించడం వారికి సమానత్వం కల్పించడం. ఫిర్యాదులను నమోదు చేయని అధికారులను శిక్షించడం కమ్యూనిటీ పోలిస్ వ్యవస్థను పటిష్టం చేయడం వాటిని పొందుపరచి నిర్భయ చట్టంను పార్లమెంట్‌లో పాస్ అయింది. దాని వలన దేశంలో మహిళలో అవగాహన పెరిగింది. లైంగిక వేధింపులు తగ్గాయి. మహిళల సాధికారికతకు, వారి రక్షణకు కృషి చేయడం జరుగుతుంది.

**8. గృహ హింస నిరోధక చట్టం :**

గృహ హింస నిరోధక చట్టం నుంచి మహిళలకు రక్షణ కల్పించడానికి 2005లో కేంద్ర ప్రభుత్వం గృహ హింస నిరోధక చట్టాన్ని తీసుకొని వచ్చింది. ఇది 2006, అక్టోబర్ 26 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం అమలుకు రాష్ట్ర మహిళాభివృద్ధి- శిశు సంక్షేమ శాఖ 104 మంది రక్షణాధికారుల (మహిళాభివృద్ధి - శిశు సంక్షేమశాఖకు చెందిన అధికారులు 23 మంది, 81 మంది ఆర్.డి.వో.లు) ను నియమించింది. మరో 72 మంది సర్వీసు ప్రొవైడర్లను కూడా నియమించింది. ఇతర సహాయక సిబ్బంది, తదితర వ్యయానికి గాను 50 లక్షల రూపాయలను కేటాయిస్తారు. ఈ సిబ్బందిలో 46 మంది కౌన్సిలర్లు, 23 మంది డి.ఇ.ఓ.లు, 46 మంది మెసెంజర్లు (పోలీసు శాఖ నుంచి డిప్యూటేషన్) ఉన్నారు. చట్టం పకడ్బందీ అమలుకు వీరు కృషి చేస్తారు.

అయితే, ప్రభుత్వం ఇన్ని రకాలైన పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఈ సౌకర్యాల అమలు, ఆశించిన స్థాయిలో జరగటం లేదనే వాదనలు ఉన్నాయి. గ్రామపంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలు కూడా వీటి అమలులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. అప్పుడే మహిళాభివృద్ధి, మహిళా సాధికారత పూర్తి స్థాయిలో సాధ్యం కాగలవు.

**9) మహిళలపై జరిగే వివిధ నేరాలకు చట్టాల ద్వారా తీసుకోవలసిన చర్యలు :**

ఒక స్త్రీ/బాలిక పై ఎలాంటి నేరం జరిగినా, ఆ మహిళ కాని, వారి కుటుంబ సభ్యులు లేక ఇరుగు పొరుగు సమాజం కాని, స్వచ్ఛంద సేవా సంస్థలు/ వ్యక్తులు మరియు స్థానిక సంస్థలు ముందుగా ఆ నేరాన్ని రిపోర్టు చేరేలా, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలి. చేయడానికి కావలసిన ధైర్యాన్ని, సహకారాన్ని అందరూ ఆమెకి, ఆమె కుటుంబానికి అందించాలి.

ఏ నేరంలోనైనా దోషులని శిక్షింపవలెనంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడాలి. నే ర పరిశోధన, మరియు కోర్టులో వారి మీద కేసు నడిపించే బాధ్యత పోలీసు యంత్రాంగానిది. ఆ తరువాత పోలీసులు న్యాయస్థానం, చట్టానికి లోబడి తక్షణము చర్యలు తీసుకోవాలి.

ప్రస్తుత సమాజంలో బాలికలు/ మహిళలపై జరుగుతున్న నేరాలలో అత్యంత కిరాతకమైనవి అత్యాచారం, వరకట్న దురాచారం. అత్యాచారం జరిగినప్పుడు ఇప్పటివరకు ఇండియన్ పీనల్ కోడ్‌లోని (ఐ.పి.సి.) సెక్షన్స్ - 375,376 క్రింది, ఎట్రాసిటి చట్టం క్రింద కేసు నమోదు చేసి దోషులని శిక్షించవచ్చు.

**10. ఐ.పి.సి. -375 మరియు 376 సెక్షన్‌లో అత్యాచారం కేసులో ఎలాంటి శిక్షలు వేయవచ్చు**

స్త్రీకి ఇష్టం లేకుండా ఆమెను బలవంతంగా కాని లేక బెదిరించిగాని ఆమెపై అత్యాచారం చేసినట్లయితే, లేక ఆమెకు మతి స్థిమితం లేకపోయినా, లేక మత్తులో ఉన్నా, లేక అతను మత్తు మందు ఇచ్చి ఆమెపై అత్యాచారం చేసినా అతనికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తారు.

భార్య వయస్సు 12 సంవత్సరాల లోపు ఉన్నప్పుడు ఆమె భర్త ఆమెతో రతి జరిపినచో, ఆ భర్త ఆమెపై అత్యాచార నేరం చేసినవాడు అవుతాడు. అతనికి రెండు సంవత్సరాల జైలుశిక్ష లేక జరిమానా లేక రెండూ విధిస్తారు.

భార్యభర్తలు న్యాయపరమైన ఎడబాటులో అనగా జ్యుడీషియల్‌గా విడిపోయినప్పుడు భర్త ఆ భార్యపై అత్యాచారం చేసినచో అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తారు.

**ఐ.పి.సి. సెక్షన్ 376-బి**

ప్రభుత్వ ఉద్యోగి తన దగ్గర పనిచేస్తున్న స్త్రీలపైగాని లేక తన ఆధీనంలో ఉన్న స్త్రీలపై గాని అత్యాచారం చేసినట్లయితే, అట్టివారికి 5 సం.లు జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తారు.

**ఐ.పి.సి. సెక్షన్ 376-సి**

జైలు సిబ్బంది జైలులో ఉన్న ఖైదీలపైగాని లేక వారి ఆధీనంలో వున్న స్త్రీలపై గాని అత్యాచారం చేసినట్లయితే, అట్టివారికి 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధింపబడును.

**ఐ.పి.సి. సెక్షన్ 376-డి**

హాస్పిటల్ సిబ్బంది హాస్పిటల్‌లో ఉన్న స్త్రీలపై అత్యాచారం చేసినట్లయితే, ఇట్టివారికి 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తారు.

**ఐ.పి.సి. సెక్షన్ 376-2(జి)**

18 సంవత్సరాల లోపు బాలికలపై అత్యాచారం చేసినా, లేక చేయటానికి ప్రయత్నించినా అట్టివారికి జీవిత ఖైది లేక 14 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా లేక రెండూ విధిస్తారు.

**ఐ.పి.సి. సెక్షన్ 376 మరియు 376 (2)**

ఒక మహిళ/బాలికపై ఒకరి కన్నా ఎక్కువ మంది అత్యాచారం చేసినట్లయితే, దానిని గ్యాంగ్ రేప్‌గా పరిగణించి అట్టివారికి జీవిత ఖైదీ లేక 14 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా లేక రెండూ విధిస్తారు.

**ఐ.పి.సి. సెక్షన్ 420**

ఐ.పి.సి. సెక్షన్ 420 ప్రకారం ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తిని మోసం చేసినట్లయితే ఈ సెక్షన్ క్రింద శిక్షార్హుడు. అదేవిధంగా ఒక పురుషుడు ఒక స్త్రీని మోసం. చేసినట్లయితే అతనే కూడా శిక్షించబడును. ఈ సెక్షన్ క్రింద 7 సం.ల జైలు శిక్ష మరియు జరిమానా విధింపవచ్చును.

**ఐ.పి.సి. సెక్షన్ 354**

ఎవరైనా దురుద్దేశంతో స్త్రీల శరీరాన్ని లైంగిక పరంగా తాకినా, లేక వేధించినా, వారి స్త్రీత్వానికి భంగం కలుగచేసినా (స్త్రీల ఎడల లజ్జాకరంగా, అవమానకరంగా ప్రవర్తించినా) అట్టివారిని ఈ సెక్షన్ క్రింద 7 సంవత్సరాల జైలు శిక్ష లేదా జరిమానా లేక రెండూ విధించవచ్చును. ఈ నేరం బెయిలు మంజూరు కానటువంటిది.

**ఐ.పి.సి. సెక్షన్ 509**

ఏ ఒక్క స్త్రీ త్వానికి అవమానం కలిగే విధంగా మాట్లాడినా, సైగలు చేసినా, ఏదైనా వస్తువును ప్రదర్శించినా అట్టివారిపై ఈ సెక్షన్ క్రింద ఒక సంవత్సరం జైలు శిక్ష లేదా జరిమానా లేక రెండూ విధించవచ్చును.

**ఐ.పి.సి. సెక్షన్ 349 ఎ**

వివాహం అయిన స్త్రీని ఆమె భర్తగాని, అతని బంధువులుగాని

శారీరకంగా గాని, మానసికంగా గాని, మరే ఇతర కారణం చేతనైనా హింసించినట్లయితే, అట్టివారికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చును.

**ఐ.పి.సి. సెక్షన్ 304 బి**

ఒక వివాహిత మహిళ చావుని ఈ క్రింది సందర్భాలలో వరకట్నపు చావుగా పరిగణిస్తారు.

- వివాహం జరిగిన 7 సంవత్సరాలలోపు ఒక వివాహిత స్త్రీ చనిపోతే, వంటిపైన కాలిన గాయాలు గాని లేక ఇతర గాయాలు లేక అసహజ మరణం అయితే
- ఎక్కువ వరకట్నం తెమ్మని వివాహిత స్త్రీలను చావటానికి ముందు శారీరకంగా లేక మానసికంగా హింసకు గురిచేసిన సందర్భాలలో మహిళా చనిపోతే, అలాంటి మరణాలను.

ఈ సెక్షన్ క్రింద నేరస్తులకి 7 సంవత్సరాల జైలు శిక్ష నుంచి జీవిత ఖైదు వరకు విధించవచ్చును.

**ఐ.పి.సి. సెక్షన్ -306**

ఇతరుల ప్రోద్భలం వల్ల ఒక స్త్రీ గాని మరెవరైనా గాని ఆత్మహత్య చేసుకుంటే అట్టి ప్రోద్భలం చేసినవారికి ఈ సెక్షన్‌లో 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించబడును.

**11. వరకట్న నిషేధ చట్టం, 1961**

వరకట్న నిషేధ చట్టం 1-7-1961 వ తేది నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టం క్రింద చట్టం కట్నం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరంగా పరిగణించబడును.

కట్నం ఇచ్చిన వారికి, తీసుకున్నవారికి 5సం.ల జైలు శిక్ష మరియు రూ.10,000ల వరకు గానీ లేక కట్నం సొమ్ముతో సమానమైన మొత్తం అని జరిమానా విధించవచ్చును.

వివాహా విషయాలలో ఏ డిమాండు చేసినా అది నేరమే అవుతుంది. నేరం ధృవీకరణ అయినట్లయితే 2 సం.ల జైలు శిక్ష మరియు పదివేల రూపాయలు వరకు జరిమానా విధించవచ్చును.

సెక్షన్6 ప్రకారం కట్నం సొమ్మును భార్య, ఆమె వారసులు కోర్టు ద్వారా రాబట్టుకోవటం.

ఏ వ్యక్తయినా వివాహ విషయంగా ఆ వివాహానికి సంబంధించి వరకట్నాన్ని తీసుకొంటే, ఆ వ్యక్తి ఆ వరకట్నాన్ని వివాహం చేసుకుంటున్న స్త్రీ (వధువుకు) కి ఈ క్రింది విధంగా తిరిగి ఇవ్వాలి.

1. వివాహానికి ముందే వరకట్నం తీసుకుంటే, వివాహం జరిగిన ఏతేదీ నుండి మూడు నెలలలోపు.

2. వివాహం నాడు కాని ఆ తరువాత గానీ వరకట్నం తీసుకుంటే వరకట్నం తీసుకున్న రోజు నుంచి మూడు నెలలలోపు.

**సెక్షన్ -6(3)**

పెండ్లి జరిగిన రోజు నుండి 7 సం.లలోపు పెండ్లి చేసుకున్న స్త్రీ చనిపోయి, ఆ చావు సహజ మరణం కాకుండా వుంటే ఆమెకు రావలసిన ఆస్తిని ఆమె సంతానం లేకపోతే, ఆమె తల్లిదండ్రులకు ఇవ్వాలి. ఆమెకు సంతానం ఉంటే, ఆ సంతానానికి ఇవ్వవలెను. అలా వరకట్నం తిరిగి ఇవ్వకపోతే ఆ వ్యక్తికి 6 నెలల నుండి 2సం.ల వరకు జైలు శిక్ష లేదా 5 వేల నుండి 10 వేల రూపాయల వరకు జరిమానా లేక రెండూ వేయవచ్చును.

పైనా చెప్పినట్లుగా ఏ వ్యక్తయినా తీసుకున్న వరకట్నం వధువుకు తిరిగి ఇవ్వకపోతే ఆ వ్యక్తికి పైన చెప్పిన శిక్షలు విధించడమే కాకుండా కోర్టువారు ఫలానా గడువు లోపల ఆ వరకట్నపు ఆస్తిని వధువుకు తిరిగి ఇవ్వమని కోర్టు ఆదేశిస్తుంది.

**సెక్షన్ -6(3-ఎ)**

ప్రకారం పైన ఇచ్చిన ఆదేశాన్ని గడువులోపు ఇవ్వకపోతే, ఆ ఆస్తికి సమాన విలువ కలిగిన మొత్తాన్ని, జరిమానాగా వసూలు చేసి వధువునకుగాని ఆమె తల్లిదండ్రులకుగానీ, ఆమె సంతానానికి గాని ఇవ్వవలెను. ఈ చట్టం అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వరకట్న నిరోధక అధికారులను నియమించింది. కేసు వీరి ద్వారా కాని, సంబంధిత మొదటి తరగతి మెజిస్ట్రేట్ కోర్టులో కాని లేక పోలీసు వారి ద్వారా కాని, లేక ప్రైవేటు కంప్లెయింట్‌గా కాని వేసి న్యాయం పొందవచ్చును.

ఇలాంటి నేరాల నుండి స్త్రీలు/ బాలికలు ధైర్యంగా వారికున్న హక్కుతో చట్టానికి లోబడి సత్వర న్యాయం పొందటానికి సమాజంలో ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలి.

## నేరాన్ని పోలీసులకు సమాచారం అందించి ఎఫ్.ఐ.ఆర్. ఎలా నమోదు చేయాలి :

ఎఫ్.ఐ.ఆర్. ( ప్రథమ సమాచార రిపోర్టు) ని సెక్షన్-154 (సి.ఆర్.పి.సి.) క్రిమినల్ ప్రొసీజరల్ కోడ్ ప్రకారం నమోదు చేయాలి.

ఎఫ్.ఐ.ఆర్. అనగా ఒక నేరం జరిగినప్పుడు గాని లేక జరగబోతుందని అనుమానించినప్పుడు గాని ఎవరైనా దగ్గరలో ఉండే పోలీసు ఆఫీసర్‌కు ఒక ఫిర్యాదు రూపంలో ఇచ్చే సమాచారాన్ని ఎఫ్.ఐ.ఆర్. అంటారు.

కేసు నిరూపణకి ఎఫ్.ఐ.ఆర్. పునాది లాంటిది. ఎఫ్.ఐ.ఆర్.లో తెలియపరచవలసిన విషయాలు 1. నేరం వివరాలు 2. నేరం జరిగిన స్థలం 3. నేరం జరిగిన తేది. 4. నిందితుని వివరాలు 5. సాక్షుల వివరాలు

**ఎఫ్.ఐ.ఆర్.**

- ప్రథమ సమాచార రిపోర్టును ఘటన జరిగిన వెంటనే ఎంత త్వరగా నమోదు చేయగల్గితే, అంత మంచిది. కేసు వివరాలు ఏమీ తారుమారు చేయడానికి ఆస్కారం ఉండదు.
- ప్రథమ సమాచారం రిపోర్టు ఇచ్చినవారు ఆ రిపోర్టు మీద సంతకం చేయాలి.
- ప్రథమ సమాచారం రిపోర్టు కాపీని, నేర సమాచారం ఇచ్చిన వ్యక్తికి పోలీసువారు ఉచితంగా ఇవ్వాలి.
- పోలీసు ఆఫీసరు ప్రథమ సమాచార రిపోర్టును (ఎఫ్.ఐ.ఆర్.) నమోదు చేయాలి.

ప్రథమ సమాచార రిపోర్టును పోలీసు ఆఫీసరు నమోదు చేయకపోతే ఆ వ్యక్తి తన ఫిర్యాదును స్వయంగా గాని లేక పోస్టు ద్వారాగాని జిల్లా పోలీసు సూపరింటెండ్‌కు తెలియజేయాలి. అట్టి కేసును పోలీసు సూపరింటెండెంట్ తన క్రింది పోలీసు అధికారిని విచారణ జరపమని ఉత్తర్వులు ఇవ్వవచ్చును.

లేక సంబంధిత మెజిస్ట్రేటు గారిని కోర్టులో కేసు పెట్టవలెనని పిటిషన్ ఇవ్వవచ్చును. ఆ మెజిస్ట్రేటు అట్టి ఫిర్యాదును క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ - 200 క్రింద దర్యాప్తు చేయడానికి సంబంధిత పోలీసు అధికారిక ఆదేశాలు ఇవ్వాలి.

## మెడికల్ రిపోర్ట్

అత్యాచార కేసులలో ఎఫ్.ఐ.ఆర్. నమోదుకాగానే సంబంధితతత పోలీసే ఆఫీసరు ఆ బాధిత మహిళలకి 24 గంటలలోపు తాలుకా వైద్యశాలలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ చేత పరీక్షలు చేయించి తగిన ఆధారాలను సేకరించి కోర్టులో కేసు నమోదు సమయంలో ఇవ్వాలి.

## పోలీసు అధికారి కేసుకు సంబంధించిన సాక్ష్యాలని ఎలా ధృవీకరించాలి

ఒక నేరాన్ని దర్యాప్తు చేయడానికి అధికారం కలిగిన పోలీసు అధికారికి ఆ నేరానికి సంబంధించిన విషయాలు తెలిసిన ఏ వ్యక్తినైనా విచారించే అధికారం ఉంది. పోలీసు సాక్షి నుండి సాక్ష్యంకోసం క్రిమినల్ కోడ్ సెక్షన్ 161 క్రింద స్టేట్‌మెంట్ తీసుకొని కోర్టుకి సమర్పించాలి. పోలీసు దర్యాప్తులో ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై సాక్షులు సంతకం చేయనక్కర్లేదు.

## కోర్టులో నేరవిచారణ

నేరం తాలూకు దర్యాప్తు పూర్తి అయిన తరువాత తగు సాక్ష్యాధారాలను చూపుతూ పోలీసు వారు ముద్దాయి పైన నేరారోపణ చేస్తూ ఛార్జ్ షీటును కోర్టులో దాఖలు చేస్తారు. ఛార్జీషీట్ కోర్టులో వేసినప్పటి నుండి క్రిమినల్ కేసు మొదలవుతుంది.

కోర్టు ముద్దాయిపైన ఛార్జిమోపి, అందుకు అతని సంజాయిషీని కోరుతుంది. ముద్దాయి కోర్టువారికి సంజాయిషి ఇచ్చిన తరువాత కోర్టులో ప్రాసిక్యూషన్ మొదలవుతుంది. ప్రాసిక్యూషన్ వారు సాక్షులను కోర్టు ముందు హాజరుపరిచి, వారి సాక్ష్యాన్ని అంటే నేరాన్ని గురించి వారికి తెలిసిన విషయాలను కోర్టువారితో రికార్డు చేయించుతారు. ముద్దాయి తరపు లాయర్లు ఆ సాక్షులను ఎదురు ప్రశ్నలు వేస్తారు. (అంటే క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు) ప్రాసిక్యూషన్ వారు కేసుకు ఆధారపడే అన్ని డాక్యుమెంట్లను కోర్టులో దాఖలు చేస్తారు.

ప్రాసిక్యూషన్ వారు సాక్షులందరినీ విచారించిన పిదప ముద్దాయిని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్313 క్రింద సంజాయిషీ కోరతారు. ముద్దాయి తన తరపున చెప్పుకోవలసినదేమైనా ఉంటే కోర్టువారికి చెప్పుకుంటారు. ఈ తరువాత ముద్దాయి తన తరపున సాక్షులను కోర్టు ముందు ప్రవేశపెట్టి వారి సాక్ష్యాన్ని కోర్టువారితో రికార్డు చేయించడం జరుగుతుంది. ఈ సాక్షులను ప్రాసిక్యూషన్ వారు ఎదురు ప్రశ్నలు వేయడం (క్రాస్ ఎగ్జామినేషన్) జరుగుతుంది. ఆ తరువాత ప్రాసిక్యూషన్ వారి వాదనలు, ముద్దాయి వాదనలు విన్న తరువాత కోర్టువారు కేసులో తీర్పు ఇస్తారు.

## ఉచిత న్యా య సహాయక కేంద్రాలు

ప్రభుత్వం తరుపున బాధితులకు ఉచిత తక్షణ న్యాయ సహాయాన్ని అందించడానికి కేంద్రస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జిల్లా మరియు మండల స్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయ సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయటమైనది.

ఈ కేంద్రాలలో న్యాయసహాయం అవసరమైన బాధితులు న్యాయసహాయం కోరిన వెంటనే వారికి అవసరమైన న్యాయవాదులను ఏర్పాటు చేసివారి యొక్క కేసు పూర్వా పరాలని పరిశీలించి అవసరమైన విధంగా కోర్టులో కేసు నిరూపించుకోవటానికి తగిన చర్యలు తీసుకుంటారు. ఇట్టి చట్టాలు సమర్ధవంతంగా, నిశ్పక్షపాతంగా అమలు చేసినప్పుడు మహిళలపై దౌర్జన్యాలు అత్యాచారాలు నిరోధించబడతాయి.

**-కె. యాదయ్య,**
**జాయింట్ డైరెక్టర్, అపార్డ్**



# శ్రీవరి సేద్యంతో సత్ఫలితాలు

**శ్రీవరి సేద్యంతో సత్ఫలితాలు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వరినీటిలో బతుకుతుంది. కాని నీటి మొక్క మాత్రం కాదు. ఎక్కువ దిగుబడిని ఇవ్వాలంటే పొలంలో నీరు నిల్వ ఉండాలని రైతుల భావన. నీరు ఉండడం వల్ల మొక్కలు గాలి పీల్చుడానికి వేళ్ళలో శక్తిని ఉపయోగించి ఉపసంచులు తయారు చేస్తుంది. అంటే ధాన్యం తయారీకి ఉపయోగపడే శక్తి వేరే పనికి ఉపయోగపడుతుంది. శ్రీ పద్ధతిలో చిరుపొట్ట దశవరకు వరిపొలంలో నీరు లేకుండా చూడాలి. ఆ తరువాత ఒక అంగుళం లోతులో మాత్రమే నీరు అందిస్తే సరిపోతుంది. సాధారణంగా వరి పండించాడానికయ్యే నీటిలో 60-70 శాతంతో శ్రీపద్ధతి ద్వారా సాగుచేయవచ్చు.**

### నీటి యాజమాన్యం

పొలం తడిగా ఉండాలి. గాలి నీరు నిల్వకూడదు. నీరు ఎక్కువైతే బయటకు పోవడానికి వీలుగా ప్రతి రెండు మీటర్లకు ఒక కాలువ ఏర్పాటు చేయాలి. చిరుపొట్ట దశకు పొలాన్ని తేమగా ఉండేటట్లు తడిపెడుతూ నీటిని బయటకు తీస్తూ అంతరసేద్యం చేసి కలుపు రాకుండా చూడాలి. చిరుపొట్ట దశనుండి గింజ ముగిసేవరకు ఒక అంగుళం లోతు ఉండేటట్లు మాత్రమే నీరు నిలగట్టాలి. శ్రీ సేద్యంలో ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను తూచా తప్పకుండా పాటిస్తే ఒక్కొక్క మొక్కకు 50 నుండి 80 పిలకల వరకు వచ్చి తద్వారా అధిక దిగుబడి వస్తుంది. తక్కువ నీటితో లాభదాయకంగా అత్యధిక దిగుబడి పొందగలం.

### శ్రీవరి సాగులో లాభాలు

అధిక దిగుబడి ధాన్యం, గడ్డి లభిస్తుంది. వారం రోజుల ముందుగానే కోతకు వస్తుంది. తక్కువ విత్తనం (ఎకరాకు రెండు కిలోలు మాత్రమే) తక్కువ నీటితో సాగుచేయవచ్చును. సూక్షజీవుల అభివృద్ధితో భూసారం పెరుగుతుంది.

### నారుమడి యాజమాన్యం

రెండు కిలోల విత్తనాలను ఒక సెంటు భూమిలో చల్లి నారు పెంచితే ఎకరాకు సరిపోతుంది భూమిని మెత్తగా దున్ని ఎత్తుమడులు చేసి మట్టి జారిపోకుండా నారుమడి చుట్టూ చెక్కతో గాని, బొగ్గలతో గాని ఊతం ఏర్పాటు చేయాలి. నారుమడి తయారైన తరువాత చివికిన మెత్తటి పశువుల ఎరువును ఒక పొలంగా చల్లి దానిపైన మొలకెత్తిన విత్తనం పలుచగా చల్లాలి. పైన మరలా మరో పొర పశువుల ఎరువు చల్లి గడ్డితో కప్పి నీటి యాజమాన్యం చేయాలి.

### పొలం తయారీగా విధానం

పొలాన్ని జాగ్రత్తగా చదును చేసుకోవాలి. నీరు నిల్వకుండా ఒక వైపు పోయేటట్లు చూసుకోవాలి. ఈ పద్ధతిలో పొలం తడిగా ఉండాలి గాని నీరు నిల్వకూడదు. దమ్ముచేసి చదును చేసిన పొలంలో చేతితో లాగే దంతెలాంటి పరికరంతో (మార్కర్‌తో) పది అంగుళాల దూరంలో నిలువుగా, అడ్డంగా గీతలు గీయాలి. నాటు సమయంనకు ముందే చేలో బాగా చివికిన సేంద్రియ ఎరువు తగినంత వేయాలి. ఆయా ప్రాంతాలకు సిఫార్సు మేరకు వాడే రసాయనిక ఎరువులు మోతాదును క్రమేపి తగ్గించుకుంటూ దానికి సరిపడే మోతాదులో సేంద్రియ ఎరువులు వాడాలి.

### లేతనారు నాటడం

8-12 రోజుల వయసు గల రెండు ఆకుల నారును మాత్రమే నాటాలి. నారుమడి నుండి నారు పీకకుండా మట్టితో సహా పెకిలించి పొలంలో తీసుకువెళ్ళి, గింజ బురదవేళ్ళతో సహా 10-10 అంగుళాల ఎడంగా గీతలు కలిసే ప్రాంతంలో ఒక్కొక్క మొక్కను పైపై నాటాలి.

### కలుపు నివారణ

పొలంలో నీరు నిల్వకుండా చూస్తాము కాబట్టి కలుపు సమస్య ఎక్కువ కలుపు నివారణకు రోటరీవీడర్‌తో నాటిన 10 రోజులకు ఒకసారి, ఆ తర్వాత 10రోజుల వ్యవధిలో మరో మూడుసార్లు నేలను కదిలిస్తే కలుపు సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది నత్రజనిని స్థిరీకరిస్తాయి.

### శ్రీవరి సాగులో సమస్యలు

ఈ పద్ధతిలో నాటడానికి ఎక్కువ కూలీలు అవసరం రైతు పద్ధతుల కంటే దాదాపు 40 శాతం కూలీల ఖర్చు పెరుగుతుంది.

రైతు స్థాయిలో ప్రత్యేకంగా డెల్టా ప్రాంతంలో పొలంలో నీటి యాజమాన్యం రైతుల చేతిలో లేక పోవడం నీరు నిల్వవుండే భూములు, చౌడు భూములు శ్రీవరి సాగుకు ఎ....రావు మనుషులు నడిపే రోటరీవీడర్ పొలంలో నడపడం కష్టం.

**ఐ & పి.ఆర్.**

# పంచాయతీ ఆస్తుల పరిరక్షణ

**గ్రామపంచాయతీకి సంక్రమించిన లేదా ఇతర పద్ధతుల ద్వారా సమకూరిన ఆస్తులను కాపాడవలసిన బాధ్యత పంచాయతీ సర్పంచు మరియు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు కూడా కలదు. వాటికి సంబంధించి పూర్తి వివరాలను నిర్ణీత రిజిష్టరులో నమోదు చేయటం వలన వర్తమాన సమాజ అవసరాలకు పనికి రావడమే కాకుండా భావితరాల కొరకు కూడా చాలా ఉపయోగపడతాయి.**

- ✯ గ్రామపంచాయతీ చట్టం 1994లోని సెక్షను 45ను అనుసరించి పంచాయతీ తప్పనిసరిగా చేయవలసిన విధులను నిర్వర్తించడం వలన సమకూరే ఆస్తులను గ్రామపంచాయతీకి చెందుతాయి.

  (జి.ఓ.యం.ఎస్.నెం.188, పంచాయతీరాజ్ మరియు ఉపాధిహామీ (పి.టి.ఎస్-4)శాఖ, తేదీ:21.07.2011).
- ✯ భవనాలు మరియు గ్రామంలోని రోడ్డులు (మండల పరిషత్, జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ రహదారులు మినహాయించి) .
- ✯ గ్రామంలోని రోడ్ల వెంట మరియు ప్రజోపయోగ స్థలంలో గల వీధి దీపాలు, వాటి పరికరాలు.
- ✯ మురుగు కాలువలు, వంతెనలు, కల్వర్టులు.
- ✯ ప్రజోపయోగమునకు ఏర్పాటు చేసిన మూత్రశాలలు, మరుగుదొడ్లు
- ✯ వీధుల నుండి తీసిన చెత్త కుప్పలు మరియు ఇతర వ్యర్థ పదార్థాలు వీటిని (కంపోష్టు ఎరువులుగా మార్చి) వేలం వేయటం ద్వారా పంచాయతీకి ఆదాయం లభిస్తుంది.
- ✯ శ్మశానవాటికలు, దహన వాటికలు.
- ✯ మంచి నీటి చెరువులు, రక్షిత నీటి పథకాలు, వాటికి సంబంధించిన కుళాయిలు, పైపులు ట్యాంకులు.
- ✯ బండెల దొడ్లు.
- ✯ ఇవి కాకుండా ప్రభుత్వం పంచాయతీలకు బదలాయించిన ఇతర ఆస్తులు.
- ✯ సెక్షను 46 ను అనుసరించి చేయబడిన పనుల ద్వారా సమకూరే ఆస్తులు.
- ✯ ధర్మశాలలు, విశ్రాంతి గృహాలు, అనాథ శరణాలయాలు.
- ✯ రహదారుల వెంట పెరిగిన ఫల వృక్షాలు.
- ✯ ప్రాథమిక పాఠశాలలు, వైద్యశాలలు (ఆసుపత్రులు), పశు వైద్య శాలలు, గ్రంథాలయాలు, ఉద్యాన వనాలు, తోటలు మొదలైనవి.
- ✯ సెక్షను 47 ప్రకారం రెండు లేక అంతకన్నా ఎక్కువ పంచాయతీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన అసుపత్రుల, శిశు సంక్షేమ కేంద్రాల భవనాలు
- ✯ సెక్షను 48 ప్రకారం పంచాయతీకి ఆనుకొని యున్న అటవీ ప్రాంత నిర్వహణకు పంచాయతీ సమ్మతితో, పంచాయతీకి బదలాయించిన అటవీ ప్రాంత భూమి.
- ✯ సెక్షను 49 ప్రకారం ప్రభుత్వం గాని, మండల పరిషత్ గాని, జిల్లా పరిషత్ గాని, జిల్లా కలెక్టరు గాని రెవెన్యూ డివిజనల్ అధికారి గాని ఏదేని సంస్థను గాని పనిని గాని బదలాయించగా సమకూరి న ఆస్తులు సెక్షను 50 ద్వారా భూమి శిస్తు కమీషనరు గారు పంచాయతీ సమ్మతితో ఇనాములను, ధార్మిక సంస్థలకు చెందిన ఆస్తులను నిర్వహణ కొరకు బదలాయించిన ఆస్తులు
- ✯ సెక్షను 52ను అనుసరించి నిర్వహించబడుచున్న బందెల దొడ్లు, వాటి ఆస్తులు
- ✯ సెక్షను 55 ప్రకారం సామాజికావసరాల కొరకు ప్రజావసరాల కొరకు ఉపయోగిస్తున్న స్థలాలు.
- ✯ సెక్షను 56 ప్రకారం షెడ్యూల్డు ప్రాంతంలో గల చిన్న తరహా నీటి వనరులు.
- ✯ సెక్షను 57 అనుసరించి నిర్వహించుచున్న ఓడ రేవుల కొరకు ఏర్పాటు చేసిన షెల్టర్లు ఇతర ఆస్తులు.
- ✯ సెక్షను 58 అనుసరించి పంచాయతీకి చెందిన పోరంబోకు భూములు, పచ్చిక బయల్లు బంజరు భూములు, శ్మశాన వాటికల భూములు, బండ్లు నిలుపే స్థలాలు, మందోటలు, తోపులు మొదలగు భూములు ఆస్తులు
- ✯ సెక్షను 59 అనుసరించి గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని భూమి.
- ✯ భూమిని లేఅవుట్లు చేసే సమయంలో గ్రామపంచాయతీకి స్వాధీనం చేసిన 10% భూమి.
- ✯ గ్రామపంచాయతీ కార్యాలయ నిర్వహణ కొరకు కొన్న ఉపకరణాలు (ఫర్నిచర్)
- ✯ గ్రామపంచాయతీ కార్యాలయలంలో ప్రజల ఆస్తుల వివరాలు గల ఇంటి పన్ను డిమాండు, ఆస్తి పన్ను విధింపు రిజిష్టరు, ఆస్తి బదాలయింపునకు సంబంధించిన దస్తావేజులు, భూమి లేఅవుట్లకు సంబంధించిన ప్లానులు.

పై తెలిపిన ఆస్తులను సక్రమంగా అన్యాక్రాంతం గాకుండా కాపాడడానికి ఈ క్రింది రిజిష్టర్లను తప్పనిసరిగా నిర్వహిచాలి.

1. **స్థిరాస్తుల వివరముల రిజిష్టరు**
   - ✯ రోడ్ల వివరాల రిజిష్టరు
   - ✯ భవనాల రిజిష్టరు
   - ✯ రికార్డు గది నిర్వహణ రిజిష్టరు
2. **చరాస్తుల రిజిష్టరు**
   - ✯ వినియోగ వస్తువుల స్టాకు రిజిష్టరు
3. **ఇతర రిజిష్టర్లు**
   - ✯ రికార్డుల నిర్వహణ రిజిష్టరు మొదలగునవి.

## నూతన పద్ధతులలో - రిజిష్టర్ల నిర్వహణ

ఆర్థిక వ్యవహారాలన్ని సంబంధిత రిజిష్టర్లలో నమోదు అవుతుంటాయి. గ్రామపంచాయతీ ఆమోదం మేరకు జరిగిన ఖర్చులు, చేసిన చెల్లింపులు మొదలైనవి ఆయా రిజిష్టర్లలో సక్రమంగా, సకాలంలో నమోదు చేయాల్సి వుంటుంది. గ్రామపంచాయతీ పాలక వర్గం ఏదైనా రికార్డుల ను, రిజిష్టర్లను తనిఖీ చేయాలనుకున్నప్పుడు, వాటిని అందజేయ వలసినదిగా కార్యదర్శిని కోరి పొందవచ్చును. (సెక్షన్ 25(బి), ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994).

1. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994 లోని సెక్షన్ 266 (3)(1) ప్రకారం గ్రామపంచాయతీ రిజిష్టర్లను సక్రమముగా, క్రమ పద్ధతిలో నిర్వహించాలి.

2. అకౌంట్ల నిర్వహణ, రిజిష్టర్ల నిర్వహణ బాధ్యత అంతా సిబ్బందిదే అయినప్పటికీ, వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా, ఖచ్చితంగా వ్రాస్తున్నారా లేదా, లావాదేవీలు సక్రమంగా నమోదు అయ్యాయా లేదా అని చూసుకోవడానికై కార్యదర్శి అకౌంట్లను, రిజిష్టర్లను తనిఖీ చేస్తూ వుండాలి.

3. అకౌంట్లు మరియు రిజిష్టర్లన్నీ తెలుగులోనే వ్రాయాలి.

4. అకౌంట్లలో ఏమైనా తప్పులను సరిదిద్దినప్పుడు లేదా మార్పులు చేర్పులు చేసినప్పుడు, వాటిని కార్యదర్శి ఎర్ర సిరాతోనే సరి చేసి, సంతకం చేయాలి.

5. చట్టం ద్వారా, ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా నిర్దేశింపబడిన నమూనాలలోనే అకౌంట్ల నిర్వహణ, రిజిష్టర్ల నిర్వహణ చేయాలి.

*గ్రామపంచాయతీ నిర్వహించాల్సిన రిజిష్టర్లు :*

ఇటీవల ప్రవేశపెట్టిన నూతన అకౌంటింగ్ ప్రకారం గ్రామ పంచాయతీలో ఈ క్రింది రిజిష్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలి. మొత్తం 4 రకాల రిజిష్టర్లు గ్రామపంచాయతీలో నిర్వహిస్తారు.

1. సమావేశాలకు సంబంధించిన రిజిష్టర్లు
2. పన్నులు ఇతర ఆర్థిక విషయాలకు సంబంధించిన రిజిష్టర్లు
3. సాధారణ పరిపాలనకు సంబంధించిన రిజిష్టర్లు
4. రోజువారీ నిర్వహణకు సంబంధించిన రిజిష్టర్లు - ఫారాలు.

సమావేశాలకు సంబంధించిన రిజిష్టర్లను గురించి ఆ సంబంధిత అంశంలో మనం తెలుసుకున్నాం. మిగిలిన మూడు అంశాలకు క్రింది రిజిష్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలి.

- నగదు పుస్తకము (క్యాష్ బుక్)
- ఇంటి పన్ను డిమాండ్ రిజిష్టరు
- నెలవారీ నల్లా రుసుము డిమాండ్ రిజిష్టరు
- వ్యాపార లైసెన్సు ఫీజుల రిజిష్టరు
- గృహ నిర్మాణాల అనుమతుల రిజిష్టరు
- ఆదాయం వచ్చే ఆస్తుల రిజిష్టరు
- బడ్జెట్ అప్రాప్రియేషన్ రిజిష్టరు (పద్దుల కేటాయింపు రిజిష్టరు)
- చెల్లింపులకై బిల్లులు పాస్ చేసిన రిజిష్టరు
- వేలం పాటల రిజిష్టరు
- చిల్లర బిల్లుల రిజిష్టరు
- ధర్మాదాయాల, ధర్మనిధుల రిజిష్టరు
- డిపాజిట్టు రిజిష్టరు
- లాప్సడ్ డిపాజిట్టు రిజిష్టరు

*సంబంధించి మినహాయింపుల రిజిష్టరు*

- రఫ్ చెక్కు రిజిష్టరు
- డి.సి.బి. రిజిష్టరు
- స్టాక్ రిజిష్టరు
- టూల్స్ అండ్ ప్లాంట్స్ రిజిష్టరు
- మనీ వాల్యూ రిజిష్టరు
- నల్లా డొనేషన్ రిజిష్టరు
- విద్యుద్దీపాల స్టాక్ రిజిష్టరు
- జనన మరణ రిజిష్టరు
- వివాహాల రిజిస్ట్రేషన్ రిజిష్టరు
- ఆడిట్ రిజిష్టర్
- మిసిలేనియస్ డిమాండ్ రిజిష్టరు
- అక్విటెన్సు రిజిష్టరు
- చిట్టా
- పోస్టేజి రిజిష్టరు
- నాన్ ప్రొవిన్షిలైజ్డ్ సిబ్బంది జీతాలకు
- బిల్లు కలెక్షన్ రిజిష్టరు

పై రిజిష్టర్లతో పాటుగా, ప్రతి నెలా పై అధికారులకు రిపోర్టులు పంపటానికి, డిమాండ్ కలెక్షన్, వసూలు పట్టికలు, బిల్లు కలెక్టర్లు రోజువారీ వసూలుకై ఇర్‌సాల్‌నామా రిజిష్టరు, నిర్మాణాల అనుమతుల విషయంలో ప్రకటన, ఆజ్ఞాపత్రం మొదలైన ప్రొఫార్మాలు గ్రామపంచాయతీలో సిద్ధంగా ఉండాలి.

(జి.ఓ.యమ్.యస్.నెం. 227, తేది:3.4.95, జి.ఓ.నెం.162, తేది: 4.4.97, జి.ఓ.నెం.30, తేది: 20.01.1995 మరియు 1964 చట్టం క్రింద జి.ఓ.నెం. 496 తేది:11.6.1966లో జారీ చేసిన నియమాలు.)

- కార్యాలయ నిర్వహణలో భాగంగా ఏర్పడిన ఫైళ్లకు సంబంధించిన రికార్డులు కాపాడవలసిన బాధ్యత గ్రామపంచాయతీ పైన ఉంది.
- వాటి కోసం తప్పని సరిగా రికార్డు గదిని ఏర్పాటు చేసి నిర్వహించవల సిన అవసరము చాలా ఉన్నది.

## కంప్యూటరీకరణ

నేటి సమాజములో పూర్తి పారదర్శకతతో కూడిన సత్వర సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచడానికి, ప్రపంచదేశాలకు మధ్య దూరాన్ని తగ్గించడానికి, క్రొత్తగా ఆవిర్భవించిన ఆధునిక ప్రక్రియ ఆచరణలోనికి వచ్చిన సమాచార సాంకేతిక వ్యవస్థ ఇది. నేడు ప్రపంచ దేశాలు అన్నింటిలో ప్రతి పరిశ్రమలో కంప్యూటర్లు నెట్‌వర్కింగ్ సాఫ్ట్‌వేర్ మరియు ఇతర సాధనాలు వాడుతున్నారు. ఈ సమాచార సాంకేతిక అంశాలు నేరుగా ఉపయోగించడానికి దోహదపడుతుంది. మాటల ద్వారా, దృశ్య, శ్రవణ పద్ధతుల ద్వారా నిర్వహించే దూరం దృశ్య వ్యవస్థ.

ఈ - పంచాయతీ అనగా ఎలక్ట్రానిక్ పంచాయతీ, ఈ -పంచాయతీలో ఎలక్ట్రానిక్ అనే పదం సాంకేతికతతో కూడిన పాలనను సూచిస్తుంది.

ముఖ్యంగా ఈ-పంచాయతీ అనగా ప్రభుత్వ సేవలను, సమాచార, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు పారదర్శకంగా అందించడం.

ఈ-పంచాయతీ (కంప్యూటరీకరణ) వలన ఉపయోగాలు:

1. పౌరులకు నాణ్యమైన సేవలు అందించవచ్చును.
2. సులభంగా సమాచారాన్ని పొందవచ్చును.
3. ప్రభుత్వంలో సరళత, సమర్థత, జవాబుదారీతనాలను పెంపొందిస్తుంది.
4. పాలనను విస్తరించవచ్చు.
5. పాలనా వ్యయాన్ని తగ్గించవచ్చును.
6. పారదర్శకతను పెంపొందించవచ్చు.
7. పాలనలో వేగాన్ని పెంచవచ్చు.

పంచాయతీరాజ్ సంస్థలలో ఈ-పంచాయతీ ద్వారా పారదర్శకతను, జవాబుదారీ తనములను పెంపొదించడానికి నేషనల్ ఇన్ఫార్మాటిక్ సెంటరు వారు ఈ క్రింది సాఫ్ట్వేర్ అప్లికేషన్లను అభివృద్ధి పరిచినారు.

### 1. లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ

ఈ అప్లికేషన్ను నూతన రాష్ట్రాల ఏర్పాటుకు, నూతన కేంద్రపాలిత ప్రాంతాల ఏర్పాటుకు, కొత్త జిల్లాల ఏర్పాటుకు, కొత్త ఉప జిల్లాల ఏర్పాటుకు, కొత్త గ్రామాల ఏర్పాటుకు, కొత్త స్థానిక సంస్థల ఏర్పాటుకు వాటి యొక్క పేరు మరియు స్థాయి మార్పుచేయటానికి ఎవరైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో బాధ్యత వహిస్తారో వాళ్ళు ఉపయోగిస్తారు.

### 2. ఏరియా ప్రొఫైలర్

ఈ అప్లికేషన్ స్థానిక సంస్థల యొక్క సాంఘిక - ఆర్థిక, ప్రజా మౌలిక సదుపాయాలు మరియు యాత్రాస్థలాల వివరాలను రికార్డు చేసి భద్రపరుస్తుంది. అలాగే ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి కుటుంబ రిజిష్టరు వివరాలను మరియు గ్రామ భూభాగ సమాచారాన్ని నిర్వహిస్తుంది.

### 3. నేషనల్ పంచాయితీ పోర్టల్

దేశంలో ప్రతి పంచాయతీ రాజ్ సంస్థకు వెబ్ ఆధారిత సేవలను అందించడం ఈ అప్లికేషన్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ అప్లికేషన్ అన్ని జిల్లా పంచాయితీలకు, మండల పంచాయితీలకు, గ్రామ పంచాయితీలకు మరియు పంచాయతీరాజ్ శాఖలకు చురుకైన పోర్టల్స్ను అభివృద్ధి చేస్తుంది.

### 4. ప్రియాసాఫ్ట్

ఈ అప్లికేషన్ పంచాయతీ రాజ్ సంస్థలలో ఉత్తమ ఆర్థిక నిర్వహణ పద్ధతులను అంటే అకౌంట్సును నిర్వహించడంలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుంది.

### 5. ప్లాన్ప్లస్

ఈ అప్లికేషన్ స్థానిక భాషలో వికేంద్రీకరణ ప్రణాళిక ప్రక్రియను సౌలభ్య పరుస్తుంది. వికేంద్రీకృత ప్రణాళికా ప్రక్రియను సరళతరం చేసేందుకై పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కోసం జాతీయ సమాచారం కేంద్రం (ఎన్.ఐ.సి.) ప్రత్యేకంగా ప్లాన్ప్లస్ సాఫ్ట్వేర్ను తయారు చేసింది. ఈ ప్లాన్ప్లస్ సాఫ్ట్వేర్ ప్రణాళికా ప్రక్రియ ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకతను కల్గించి, వివరాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తుంది. ప్లాన్ప్లస్ సాఫ్ట్వేర్ వినియోగదార్లల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా స్థాయి అమలు విభాగాలు, ఆర్థిక సంస్థలు, జిల్లా ప్రణాళికా కమిటీతో సహా పౌరులు కూడా వున్నారు.

- ★ ప్రణాళికా ప్రక్రియను వేగవంతము చేస్తుంది.
- ★ వివిధ మార్గాల ద్వారా వచ్చే నిధులను ఒక చోటుకు తీసుకువచ్చి కేంద్రీకరించడానికి తోడ్పడుతుంది.
- ★ గ్రామం, పట్టణ ప్రణాళికలను ఒక చోటకు తెచ్చి సమీకృత జిల్లా ప్రణాళికను తయారు చేయుటలో తోడ్పడుతుంది.
- ★ ప్రణాళికా ఆమోద ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పెంపొందించడానికి తోడ్పడుతుంది.

### 6. యాక్షన్ సాఫ్ట్:

ఈ అప్లికేషన్ ప్లాన్ప్లస్ సహకారంతో పనిచేస్తుంది.

- ★ పని అమలు యొక్క ప్రగతి నివేదికను వికేంద్రీకరించటంలో సహాయపడుతుంది.
- ★ పని అమలు సమయములో వివిధ మార్గాల ద్వారా వచ్చే నిధులను ఒక చోటకి తేవడానికి తోడ్పడుతుంది.
- ★ భౌతిక మరియు ఆర్థిక ప్రగతిని నివేదిచడంలో పూర్తి పారదర్శకతను తెస్తుంది.

### 7. సర్వీస్ ప్లస్

ఈ అప్లికేషన్ ప్రభుత్వం అందించే అన్ని సేవలను పౌరులకు సాంకేతిక వ్యవస్థ ద్వారా అందించడానికి తోడ్పడుతుంది.

### 8. నేషనల్ అసెట్ డైరెక్టరి (యన్.ఎ.డి.)

యన్.ఎ.డి అనగా నేషనల్ అసెట్ డైరెక్టరీ. ఇది చేసేపని గ్రామస్థాయిలో/ అర్బన్ స్థాయిలోని సంస్థల/ లైన్ డిపార్టుమెంటుల వివిధ రకాలైన ఆస్తుల సృష్టించడం, నియంత్రించడం నిర్వహించడంపై ఆస్తులను పదిలపరుచుట కోసం ఏర్పాటయిన వ్యవస్థ. ప్రతి ఆస్తికి సమయంలేని ఒక కోడ్ సంఖ్య ఏర్పాటు చేసి ముఖ్యమైన పదవి ఆక్రమించుకొని ఉపయోగకారిగా ఉంటూ ప్రతి ఆస్తిని ఉపయోగించేటట్లు చేస్తుంది. ఇందులో ఆస్తి గుర్తింపు సంఖ్య (ఐ.డి. నెం.), ఆస్తి పేరు, ఆస్తి వివరాలు, వచ్చిన వనరులు, ఆస్తి దేని కోసం ఏర్పాటు చేసినది, దాని విలువ, నిర్మించినదా, కొన్నదా, విరాళంగా వచ్చినదా? తదితర వివరాలు పొందపరచబడతాయి. ఆస్తి మార్పిడి, ఆస్తి అప్గ్రేడేషన్, ఆస్తి నిర్వహణ, ఆస్తి సంపాదన, ఆస్తి డిపాజిట్ ఆస్తి అప్డేటెడ్ వివరాలు.

### 9. భౌగోళిక, భౌతిక సమాచార పద్ధతి (జి.ఐ.యస్)

భౌగోళిక పరిస్థితుల సమాచార పద్ధతి (జి.ఐ.యస్) ఇందులో గ్రామ వనరులు, గ్రామ శివారులు గ్రామాల హద్దులు భూమి వివరాలు, చెరువులు, కుంటలు, బావులు, తదితర అన్ని వివరాలు పొందుపరచబడతాయి.

### 10. సామాజిక తనిఖీ వెబ్సైట్

ఈ అప్లికేషన్ పంచాయతీలలో సామాజిక తనిఖీ పనితీరును మెరుగుపరచవచ్చు.

◆

# మానవ వనరుల పురోగతికి మార్గదర్శకాలు

మానవ పురోగతి, సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతున్న వర్గాల ప్రజలకు రక్షణ కల్పించడం..

ప్రధాన అంశాలుగా ఐక్యరాజ్య సమితికి చెందిన యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ)... మానవాభివృద్ధి నివేదిక -2014 విడుదలైంది. ఇందులోని ముఖ్యాంశాలు..

## పేదరిక - సమస్యలు

ప్రపంచ వ్యాప్తంగా 20 కోట్ల మంది (వీరిలో ఎక్కువ మంది అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన వారు) ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఇబ్బందులకు గురువుతున్నారు. ఆరోగ్యం, విద్య, కనీస జీవన ప్రమాణాలకు నోచుకోని ప్రజలు 150 కోట్లకు చేరుకున్నారు. దాదాపు 80 కోట్ల మంది పేదరిక రేఖ అంచున ఉన్నట్లు నివేదిక పేర్కొంది. అనేక ప్రాంతాల్లో అసమానతలు కొంతమేర తగ్గినట్లు తెలిపింది.

ప్రజల్లో జీవన ప్రమాణ స్థాయి కుంటుపడింది. అనేక సాంఘికపరమైన అడ్డంకుల వల్ల వారికి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దాలంటే సార్వత్రిక ప్రమాణాలు రూపొందించుకోవాలి. ఇవి వివక్ష, అసమానతలను తగ్గించేందుకు ఉపయోగపడతాయని నివేదిక పేర్కొంది.

## పురోగతి దిశగా పయనించాలంటే. . .

సమాజంలోని ప్రజల స్వేచ్ఛకు ఆటంకం కలిగించే అన్ని అడ్డంకుల ను తొలగించినప్పుడే మానవభివృద్ధి సాధ్యం. ఆయా అడ్డంకులను ఎదుర్కొనే సామర్థ్యం వారిలో పెంపొందించాలి. దీనికి అవసరమైన చర్యలను నివేదిక సూచించింది. పటిష్ట సాంఘిక భద్రతను పెంపొందిస్తే వ్యక్తుల్లో విపత్తులు, అనిశ్చితి పరిస్థితులను ఎదుర్కొని, పురోగతి సాధించే సామర్థ్యం పెరుగుతుంది.

కరువు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్వల్పకాల అత్యవసర పరిస్థితిలో భాగంగా సాంఘిక భద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు పంపిణీ నెట్‌వర్క్, యంత్రాంగాన్ని ఉపయోగించుకోవాలి. సాంఘిక భద్రత, ఉత్పత్తిలో ఒడిదుడుకులను తగ్గించడంతో పాటు వ్యయార్హ ఆదాయాలలోని ఒడిదుడుకులను తగ్గిస్తుంది.

మరోవైపు విద్యారంగంలో ఇంకా అధిక అసమానతలు ఉన్నట్లు స్పష్టం చేసింది. పాతతరం ప్రజలు నిరక్ష్యరాస్యతతో ఇబ్బందిపడుతుండగా, ప్రాథమిక విద్య నుంచి మాధ్యమిక విద్యను అభ్యసించే క్రమంలో యువత సమస్యలు ఎదుర్కొంటోంది. విద్యారంగంలో దక్షిణాసియా, అరబ్ దేశాలతో పాటు సబ్ సహారా ఆఫ్రికా దేశాల్లో అసమానతలు ఎక్కువగా ఉన్నట్లు మానవభివృద్ధి నివేదిక వెల్లడించింది. ప్రస్తుత నివేదిక మాత్రం ప్రపంచ వ్యాప్తంగా జీవన ప్రమాణం, వ్యక్తిగత భద్రత, పర్యావరణం, ప్రపంచ రాజకీయాల్లో అనిశ్చిత వాతావరణం నెలకొన్నట్లు అభిప్రాయపడింది.

## నిర్లక్ష్యంపై పోరాటం

అధిక పేదరికంతో కనీస అవసరాలకు నోచుకోలేని ప్రజల ను తీవ్ర నిర్లక్ష్యానికి గురైన వారిగా పేర్కొనవచ్చు. ఈ పరిస్థితిని విధానాలు, సాంఘిక నియమావళిలో మార్పు ద్వారా తగ్గించినట్లయితే మానవాభివృద్ధి కుంటుపడుతుంది. ప్రభుత్వాలు సమాజంలో నిర్లక్ష్యానికి గురైన వర్గాల ప్రజలకు అనుకూలమైన విధానాలను, సంస్థాపర సంస్కరణలను అమలు చేయాలి.

ప్రపంచ జనాభాలో 80 శాతం మంది ప్రజలకు సమగ్ర సాంఘిక రక్షణ లేదు. దాదాపు 12 శాతం మంది ప్రజలు దీర్ఘకాలంగా ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచంలోని మొత్తం శ్రామికుల్లో సగం మందికిపైగా అసంఘటిత రంగంపై ఆధారపడి, ఉపాధిపరంగా అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు.

విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో పరిమిత సామర్థ్యం కలిగిన

## ప్రజా భాగస్వామ్య పాలన

ప్రజలు ప్రత్యక్షంగా వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడు పాలన మెరుగవుతుంది. ప్రజలతో దగ్గరి సంబంధం ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రజా సమస్యలపై అవగాహన ఏర్పడి, విధానపరమైన జోక్యానికి అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ప్రభుత్వ వనరులు సమర్థంగా వినియోగమవుతాయని నివేదిక అభిప్రాయపడింది.

స్వేచ్ఛ, భద్రత, తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వెల్లడించగలిగే పరిస్థితి ఉంటే అభిలషణీయ నిర్ణయాలు తీసుకునే అవకాశం ప్రభుత్వాలకుంటుంది. ప్రస్తుతం ప్రపంచ దేశాలు..

వాతావరణంలో మార్పులు, ఆర్థిక సంక్షోభం, సామాజిక అశాంతి వంటి సమస్యలను ఎదుర్కొంటాయి. వీటిని అధిగమించాలంటే విధానాల్లో మార్పులతోపాటు విత్త యంత్రాంగం, సంస్థలు తగిన ద్రవ్యత్వాన్ని కలిగి ఉండేలా సిఫార్సులు అవసరం.

తద్వారా విత్త వనరుల ప్రవాహంలో ఒడిదుకుడులు తగ్గుతాయి. వ్యవసాయం, సేవల వాణిజ్యానికి సంబంధించిన మార్గదర్శకాల సమీక్ష జరగాలి.

ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను దేశాలు మెరుగపరుచుకోవాలి. వాతావరణ మార్పులు ప్రపంచ అభివృద్ధి అజెండాకు ముఖ్యమైన

సవాలుగా పరిణమించింది. దీనికి సంబంధించి సత్వర చర్యలు అవసరం.

## సంపూర్ణ ఉద్యోగిత

50,60వ దశకంలో స్థూల ఆర్థిక విధానాల లక్ష్యాలకు సంపూర్ణ ఉద్యోగిత కేంద్ర బిందువుగా ఉండేది. 1973, 1979లలో చమురు సంక్షోభం నేపథ్యంలో అవలంభించిన స్థిరీకరణ విధానాల్లో భాగంగా ఇది ప్రాధాన్యం కోల్పోయింది.

ప్రస్తుతం తిరిగి దీనికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆర్థిక వ్యవస్థ పురోగతికి మార్గం సుగమం చేయాలని నివేదిక పేర్కొంది. అధిక ఉపాధి కల్పన వల్ల ప్రభుత్వానికి పన్ను రాబడి పెరుగుతుంది.

సాంఘిక ప్రయోజనం సాధించే సంపూర్ణ ఉద్యోగితకు ప్రపంచ దేశాలు ప్రాధాన్యమివ్వాలి. దీర్ఘకాల నిరుద్యోగం వల్ల ప్రజల్లో ఆరోగ్య ప్రమాణాలు క్షీణించడంతో పాటు ప్రజల జీవన ప్రామాణాలు కుంటుపడతాయని నివేదిక పేర్కొంది. ఉపాధి కల్పన ద్వారా సాంఘిక స్థిరత్వం, ఒకే లక్ష్యంతో పనిచేసే సమాజం ఏర్పడుతుంది.

### మానవాభివృద్ధి నివేదిక - 2014

మానవాభివృద్ధి జాబితాలో వివిధ దేశాల స్థానాలు

| స్థానం | దేశం | సూచీ విలువ |
|---|---|---|
| 1 | నార్వే | 0.944 |
| 2 | ఆస్ట్రేలియా | 0.933 |
| 3 | స్విట్జర్లాండ్ | 0.917 |
| 4 | నెదర్లాండ్స్ | 0.915 |
| 5 | యునైటెడ్ స్టేట్స్ | 0.914 |
| 14 | యునైటెడ్ కింగ్‌డమ్ | 0.892 |
| 17 | జపాన్ | 0.890 |
| 73 | శ్రీలంక | 0.750 |
| 91 | చైనా | 0.719 |
| **135** | **భారత్** | **0.586** |
| 145 | నేపాల్ | 0.540 |
| 146 | పాకిస్థాన్ | 0.537 |
| 185 | సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ | 0.341 |
| 186 | కాంగో రిపబ్లిక్ | 0.338 |
| 187 | నైజర్ | 0.337 |

## మానవాభివృద్ధి నివేదిక - ప్రగతి

2013 దత్తాంశాల ఆధారంగా రూపొందించిన మానవాభివృద్ధి నివేదిక - 2014. . 187 దేశాల మానవాభివృద్ధి సూచీని రూపొందించింది. దేశాలను అత్యధిక మానవాభివృద్ధి (49దేశాలు), అధిక మానవాభివృద్ధి (53), మధ్యస్థ మానవాభివృద్ధి (42), అల్ప మానవాభివృద్ధి చెందిన దేశాలు (43)గా వర్గీకరించింది. మానవాభివృద్ధి సూచీలో నార్వే ప్రథమ స్థానం, ఆస్ట్రేలియా ద్వితీయ స్థానం, స్విట్జర్లాండ్ తృతీయ స్థానం పొందాయి. భారత్ 135వ స్థానంలో నిలవగా, చైనా 91వ స్థానంలో, నేపాల్ 145వ స్థానంలో, పాకిస్థాన్ 146వ స్థానంలో నిలిచాయి. నైజర్ చిట్టచివర 187వ స్థానం పొందింది.

## భారత్ ప్రగతి

- ☆ భారత్ మానవాభివృద్ధి సూచీ విలువ 0.586. 187 దేశాల జాబితాలో 135వ స్థానం. గతం కంటే ఒక స్థానం మెరుగుపడింది.
- ☆ అసమానతలను సర్దుబాటు చేసిన మానవాభివృద్ధి సూచీ విలువ 0.418. కాగా ఈ సూచీకి సంబంధించిన స్థానం, హెచ్‌డీఐకి సంబంధించిన స్థానంలో తేడా శూన్యం.
- ☆ లింగ సంబంధిత అసమానతల సూచీకి సంబంధించి భారత్ విలువ 0.563. కాగా ఈ సూచీకి సంబంధించిన భారత్ స్థానం 127.
- ☆ లింగ సంబంధిత అభివృద్ధి సూచీకి సంబంధించి భారత్ విలువ 0.828. కాగా ఈ సూచీకి సంబంధించిన భారత్ స్థానం 132.
- ☆ బహుమితీయ పేదరిక సూచీకి సంబంధించి భారత్ విలువ 0.282.

## భారత్ వెనుకబాటుకు కారణం

యూఎన్‌డీపీ వివిధ సూచీలు రూపొందించడానికి పరిగణనలోకి తీసుకునే సూచికల్లో భారత్ ప్రగతి సంతృప్తికరంగా లేదు. మానవాభివృద్ధి సూచీ రూపొందించడానికి ఉపయోగించే సూచికల ప్రగతిని పరిశీలిస్తే ఆయుర్దాయం 66.4 ఏళ్లు, తలసరి స్థూల జాతీయోత్పత్తి (కొనుగోలు శక్తి సామర్థ్యం ఆధారంగా) 5,150 డాలర్లు. 25 లేదా అంతకంటే ఎక్కువ వయసున్నవారు విద్యను అభ్యసించిన సంవత్సరాల సరాసరి (మీన్ ఇయర్స్ ఆఫ్ స్కూలింగ్) 4.4 ఏళ్లుగా నమోదైంది.

ప్రపంచంలోని అనేక దేశాలతో పోల్చినప్పుడు ఈ సూచికల ప్రగతి సంతృప్తికరంగా లేదు. లింగ సంబంధిత అనుమాన తల సూచీకి సంబంధించిన సూచికల ప్రగతిని పరిశీలించినప్పుడు ప్రసూతి మరణాల రేటు ప్రతి లక్ష జననాలకు 200 ఉంది. పార్లమెంటులో మొత్తం సభ్యుల్లో మహిళల వాటా 10.9 శాతంగా ఉంది.

- ☆ లింగ సంబంధిత అభివృద్ధి (జీడీఐ) సూచికలను పరిశీలిస్తే మహిళలలో ఆయుర్దాయం 68.3 ఏళ్లు, పురుషుల్లో ఆయుర్దాయం 64.7 ఏళ్లు, అంచనా వేసిన తలసరి స్థూలజాతీయోత్పత్తి మహిళల్లో రూ.2,277గా, పురుషుల్లో రూ. 7,833 గా నమోదైంది.
- ☆ బహుమితీయ పేదరిక సూచీ రూపొందించడానికి వినియోగించిన సూచికల ప్రగతిని పరిశీలిస్తే బహుమితీయ పేదరికానికి దగ్గరగా ఉన్న జనాభా 18.2 శాతం, తీవ్ర పేదరికంలో వున్న జనాభా 27.8 శాతం, జాతీయ పేదరిక రేఖ 21.9 శాతంగా నమోదైంది.

*– పిఐబి*



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విజయవాడ తాత్కాలిక రాజధాని

జూన్ 2 తేది 2014 ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విడగొట్టిన దినం. ఆంధ్రులకు భాషా ప్రతిపదికన రాష్ట్రం కావాలని 1920లో తెలుగు వారు మద్రాసు ప్రసిడెన్సీ అధికారులను కోరడం జరిగింది.

ఆనాటి నుండి 1953లో 1956 నవంబర్ 1న తెలుగు రాష్ట్రలుగా ఏర్పడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లుగా 58 సంవత్సరాలు ఒకే రాష్ట్రంగా వెలుగొందిన ఒకే రాష్ట్రంగా కొనసాగి విడిపోయాయి.

అయిన తప్పని పరిస్థితుల్లో 24 సంవత్సరాలు 1977 నుండి 2014 వరకు ఏదో రూపేణ కొనసాగిన ఉద్యమం వలన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడం అనేది జీర్ణించుకోలేని విషయం. ఇది ఒక పీడ కల అని చెప్పవచ్చు. అయిన ఆంధ్రప్రదేశ్‌కు కావలసిన మౌళిక సదుపాయాలు లేక పాలన చాలా వరకు కుంటుపడింది.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా రాజధాని విజయవాడను తాత్కాలిక ఏర్పరుచుకొని పాలనను అక్కడ నుండి కొనసాగించేందుకు నిర్ణయించారు. దీనివలన టిడిపి ముఖ్యమంత్రికి మంచి పేరు వస్తుంది. ఆఫీసు సముదాయాలు నిర్మాణమయ్యేంత వరకు ఈ తాత్కాలిక రాజధాని నుండి నిర్వహించడం జరుగుతుందని 12.8.2014 న హైదరాబాద్‌లో చంద్రబాబునాయుడు ప్రకటించారు. మిని సెక్రటేరియట్‌ను కూడ తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

ఈ విజయవాడ కృష్ణాజిల్లా గన్నవరంలో ఏర్పాటు ప్రతిపాదన వలన ఆంధ్రరాష్ట్ర ప్రజలందరికి అందుబాటులోకి వస్తుంది. రైలు, రోడ్డు రవాణా సదుపాయాలున్నాయి. మేధా ఐ.టి. పార్కును 2006 లో 33 ఎకరాలలో 460 కోట్ల వ్యయంతో నిర్మించారు. 2010 లో జనవరి 28 న ఈ ఐ.టి పార్కును ప్రారంభించారు. ఈ మేధా ఐ.టి పార్కు కలకత్తా - చెన్నై ప్రధానరహదారి ప్రక్కనే ఉంది.

గన్నవరం విమానాశ్రయానికి ఎదురుగా ఉన్నది. రవాణా ఇబ్బందులుండవు. రాజధానిగా పూర్తి హంగులతో పనికి వస్తుందని అంటున్నారు. ఇంకా మరికొన్ని భవనాలను పరిశీలించవలయునని సూచించారు. విజయవాడ మెట్రో నగరంగా అభివృద్ధి చెందగలదని భావిస్తున్నారు.

*- ఐ& పి.ఆర్*

# ఆర్థిక, సామాజిక ప్రగతిలో మీడియా పాత్ర




**భారతదేశ మాధ్యమాల్లో ప్రత్యేకించి ప్రైవేట్ మాధ్యమాలు చాలా వరకు స్వేచ్ఛా, స్వాతంత్ర్య వాతావరణంలోనే కొనసాగాయి. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ మూడేళ్ల పాటు విధించిన అత్యయకస్థితిలో మాత్రం ప్రసార మాధ్యమాలు ప్రభుత్వం నుంచి తీవ్ర ప్రతీకారాన్ని ఎదుర్కొన్నాయి. అప్పటి నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నాలుగో స్తంభంగా చెప్పే మీడియా డబ్బు సంపాదనకు, భారీగా లాభాల ఆర్జనకు, ప్రజలను, ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే వాణిజ్య సాధనంలా మారింది. ప్రస్తుతం భారతదేశంలో పత్రికా రచన అంటే యాజమాన్యాలకు అనుగుణంగా నడిచే వ్యవస్థ తప్ప సంపాదకుల ప్రమేయంలేదు. డబ్బు సంపాదనే కానీ ప్రతిభకు విలువ లేదనేది నగ్నసత్యం.**

భారతదేశంలో ప్రసార మాధ్యమాలు అతి వేగంగా వృద్ధిచెందుతున్నాయి. ఈ మాధ్యమం(మీడియా) అనూహ్యంగా ప్రగతి సాధించింది. ప్రకటనలు, పౌరసంబంధాలు, కార్పొరేట్ సమాచార వ్యవస్థ తదితర విభాగాలకే ఈ అభివృద్ధి దక్కుతుంది.

ఇటీవల కాలంలో మాధ్యమాలు సంచలనాత్మక అంశాలపై ఎక్కువ దృష్టి పెడుతున్నాయి. ఇదంతా సర్కులేషన్, టెలివిజన్ రేటింగ్ పాయింట్లు (టి.ఆర్.పి)కోసం సాగే కృత్రిమ ఏర్పాట్లుగానే భావిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం స్వైన్‌ఫ్లూ భయాందోళనలకు మీడియాది బాధ్యతా కాదా? జూన్‌లో జరిగిన ఒక విషయాన్ని పరిశీలిస్తే.. హర్యానాలోని హత్నికండ్ బ్యారేజ్ నుంచి నీరు వదలడంతో రెండు రోజుల్లో ఢిల్లీ వద్ద యమున నది నీటి మట్టం పెరుగుతుందని టెలివిజన్ ప్రసారం చేసింది. యమునానది నీటిమట్టం 50వేల క్యూసెక్కుల నుంచి లక్ష క్యూసెక్కులకు పెరిగింది. అయితే దాని సాధారణ నీట మట్టం స్థాయి 3 లక్షల క్యూసెక్కులకు తగ్గిపోయింది. అయినప్పటికీ, కొన్ని ఛానళ్ళు ఆ మరునాడు కూడా అలాగే ప్రసారాలు కొనసాగించాయి. హత్నికుండ్ బ్యారేజీ వద్ద 18 వేల క్యూసెక్కులకు తగ్గిన తరువాత కూడా హర్యానాలోని యమునపై హత్నికుండ్ బ్యారేజీ నుంచి విడుదల చేసిన నీరు ఢిల్లీ చేరుతొందని మరో ఛానల్ పేర్కొంది. కొన్ని ఛానెళ్ళు తమ కథనాలకు బలం చేకూర్చేలా దాడుపూర్ నల్వి కాలువకు గండ్లు పడిన దృశ్యాలను (క్లిప్పింగ్‌లు) దీనికి వాడి కృత్రిమ కథనం సృష్టించాయి.

మరొవంక, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సరైన పారిశుద్ధ్యానికి నోచుకోకుండా అతిసార వ్యాధి కారణంగా వేలాది మంది మరణిస్తున్నారు. అయితే వాటిని ఏ మీడియా కనీసం పట్టించుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో అనావృష్టి, ఆకలితో దుర్భర జీవితం గడుపుతూ, ఆకలిచావులకు గురవుతున్న వారి గురించి మీడియా సంస్థలు ఉదారతతో ఎందుకు వెలుగులోకి తేవడంలేదు? వారి గొంతులను ఎందుకు వినిపించడంలేదు.

గత రెండు దశాబ్దాల్లో కొంతకాలం నైతిక, వ్యాపార రంగాల్లో కల్లోల పరిస్థితులు ఎదుర్కొన్నప్పటికీ మన దేశ ఆర్థిక వ్యవస్థ అపురూపంగా నమోదై అంతర్జాతీయ దృష్టిని ఆకట్టుకుంది. భారత్ ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతూ చైనా తరువాతి స్థానంలో నిలువగా, ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో బిజినెస్ మీడియా పటిష్ఠమవుతోంది. వాణిజ్యపరమైన వార్తా ఛానెళ్లు కూడా స్వప్రయోజనాలు ఆశిస్తున్న వర్గాల వల్ల

ప్రభావితమవుతున్నాయి. టి.ఆర్.పి. కోసమే ఈ పోటీ నెలకొంది.

గతంలో ఎన్నడూ లేనివిధంగా సమాచార ఆవిష్కరణలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇంటర్నెట్ సదుపాయం అనూహ్యంగా విస్తరించింది. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిర్భావంతో సమాచార మార్పిడి స్థానికంగా మొదలై, అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. ఈ ప్రాథమిక మార్పు ఒక సరికొత్త దృశ్యం ఆవిష్కరణకు, సమాచార వ్యాప్తికి కావలసిన పర్యావరణానికి కారణమైంది. ఈ ఆధునిక సామాజిక మాధ్యమాల యుగంలో వినియోగదారులు ఫేస్‌బుక్, ట్విట్టర్, గూగుల్ లాంటి నూతన ప్రక్రియలకు అలవాటు పడ్డారు. వేగంగా మారుతున్న కాలంతో పాటు వారు పోర్టల్ల పట్ల అమితంగా మమేకం అయ్యారు.

మీడియా సర్క్యులేషన్, టి.ఆర్.పి.లకోసం ఆరాటం, కృత్రిమ కథనాల సృష్టికి తదితర సంచలనాల కంటే దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిపై దృష్టి పెట్టి ఉత్ప్రేరకంగా వ్యవహరించవలసిన సమయం ఆసన్నమైంది. క్లిష్టమైన, కీలకమైన అంశాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి వాటిపై వారి అభిప్రాయాలను సేకరించడం పట్ల మీడియా దృష్టి పెట్టాలి. ఈ విధానం ఇప్పటికే ప్రారంభమైనప్పటికీ మరింత ముమ్మరంగా సాగవలసి వుంది. ఇలా మీడియా ఉత్ప్రేరకంగా, 'కాపలాకుక్క'లా వ్యవహరిస్తే లోక్‌పాల్‌బిల్లుతో అవసరమే ఉండదు.

ప్రతికూల వార్తల నిరోధానికి నియంత్రణ వ్యవస్థ ఉన్నా, నిష్పాక్షికత వార్తల రచనకు, ప్రమాణాలను మెరుగుపరచేందుకు మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ స్వయం నియంత్రణను పాటించాలి.

## దేశంలో 40 కోట్ల మందికి విద్యుత్ సౌకర్యంలేదు.

దేశంలో మూడింట ఒకవంతు మందికి విద్యుత్ సౌకర్యం లేదని కేంద్ర విద్యుత్ శాఖామంత్రి పియూష్ గోయల్ లోక్‌సభకు తెలిపారు. ప్రస్తుతం ఎనిమిది కోట్ల గృహాలకు విద్యుత్ సౌకర్యంలేదు. అంటే 40 కోట్ల మందికి విద్యుత్ అందుబాటులో లేదని ప్రకటించారు.

దేశంలో విద్యుత్‌లేని గ్రామాలు సంఖ్య 12, 468 వీటిలో అత్యధికంగా బీహారులో 6,882 గ్రామాలున్నాయని మంత్రి పియూష్ గోయల్ వివరించారు.

అదే సమయంలో ప్రభుత్వ పనితీరుపై నిర్మాణాత్మక విమర్శలతో సూచించాలి. అలాగే మంచి వార్తలను ఇవ్వాలనే భావనను పెంచుకోవాలి. అన్ని కథనాల సానుకూల ధోరణిలో, ప్రోత్సాహకరంగా, ఆశావాహకంగా ఉండాలి. కథనాలు స్ఫూర్తిదాయకంగా ఉండడం అత్యంత ప్రధానం. ఇలాంటి చిన్నపాటి ప్రయత్నాలు పెను ప్రోత్సాహకాలు, ఫలితాలకు ఉపకరిస్తాయి.

భారత సామాజిక, ఆర్థిక ప్రగతి విషయంలో దేశంలోని అత్యధిక రాష్ట్రాల మధ్య ఏకరూపత లేని సమయంలో దానిని భర్తీ చేసేందుకు మీడియా పాత్ర కీలకమైనది. అభివృద్ధి అనేది బహుళ అంశాల సమాహారం. ఆర్థివృద్ధి స్థాయి, విద్యాస్థాయి, ఆరోగ్యసేవల స్థాయి, ఆధునికీకరణ, మహిళల పరిస్థితి, పోషణరంగం, సరుకులు-వస్తువులు పంపిణీ, సమాచారం అందుబాటు సహా అనేక అంశాలు అభివృద్ధి కిందికే వస్తాయి.

మీడియా, సామాజిక-ఆర్థిక ప్రగతి నాణేనికి బొమ్మా బొరుసు లాంటివి. మొత్తం సమాజంలోని స్థితిగతులను, ఆర్థికాభివృద్ధిని మీడియా మదింపు వేస్తుంది. భారత్‌ను ముందుకు నడపడంలో సామాజిక మాధ్యమం కీలకపాత్ర వహిస్తుంది. మనకు తెలియని, అవగాహనలేని అంశాలను ప్రసారం చేయడంలో మీడియా సహకరిస్తుంది. అధ్యయనం, వినోదం, ఉపాధి అవకాశాలు తదితర అంశాల్లో భారత్ మరింత ప్రగతి సాధించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఇతర ఆధునిక విధానాలు ఉపకరిస్తాయి.

మనలో నైతిక పెంపునకు, వాటిని అలవరుచుకోవడంలో మీడియా ప్రధాన పాత్ర వహిస్తుంది. మనలో చాలా మంది రోజూ టెలివిజన్ చూసి ఆ ప్రసారాల్లోని అంశాలను నేర్చుకొంటారు. ప్రజల మనోభావాలను తీర్చిదిద్దడంలో మాధ్యమాల పాత్ర ప్రధానమైంది. టెలివిజన్ వీక్షకులు అందులో ప్రసారమయ్యే వాటిలోని అనేక మంచి అంశాలను స్వీకరిస్తారు. ఇవన్నీ ఉపకరించి, లబ్ధి చేకూరితే ప్రజల్లో సానుకూల పరిణామాలు ఏర్పడుతాయి.

భారత్ అన్ని రంగాల్లో వృద్ధి సాధించేలా ఆయా అంశాలను ప్రచురణ, ప్రసారం చేయవలసిన బాధ్యత మీడియాపై ఉంది. ఆర్థిక ప్రగతి, స్థానికాభివృద్ధి, తాజా పథకాలు, ప్రాజెక్టులు, వాటి అమల్లో ప్రభుత్వ ప్రమేయం తదితరాలను మీడియా విస్తరిస్తుంది. అందుకే దేశాభివృద్ధిలో మీడియా పాత్ర విస్మరించరానిది.

**పి.ఐ.బి.**

# తెలంగాణ ప్రభుత్వం చొరవతో తీసుకొన్న నూతన విధానాలు

తెలంగాణ ప్రభుత్వం ప్రజారంజక కార్యక్రమాలను చేపట్టి ప్రజావసరాల తీర్చేందుకు ధైర్యంగా నిర్ణయాలు తీసుకొంటున్నారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు గత 12 సంవత్సరాలుగా ప్రజావసరాలను ఎరిగినవాడు కనుక తెలంగాణ 10 జిల్లాల అవసరాలను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ పథకాలను అమలు చేయటానికి నిర్ణయించింది. కాని ఆ పథకాలను అమలు చేయటానికి ధనం ముఖ్యం. ఆ బడ్జెట్‌ను ఎవరు యిస్తారు? గత 60 రోజుల పాలనలో అనేక విధానాలు ప్రకటించారు.



1) మన ఊరు - మన ప్రణాళికలు

2) మన మండలం - మన అభివృద్ధి

3) మన జిల్లా - మన ప్రణాళికల అమలు

గ్రామాభివృద్ధికి కావలసిన ప్రణాళికలు గ్రామంలోనే తయారు చేయాలి. అది గ్రామ ప్రజలే ప్రణాళిక నిర్ణయించాలి. ఆ ప్రణాళికలో - ఆరోగ్యం, ఆహారం, పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణం, గృహవసతి, మరుగుదొడ్ల నిర్మాణం అనే తదితర పథకాలను గ్రామ సభలో నిర్ణయం తీసుకొని అమలు చేయటం ద్వారా గ్రామీణాభివృద్ధిని సాధించడం.

ఇందుకు ఇండియాలో మొట్టమొదటి సారిగా కమ్యూనిటీ డెవలప్‌మెంటు పథకాలను అమలు చేయటానికి ఎస్.కె.డే నాయకత్వాన అమలు చేసిన తీరుగా అరబిందోఘోష్ యిచ్చిన గో బ్యాక్ టు వేదాస్' అనే నినాదం వలె గ్రామాలకు వెళ్ళి అభివృద్ధిని సాధించండి అనే తీరులో తెలంగాణ ముఖ్యమంత్రి మొత్తం జిల్లా అధికారులను గ్రామాలకు వెళ్ళి వారి సమస్యలను పరిష్కరించండి అని ఆదేశించారు.

జూలై 7 నుండి 15 వరకు గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి అమలు చేసేందుకు అధికారులు ముఖ్యంగా జిల్లా కలెక్టరు, సిఇఓ, మండల అధికారులు 15-21, 21-28 జిల్లా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మన ఊరు - మన ప్రణాళిక కొన్ని గ్రామాలు అభివృద్ధిని సాధించిన లక్ష్యం నెరవేరినట్లే అని చెప్పవచ్చును.

### పథకాలు

* భూ పంపిణీ
* అందరికి వైద్య సేవలు
* గృహ నిర్మాణం
* త్రాగు నీటి సరఫరా
* పారిశుద్ధ్యం
* పాయఖానాల నిర్మాణం
* అందరకి విద్య
* మహిళల అభివృద్ధి
* మధ్యాహ్న భోజన పథకం అమలు
* అంగన్‌వాడిల
* పౌష్టికాహార సరఫరా
* స్వయం సహాయక బృందాలు
* బిఎన్‌వి లు

ఇతర ఎన్నో అవసరమైన నూతన కార్యక్రమాలను చేపట్టి అమలు చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు.

మన దేశం నేటికి గ్రామాలలో నివసిస్తుంది.ఇంకా 68.5% జనాభా గ్రామాలలోనే ఉంది. కనుక వారికి మెరుగైన జీవితం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బహుముఖంగా కేసిఆర్ తన అనుభవాన్ని జోడించి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మినహా అన్ని రంగాలలోను సామాన్య స్థాయిలోనే ఉంది.

* ప్రతి ఒక్కరికి గృహ సౌకర్యం కల్పించేందుకు సంకల్పించడం సాహసోపేతమైన చర్య.
* కల్లు కాంపౌండ్‌లను తెరవడం
* గిరిజనుల తాండాలను పంచాయతీలుగా మార్చడం
* గిరిజన ఆడపిల్లల పెళ్ళిళ్ళకు 50 వేలు రుపాయలు కానుకగా ప్రభుత్వం యిస్తుంది.

గ్రామీణాభివృద్ధి సాధించడానికి పంచాయతీ రాజ్‌సంస్థలను ఏర్పాటు చేశారు. ఈ సంస్థలు ప్రజా సంస్థలుగా రూపొంది తమ అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించుకొని ప్రజల భాగస్వామ్యంతో "గ్రామ స్వరాజ్' ను స్థాపించాలన్నది లక్ష్యం. అభివృద్ధి, సంక్షేమ శాఖలు ఈ ప్రజా సంస్థల సమన్వయంతో పని చేయవలసి వుంది.

### జిల్లా ప్రణాళిక

అందుబాటులో ఉన్న వనరులు (సహజ వనరులు, మానవవనరులు మరియు ఆర్థిక వనరులు) లభ్యత మేర మరియు వివిధ శాఖల ద్వారా అమలు చేయబడుచున్న పథకాలను పరిగణనలోనికి తీసుకొని గ్రామీణ ప్రాంతాలు మరియు నగరాలలోని స్థానిక సంస్థలచే తయారు చేయబడిన ప్రణాళికలు అనగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు/ మండల పరిషత్తులు/ జిల్లా పరిషత్తులు/ మునిసిపాలిటీలచే చేయబడిన ప్రణాళికలను జిల్లా స్థాయిలో క్రోడీకరించి తయారుచేసే సమగ్రమైన ప్రణాళిక జిల్లా ప్రణాళిక. ఈ ప్రణాళికా డాక్యుమెంటు ఈ దిగువ సూచించిన మూడు అంశాలను కలిగి ఉంటుంది.

సంస్థల ఆధ్వర్యంలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిగణలోనికి తీసుకొనకుండా తయారుచేసే ప్రణాళిక పరిపూర్ణంగా ఉండదు.కనుక ఈ జిల్లా ప్రణాళికలు తయారుచేసేపుడు ఈ క్రింది అంశాలు కూడా పరిగణనలోనికి తీసుకోవాలి.

1. స్వయం సహాయక సంఘాలు, కో-ఆపరేటివ్ సంస్థల కార్యకలాపాల ద్వారా వచ్చే ప్రణాళికలు.

2. జాతీయ బ్యాంకులు, నాబార్డు, ఇతర కో-ఆపసరేటివ్ బ్యాంకుల ద్వారా తయారుచేయబడే ప్రణాళికలు.

3. జిల్లాలో పనిచేస్తున్న అంతర్జాతీయ/ జాతీయ ప్రభుత్వేతర సంస్థల ప్రణాళికలు.

4. ఏవేని ఇతర ప్రైవేటు సంస్థల కార్యకలాపాల ద్వారా కొన్ని ప్రభుత్వ పథకాలు ప్రభావితం కాబడే సందర్భంలో అటువంటి ప్రైవేటు సంస్థల కార్యకలపాల నుంచి వచ్చే ప్రణాళికలు.

### రాష్ట్ర స్థాయిలో తీసుకొనవలసిన చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం (రాష్ట్ర ప్లానింగు బోర్డు/ శాఖ/ కమీషను) ఈ క్రింది చర్యలు అత్యవసరంగా తీసుకోవాలి. (ఇప్పటి వరకు తీసుకొననట్లయితే)

# గ్రామీణాభివృద్ధి పథకాలు - అమలు యంత్రాంగం

1. గ్రామీణ ప్రాంతాలలోని స్థానిక సంస్థలకు (గ్రామ పంచాయతీ/ మండల పరిషత్తులు/జిల్లా పరిషత్తులు) కేటాయించబడిన విధుల నిర్వహణ కొరకు మరియు ఈ సంస్థలచే నిర్వహించబడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల నిధులు సంస్థల స్వంత నిధులు జతచేసి చేపట్టు అభివృద్ధి పనుల కొరకు తయారుచేయబడిన ప్రణాళికలు.

2. మునిసిపాలిటీలకు కేటాయించబడిన విధుల నిర్వహణ కొరకు మరియు మునిపిపాలిటీల ద్వారా నిర్వర్తింపబడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల క్రింద విడుదల చేయబడిన గ్రాంటులకు మునిసిపాలిటీలు తమ సొంత నిధులు జత చేసి చేపట్టే అభివృద్ధి పనుల కొరకు తయారు చేయబడిన ప్రణాళిక.

3. రాష్ట్ర ప్రణాళికలో భాగంగా జిల్లా పరిధిలో అమలు చేయబడే కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థల ప్రణాళికలతో మిళితం చేసి తయారుచేసే ప్రణాళిక.

పైన పేర్కొన్న మూడు అంశాలను పరిగణలోనికి తీసుకొని అన్ని స్థానిక సంస్థల ప్రణాళికలను జిల్లా ప్రణాళికా కమిటీ క్రోడీకరిస్తుంది.

జిల్లాలో వివిధ స్థానిక సంస్థల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వేతర

1. వివిధ స్థాయిలో గల స్థానిక ప్రభుత్వాలకు అవి నిర్వర్తించ వలసిన కార్యకలాపాలను అప్పగించటం.

2. రాజ్యాంగంలో సూచించిన విధంగా జిల్లా ప్రణాళికా కమిటీలను ఏర్పరచి, వీరిలో 80 శాతం మందిని జిల్లా పంచాయతీ మరియు పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధుల నుండి ఎంపిక చేసి మిగిలిన 20 శాతం మందిని విషయ నిపుణత గల్గిన వారితోను ప్రభుత్వం నామినేట్ చేయాలి.

3. జిల్లా ప్రణాళికలు తయారుచేయుటానికి జిల్లా ప్రణాళికా కమిటీలకు, స్థానిక సంస్థలకు ఈ దిగువ సూచించిన 4వ విభాగాన్ని అనుసరించి మార్గదర్శక సూత్రాలను జారీచేయాలి.

4. రాష్ట్ర ప్రణాళికలో స్థానిక సంస్థలకు వాటాను కేటాయించటానికి సూత్రాలను నిర్ణయించుకొని 11వ పంచవర్ష ప్రణాళికా కాలానికి మరియు 2007-2008 వార్షిక సంవత్సరానికి వివిధ అంచెలలోని స్థానిక సంస్థలకు శాఖల వారీగా మరియు నిబంధితంకాని (అన్‌టైడ్) నిధుల రూపంలో అందుబాటులో ఉండే వనరులను ముందుగానే సూచించాలి.

5. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల (సెంట్రల్లీ స్పాన్సర్డ్ ప్రోగ్రామ్) ద్వారాను, 12వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులు మరి

ఇతర ప్రత్యేక కార్యక్రమాల ద్వారా వచ్చే నిధులలో స్థానిక సంస్థలకు కేటాయించేనిధులను సూచించాలి.

6. ఈ అనుబంధంలోని 4వ భాగంలో సూచించిన నమూనాలో జిల్లా ప్రణాళికలను తయారుచేసుకొని క్షుణ్ణంగా పరిశీలించుకొన్న పిదప సదరు ప్రణాళికలను రాష్ట్ర 11వ పంచవర్ష ప్రణాళిక మరియు 2007-2008 సాంవత్సరిక ప్రణాళికా ప్రతిపాదనలతో సమర్పించవలెను.

## జిల్లా ప్రణాళికలు తయారీ

జిల్లాలో ముసాయిదా ప్రణాళికలు తయారుచేయునపుడు ప్రణాళికా రచనపై నిపుణుల కమిటీచే సమర్పించబడిన 'ప్లానింగ్ ఎట్ ది గ్రాస్ రూట్సు లెవెల్సు'లో 3 అధ్యాయంలో సూచించిన వివిధ పద్ధతుల ను సాధారణంగా పాటించాలి. రాష్ట్రాలలో ఇప్పటికి వరకు జరిగిన అభివృద్ధి, వనరులు లభ్యత మరియు వివిధ రంగాలలో రాష్ట్రాల యొక్క సామర్థ్యాలు ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నప్పటికీ వీటన్నిటిలో పరిపూర్ణత సాధించేవరకు ప్రణాళికా తయారును ఆపకుండా పైన సూచించిన విధంగా జిల్లా ప్రణాళికలను తయారుచేయుటానికి మొదలు పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ అంతర్గత సామర్థ్యాలను పెంపొందించుకొనటానికి ప్రత్యేకమైన చర్యలు విధిగా తీసుకోవాలి.

*ప్రణాళికల తయారీలో ఈ క్రింది ప్రక్రియ సూచించటమైనది.*

1. ప్రతీ స్థానిక సంస్థ పరిధిలో వివిధ శాఖలకు సంబంధించి అందుబాటులో ఉన్న సమాచారమునంతా జిల్లా ప్రణాళికా కార్యాల యం ఆధీనంలో పనిచేసే గణాంక సిబ్బంది ద్వారా సేకరించాలి. సమాచారం సేకరణలో 'ప్లానింగ్ ఎట్ ది గ్రాస్ రూట్సు లెవెల్స్'లోని 3 అధ్యాయంలో పొందు పర్చబడిన ప్రధాన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రధానంగా సేకరించాలి. ప్రధాన అంశాలకు సంబంధించి సమాచార లభ్యత వివరాలు అనుబంధం-2(2)లో ఈయబడినవి.

2. సేకరించిన సమాచారం ఆధారంగా ప్రతీ స్థానిక సంస్థ, జిల్లా పరిధిలో ప్రజా భాగస్వామ్య పద్ధతులను పాటిస్తూ 10-15 సంవత్సరాలకు విజన్ డాక్యుమెంటును తయారుచేసుకోవాలి. జిల్లా ప్రణాళికా కమిటీ ఈ విజన్ డాక్యుమెంటుపై స్థానిక సంస్థల ప్రతినిధులతోను మరి ఇతర భాగస్వాములతోను విస్తృతంగా చర్చించి తుది రూపునీయాలి. జిల్లాలోని వెనుకబాటుతనానికి గల కారణాలను మరియు అభివృద్ధిలోని తయారుచేయబడిన విజన్ డాక్యుమెంటులో పొందపర్చాలి. ఈ విజన్ డాక్యుమెంటులో ముఖ్యంగా ఈ క్రింది అంశాలు చోటు చేసుకొనే విధంగా జాగ్రత్తవహించాలి.

- ✭ వ్యవసాయం
- ✭ నీటివనరుల లభ్యత మరియు అభివృద్ధి
- ✭ పరిశ్రమలు ముఖ్యంగా సాంప్రదాయబద్ధమైన, చిన్న తరహా పరిశ్రమలు మరియు పుడ్ ప్రాసెసింగు పరిశ్రమలు
- ✭ మౌళిక సదుపాయాలు(విద్యుత్తుకు సంబంధించినవి కూడా)
- ✭ త్రాగు నీరు, పారిశుద్ధ్యం
- ✭ పాఠశాల విద్య, వయోజన విద్య
- ✭ వైద్య ఆరోగ్య సౌకర్యాలు
- ✭ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు మరియు కనీస అవసరాలు
- ✭ మహిళా సాధికారత మరియు పశు సంక్షేమం
- ✭ సామాజిక న్యాయం-షెడ్యూల్డు కులాలు/ తెగలు మరియు వికలాంగుల సంక్షేమం

3. విజన్ డాక్యుమెంటు తయారీలో మరియు తయారుచేయబడిన ప్రణాళికలోని సాంకేతిక అంశాలను పరిశీలించటానికి జిల్లా ప్రణాళిక కమిటీకి సహకరించటానికి గాను జిల్లా స్థాయిలో టెక్నికల్ సపోర్టు గ్రూపులను ఏర్పరుచుకోవాలి. ఈ గ్రూపులలోకి సంబంధిత శాఖాధికారులను తప్పనిసరిగా తీసుకొంటూ ఆయా రంగాలలో గణనీయమైన సేవలందిస్తున్న ప్రభుత్వేతర సంస్థలు, విద్యావేత్తలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులను కూడా తీసుకొనవచ్చును. అదే విధంగా ఆ మున్సిపాలిటీలు/ గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులలో కూడా టెక్నికల్ సపోర్టు గ్రూపులకు కూడా అవసరాన్నిబట్టి ఏర్పరచుకొనవచ్చు.

4. విజన్ డాక్యుమెంటు తయారీని ఒక ఉద్యమ రూపంలో చేపట్టిన యెడల రెండునెలల్లో పూర్తి చేయవచ్చు.

5. ప్రతీ జిల్లాను ఒక ఆర్థిక యూనిట్టుగా తీసుకొని ప్రణాళికను తయారుచేసినపుడు రాష్ట్రంలో గల మిగిలిన జిల్లాలతో పోల్చినప్పుడు వివిధ అంశాలలో ఆ జిల్లా నందుగల ప్రత్యేకతలను, అవకాశాలను విజను డాక్యుమెంటులో పొందు పర్చిన యెడల బి.పి.ఓ/టూరిజం/ఆగ్రో ఇండస్ట్రీ తదితర రంగాలలో ప్రైవేటు పెట్టుబడులు ఆకర్షించటానికి అవకాశాలుంటాయి.

6. తయారుచేయబడిన విజన్ డాక్యుమెంటును ప్రజల అవసరాల ను భాగస్వామ్య పద్ధతిన గుర్తించి ప్రాధాన్యీకరించి 5 సంవత్సరాల ముసాయిదా ప్రణాళికలను ఈ క్రింది విధంగా తయారు చేయాలి,

***ఎ) గ్రామ సభ ద్వారా ముసాయిదా ప్రణాళికలు తయారుచేయటం:*** గ్రామ పంచాయతీ పరిధిలో తయారుకాబడిన ముసాయిదా ప్రణాళికలోని అవసరాలను గ్రామసభ ద్వారా ప్రాధాన్యీకరించి ప్రణాళికను ఖరారు పర్చుకొనవలెను. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టదగే ప్రాజెక్టులను గ్రామ పంచాయతీ ప్రణాళికలలో చేర్చుకొని గ్రామ పంచాయతీ పరిధికి మించి అనగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పంచాయతీలలో చేపట్టదగు ప్రాజెక్టును మండల పరిషత్తు సంబంధించిన మండల ప్రణాళికలో చేర్చటానికి సిఫార్సుచేసి పంపాలి. గ్రామ పంచాయతీచే తయారుచేయబడిన అభివృద్ధి ప్రణాళికలోని ప్రాజెక్టులకు గాను ఎంత మేర ప్రజావిరళాలను జతచేయగలరనే విషయాన్ని కూడా ప్రణాళికలో పేర్కొనాలి.

బి) గ్రామపంచాయతీల నుండి వచ్చిన ప్రతిపాదనలు మరియు మండల పరిషత్తు సొంత ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని మండల పరిషత్తు తన యొక్క ప్రణాళికను ఖరారు చేయాలి. మండల

పరిషత్తు పరిధిలో చేపట్టదగే మండల పరిషత్తు ప్రణాళికలలో చేర్చుకొని మండల పరిధికి మించి అనగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మండలాలలో చేపట్టే ప్రాజెక్టులను జిల్లా పరిషత్తుకు సంబంధించిన జిల్లా ప్రణాళికలలో చేర్చటానికి సిఫార్సు చేసి పంపాలి.

సి) వివిధ స్థాయిలలో తయారు కాబడిన ప్రణాళికలు అనగా, గ్రామ పంచాయతీ ప్రణాళికలు, మండల పరిషత్తు ప్రణాళికలు, జిల్లా పరిషత్తు ప్రణాళికలు ఆధారంగా చేసుకొని జిల్లా ప్రణాళికా కమిటీలు జిల్లా ప్రణాళికలను ఖరారు చేస్తాయి.

డి) మున్సిపాలిటీలలో కూడా పైన పేర్కొన్న విధానాన్నే అనుసరించి ప్రణాళికలు తయారు చేయవలెను. మున్సిపాలిటీ పరిధికి మించిన ప్రాజెక్టులకు గాను శాఖల వారీగా సూచనలు చేయుచూ జిల్లా ప్రణాళికలో చేర్చునిమిత్తం జిల్లా ప్రణాళికా కమిటీకి సమర్పించవలెను.

7. 11వ పంచవర్ష ప్రణాళికా కాలం (2007-12) అమలు సమీపంలో ఉన్నందున సదరు ప్రణాళికలు మొదలు కాకమునుపే పై 6వ పేరాలో సూచించిన చర్యలు చేపట్టటానికి అవసరమయ్యే సమయాన్ని నిర్దేశించాలి. అదేవిధంగా జిల్లా ప్రణాళికలను రాష్ట్ర ప్రణాళికలతో సమీకృత పర్చటానికి అవసరమైన సమయాన్ని కూడా నిర్దేశించాలి.

8. ప్రతీ స్థానిక సంస్థచే తయారు చేయబడిన ప్రణాళిక ఆయా స్థానిక సంస్థలచే నిర్వర్తించబడు కార్యకలాపాలకు మరియు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలకు చెందిన (ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు) నియమాలననుసరించి ఉండాలి.

9. జిల్లాలో తయారు చేయబడిన ముసాయిదా ప్రణాళిక పేరా 2లో పేర్కొన్న అంశాలలో సాధించబోయే ఫలితాలు, ఉత్పాదన పరంగాను, ఉద్యోగితా పరంగాను, మౌలిక వసతుల కల్పనలోను మరియు మానవ వనరుల అభివృద్ధి పరంగాను సూచించవలెను.

10. పైన పేర్కొన్న 6,7,8 మరియు 9 అంశాల ప్రకారం ముసాయిదా ప్రణాళికలను తయారు చేయునపుడు జిల్లా ప్రణాళికలో భాగంగా ఆయా స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల నిధులు, ఇంకా ఇతర సంస్థల ద్వారా ఆయా స్థానిక సంస్థల పరిధిలో అమలు చేయబడే వివిధ పథకాల నిధులను పరిగణలోనికి తీసుకోవాలి. రాష్ట్ర ప్రణాళికలో భాగంలో జిల్లాలో అమలు చేయబడుచున్న పథకాలను కూడా జిల్లా ప్రణాళికలో భాగంగా జిల్లాలో స్థానిక సంస్థలతో నిమిత్తం లేకుండా అమలు చేయబడుచున్న పథకాల నిధులను, కేటాయింపులను స్థానిక సంస్థల వాటాలో చూపరాదు.

11. జిల్లా ప్రణాళికలో స్థానిక సంస్థల వాటా క్రింద చూపబడే ఆర్థిక వనరులలో క్రింది వనరులు ఉంటాయి.

ఎ) అభివృద్ధి కొరకు అందుబాటులోనున్న స్థానిక సంస్థల సొంత వనరులు

బి) రాష్ట్ర ఆర్థిక కమీషనన్ ద్వారా స్థానిక సంస్థలకు కేటాయించబడే నిధులు

సి) 12వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులు

డి) స్థానిక ప్రణాళికల కొరకు విడుదల చేయడు నిబంధితంకాని (అన్‌టైడ్) నిధులు.

ఇ) స్థానిక సంస్థలచే అమలు చేయటానికి కేటాయించబడిన కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల నిధులు.

ఎఫ్) రాష్ట్ర ప్రణాళికలో స్థానిక సంస్థల ద్వారా చేపట్టబడు పథకములకు కేటాయించు నిధులు.

జి) స్థానిక సంస్థలచే అమలు చేయబడే ఎక్సటర్ నల్లీ సపోర్టెడ్ పథకాల నిధులు

హెచ్) అంచనా వేయబడిన ప్రజావిరాళాలు

12. గ్రామ పంచాయతీ/ మండల పరిషత్తు/ జిల్లా పరిషత్తు ద్వారా మరియు మున్సిపాలిటీల ద్వారా తయారయిన ప్రణాళికలను జిల్లా ప్రణాళిక కమిటీ క్రోడీకరించి జిల్లా స్థాయిలో వివిధ శాఖల ద్వారా తయారు కాబడు ప్రణాళికలతో సమీకృత పరచి జిల్లాకు చెందిన 5 సంవత్సరాల మరియు వార్షిక ముసాయిదా అభివృద్ధి ప్రణాళికలను తయారుచేస్తుంది.

13. రాష్ట్ర ప్రణాళికా బోర్డు/ కమీషన్/ శాఖ వారు పై మార్గదర్శకములను పరిగణలోకి తీసుకొని జిల్లా ప్రణాళికలు తయారుచేసే విధానంపై తగు ప్రణాళికా డాక్యుమెంటు మరియు జత చేయవలసిన పట్టికలు సూచించాలి.

5. రాష్ట్ర 11వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా జిల్లా ప్రణాళికలను సమర్పించుట.

1. రాష్ట్ర 11వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా 5 సంవత్సరాలకు మరియు 2007-08 సంవత్సరానికి జిల్లా ప్రణాళికల సంగ్రహాన్ని సమర్పించాలి.

2. ప్రణాళికా ప్రతిపాదనలు సమర్పించేటపుడు, ముసాయిదా ప్రణాళికలు అధికారాలు, విధులు, నిధులు వివరాలపై నివేదిక జతపర్చాలి.

3. రాష్ట్ర ప్రణాళికలను ఇప్పటికే అమలులో ఉన్న ప్రొఫార్మాలో సమర్పించుటయేగాక ఈ లేఖకు జతపర్చిన అనుబంధం -2(3) లో సూచించిన ప్రొఫార్మాలో సమాచారాన్ని సమర్పించాలి.

(సాంవత్సరిక ప్రణాళికకు సూచించిన ప్రొఫార్మానే 5 సంవత్సరం ప్రణాళికకు కూడా ఉపయోగించాలి.)

4. మొత్తం రాష్ట్ర ప్రణాళికలో స్థానిక సంస్థలకు కేటాయించిన మొత్తం బడ్జెట్ 40 శాతం ఉండేలా చర్యలు తీసుకొనవలెను.



# అపార్డులో ఫీసా (షెడ్యూల్డు ప్రాంతములకు పంచాయతీల విస్తరణ) చట్టంపై ఒకరోజు వర్క్‌షాప్

గ్రామపంచాయతీలు ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో నున్న పంచాయతీలను బలోపేతం చేసి గిరిజన బ్రతుకుల్లో మరింత వెలుగునింపేందుకు కృషి చేయాలని కేంద్ర పంచాయతీ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి నీరజాశేఖర్ ఐఎఎస్, అన్నారు. ఆమె 30.08.2014 ఎ.ఎం.ఆర్- అపార్డులో ఫీసా షెడ్యూల్డు ప్రాంతం చట్టంపై చర్చను ఒకరోజు వర్క్ షాపు నందు చట్టంలోని మార్పులను తయారుచేసేందుకు, నిబంధనలను తయారుచేసి, సమర్ధవంతంగా గ్రామ సభలు గిరిజన ప్రాంతాలలో పనిచేయాలని అన్నారు. గిరిజనులకు, ఆదాయ వనరులు, మార్కెట్టీకరణలో ఎక్కువగా తోడ్పేడేట్లు తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖల ప్రిన్సిపల్ శెక్రటరీ మరియు అపార్డు కమీషనర్ జె. రేమండ్‌పీటర్ ఐ.ఎ.ఎస్, మాట్లాడుతూ గిరిజనులకు పీసా చట్టం ఎట్లా ఉపయోగపడుతుంది, ఏవిధంగా అమలు చేస్తున్నారు అనే అంశాలనున వర్క్‌షాప్ నందు పాల్గొన్న పంచాయతీ సర్పంచ్‌లు, ఎం.పి.టి.సిలు, ఎపిడిఓలు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, జిల్లా కలెక్టర్స్ పాల్గొనగా వారి అభిప్రాయాలను సేకరించారు. పీసా చట్టంలోని మార్కెట్టీకరణ సారా నిషేధం, సంతల నిర్వహణ పలు విషయాలను అమలులో పాలను గూర్చి వివరించారు. గిరిజనులు షెడ్యూల్డు ప్రాంతంల్లో గ్రామసభల తీర్మానాలను అమలు చేసి గిరిజనులకు లాభకరంగా తీర్చుదిద్దడం జరుగుతుందని వివరించారు. ఈ పంచాయతీరాజ్ నిబంధనలు పనిచేయడంలో చట్టాలపై సర్పంచులకు అవగాహాన పెంచి వారు తమ గ్రామ పంచాయతీ హక్కులను అమలు చేయు బాధ్యతలను చేపట్టవలెనని వర్క్‌షాప్ సూచించింది.

సర్పుంచులకు, ఎం.పి.టి.సిలకు ఫీసా నిబంధనలపై అవగాహన కల్పించి వాటిని అమలుచేసి గ్రామపంచాయతీలను మరింత బలోపేతం చేయవలసినదిగా అధికారులకు ప్రిన్సిపల్ శెక్రటరీ సూచించారు. ఈ చర్చించిన అంశాలను తెలంగాణ ప్రభుత్వం రూపొందించుతున్న పంచాయతీ రాజ్ చట్టం నందు చేర్చి మరింత కృషి చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ కార్యదర్శి జె.రేమండ్ పీటర్ వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణను జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య నిర్వహించగా, సిడిపిఎ సెంటర్ హెడ్ ప్రొ. సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కమీషనర్ సిహెచ్ ప్రభాకర్‌రావు, ఐఎఎస్, తదితర అధికారులు, డిప్యూటీ కమీషనర్ ఆర్ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు. ■

Printed & Published by: J. Raymond Peter, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : J. Raymond Peter**